
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 అనంతపురం
శుక్రవారం 11 ఆగస్టు 2017



ప్రత్యామ్నాయ విత్తనాలకు 90% సబ్సిడీ



- భారీగా పెంచుతూ ప్రభుత్వ నిర్ణయం
- పంటల వారీగా ధరల ఖరారుపై సమాలోచనలు
- పంపిణీ కోసం అన్నదాతల ఎదురుచూపు

అనంతపురం కలెక్టరేట్: 90 శాతం సబ్సిడీపై ప్రత్యామ్నాయ విత్తనాలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాభావం అన్నదాతను అతలాకుతలం చేసింది. సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ప్రతి ఏడాదీ 6 లక్షల హెక్టార్లకుపైగా వేరుశనగ సాగయ్యేది. ఈసారి కేవలం 1.35 లక్షల హెక్టార్లకే పరిమితమైంది. గతనెలాఖరుతోనే వేరుశనగ సాగుకు అదును సమయం దాటిపోయింది. జిల్లాలో నెలకొన్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ..మిగతా 6లో



అనంతపురంలో కురుస్తున్న వాన వివరాలు 12లో

అనంతలో వర్షం



బహిరంగ సభలో మాట్లాడుతున్న సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు.. వేదికపై సీపీఎం రాష్ట్ర నేతలు

టీడీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేదు

- ఎన్నికలకు విలువ లేదు
- ఎన్నికల్లో డబ్బుపెట్టి గెలవడం మానాలి
- మోదీది కులాల మధ్య చిచ్చుపెట్టే పాలన
- విభజన హామీలు నెరవేర్చకపోతే మూల్యం తప్పదు
- 15 నుంచి సెప్టెంబర్ ఒకటి వరకు దేశవ్యాప్తంగా నిరసనలు
- సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

వివరాలు 12లో




దండిగా దండుకో..!

వైద్యోనారాయణో హరి.. అన్నారు. వైద్యుడు దైవంతో సమానం. ప్రాణదాత. అలాంటి వైద్యుడు నిజాయితీగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ నేడు వైద్యం వ్యాపారంగా మారిపోయింది. కాసుల కోసం రోగుల జీవితాలతో వైద్యులు ఆడుకుంటున్నారు. అవసరమున్నా, లేకపోయినా పరీక్షలు చేయిస్తున్నారు. మందులు రాస్తున్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. వెరసి రోగిని పీల్చి పిప్పి చేస్తున్నారు. ల్యాబ్‌లు, మందుల దుకాణాల యజమానులతో కమీషన్ల లావాదేవీలే ఇందుకు కారణం. కాసుల కోసం వృత్తిధర్మాన్నే కాలరాస్తున్నారు. అయినా పట్టించుకునేవారు గానీ, ఇలాంటి వ్యవహారాలకు అడ్డుకట్ట వేసేవారు గానీ లేకుండాపోయారు.



- సాధారణ జ్వరాలకూ వేలల్లో బిల్లులు
- అవసరం లేకున్నా రకరకాల పరీక్షలు
- ల్యాబ్‌ల నిర్వాహకులతో ఒప్పందాలు
- మందుల్లోనూ మాయ
- కమీషన్ల కోసం చాంతాడంత చీటీలు
- జిల్లాలో 1700కు పైగా మెడికల్ షాపులు
- నెలకు రూ. 8 కోట్లకు పైగా విక్రయాలు
- నగరంలోనే రోజూ రూ. 10 లక్షలకు పైగా..
- వైద్యుల నిర్వాకంతో రోగులు చిత్తు చిత్తు
- రోగం బాధ కన్నా.. ఖర్చులతోనే కన్నీళ్లు

● నగరంలోని శ్రీనివాసనగర్‌కు చెందిన కుమారస్వామి (పేరుమార్చాం)కి వెన్నునొప్పి రావడంతో మూడు రోజుల క్రితం రాత్రిపూట టవర్‌క్లాక్ సమీపంలోని ఓ మందులదుకాణానికి వెళ్లాడు. విషయం చెప్పి తగిన మందులు కావాలని అడిగాడు. ఆ సమయంలో వైద్యుడి వద్దకు వెళ్లే అవకాశం లేదని చెప్పడంతో.. మందుల దుకాణదారులే వైద్యుడి అవతారం ఎత్తారు. నాలుగు రకాల మాత్రలు ఇచ్చారు. అన్నింటికీ కలిపి రూ. 176 బిల్లు వేశారు. వాటి అసలు ఖరీదు లెక్కిస్తే రూ.76లకు మించదు. వాటిని వేసుకున్నా వెన్నునొప్పి ఏమాత్రం తగ్గలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.



● అనంతపురం నగరం హౌసింగ్‌బోర్డుకు చెందిన రాజశేఖర్ (పేరుమార్చాం) తన భార్యకు జ్వరం రావడంతో పది రోజుల క్రితం నగరంలోని సాయినగర్‌లో గల ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అక్కడి సిబ్బంది అడ్మిషన్ ఫీజు, ఇతర పరీక్షల కోసం రూ.1200 వసూలు చేశారు. చివరికి సాధారణ జ్వరంగా అక్కడి వైద్యులు నిర్ధారించి కొన్ని మందులు వాడాలంటూ చీటీ రాసి ఇచ్చారు. దాన్ని చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలుగుతుందనడంలో సందేహం లేదు. సుమారు 10 రకాల మందులు రాశారు.. అవన్నీ అర్థం కాని విధంగా గొలుసుకట్టు రాతలో ఉన్నాయి. పైగా అదే చీటీలోనే మందులు దొరికేచోటు..అంటూ ఓ మందుల దుకాణం చిరునామా కూడా ఉంది. పైగా ఇలాంటి మందులు మరెక్కడా లభించవనే మెలిక కూడా వైద్యుడు పెట్టారు. దీంతో చేసేదేమీ లేక నేరుగా అక్కడికి వెళ్లి చీటీ ఇవ్వగా.. దుకాణం సిబ్బంది మొత్తం రూ.750 బిల్లు వేశారు. దీంతో విస్తుపోవడం రాజశేఖర్ వంతయింది. పారాసిటమల్, బీకాంప్లెక్స్ వంటి సాధారణ మాత్రలే అందులో ఉండగా.. ధర మాత్రం అదిరి పోయింది. దీంతో చేసేదేమీ లేక చెప్పిన మొత్తం చెల్లించి వచ్చాడు. చివరికి ఇతరులను ఆరాతీస్తే వైద్యుడికి అందులో కమీషన్ ఉన్నట్లు అర్థమైంది. - **అనంతపురం వైద్యం**

వివరాలు 6

ముగిసిన దరఖాస్తుల స్వీకరణ గడువు

19న తుది జాబితా ప్రకటన

మెరిట్‌కే ప్రాధాన్యమని టీటీడబ్ల్యూఓ వెల్లడి

అనంతపురం సెంట్రల్: గిరిజన విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యనందించడం కోసం ప్రవేశపెట్టిన బీఏఎస్(బెస్ట్ అవైలబుల్ స్కూల్స్) పథకం కింద దరఖాస్తుల స్వీకరణ గడువు గురువారంతో ముగిసింది. 3,5,8 తరగతుల్లో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యనభ్యసించేలా స్కూల్స్ ఎంపిక చేపట్టి అందుకు అనుగుణంగా దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. షెడ్యూల్‌కు అనుగుణంగా గురువారంలో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసింది. పూర్తిస్థాఇలో దరఖాస్తులను పరిశీలించి 19న తుది జాబితా ప్రకటించనున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖాధికారి కొండలరావు మాట్లాడుతూ.... బీఏఎస్ కింద పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని, వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి మెరిట్‌కు అనుగుణంగా తుది జాబితాను 19న ప్రకటిస్తామన్నారు.

రెండో రోజు ప్రాంతీయ పరిశోధన స్థానం డైరెక్టర్ పర్యటన

అనంతపురం కలెక్టరేట్ : ప్రాంతీయ పరిశోధన స్థానం డైరెక్టర్ గోపాల్‌రెడ్డి శుక్రవారం రెండోరోజు జి ల్లాలో పర్యటించనున్నారు. గురువారం తొలి రోజు క ళ్యాణదుర్గం, మడకశిర ప్రాంతాల్లో పర్యటించారు. స్థా నికంగా పంటల పరిస్థితిని పరిశీలించారు. శుక్రవారం రెండో రోజు జిల్లా కేంద్రంలోని ఏరువాక కేంద్రాన్ని ఆయన తనిఖీ చేయనున్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల పరిస్థితులపై ఆయన ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలతో ఆరా తీయనున్నారు. ఆ మేరకు తగిన సమాచారాన్ని సిద్ధంచేసుకునే పనిలో ఆ కేంద్రం శాస్త్రవేత్తలు గురువారం బిజీ బిజీగా గడిపారు.

టీటీసీ పరీక్షకు 507 మంది హాజరు

అనంతపురం అర్బన్: టీచర్స్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని రాజేంద్ర మున్సిపల్ పాఠశాలలో గురువారం పరీక్షలు నిర్వహించారు. 533 మంది హాజరుకావాల్సి ఉండగా.. 507 మంది హాజరై పరీక్షలు రాశారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ మూడు పరీక్షలు నిర్వహించారు. 26 మంది గైర్హాజరైనట్లు ఏసీ గోవిందు నాయక్ తెలిపారు.

వాహనాల తనిఖీలు ముమ్మరం

ఆంధ్రజ్యోతి,అనంతపురం : రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా త్రీటౌన్ పోలీసులు గురువారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు. సీఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఎస్ఐలు జయపాల్‌రెడ్డి, క్రాంతికుమార్‌లు సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ సర్కిల్,రామచంద్రనగర్‌లో తనిఖీలు చేపట్టగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతు న్న 20 మంది వాహనదారులకు జరిమానాలు విధించారు.

బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

విద్యాధికారులకు కలెక్టర్ ఆదేశం

ఆంధ్రజ్యోతి, అనంతపురం: బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ ఆ శాఖాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సర్వశిక్ష అభియాన్(ఎస్ఎస్ఏ), పాఠశాల విద్యలో అమలవుతున్న పథకాలపై గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు వాహన సౌకర్యం లేకపోవడం మూ లంగా నడిచిన వెళుతున్న విద్యార్థులకు ఎస్ఎస్ఏ తరపున వాహన సౌకర్యం కల్పించాలని ఆ శాఖాధికారులను ఆదేశించారు. విద్య అంటే పాఠశాలలోనే చెప్పడం కాదని.. బడి బయట ఉన్న వారికీ విద్యాబుద్ధులు నేర్పించి వారందరినీ పాఠశాలలో చేర్పించే గురుతర బాధ్యత తీసుకోవాలన్నారు. 2,73,004 మంది విద్యార్థులకు యూనిఫాం కుట్టించి ఇవ్వాల్సి ఉండగా... ఇప్పటివరకూ ఎంత మందికి అందించారని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఇంకా ఎంత మందికి ఇవ్వాలో మండలాలు, విద్యార్థుల వారీగా సోమవారంలోగా నివేదిక ఇవ్వాలని విద్యాశాఖాధికారులను ఆదేశించారు. నాణ్యత లేకపోయినా, సరిగ్గా కుట్టకపోయినా యూనిఫాం వెనక్కు పంపించాలన్నారు. ఐదేళ్లుగా జిల్లాలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం, ఇతర జిల్లాల ఉత్తీర్ణత శాతంతో కూడిన నివేదిక వెంటనే అందించాలని డీఈఓ



మాట్లాడుతున్న కలెక్టర్ వీరపాండ్యన్

లక్ష్మీనారాయణను ఆదేశించారు. గత ఏడాది ఉత్తీర్ణత శాతం తగ్గిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఇందుకుగానూ ఇప్పటి నుంచే ప్రణాళిక చేపట్టాలన్నారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయుల నైపుణ్యాన్ని శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేసి ఏ, బీ గ్రేడులుగా విభజించి వారంలోగా నివేదిక ఇవ్వాలన్నారు. వీరందరికీ వర్క్‌షాపు ఏర్పాటు చేసి జిల్లా నుంచే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌ను నిపుణులను పిలిపించి వారి ద్వారా శిక్షణ ఇప్పించాలన్నారు. ప్రతినెలా ఈ కార్యక్రమం జరగాలన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడానికి జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తామన్నారు. విద్యుత్ కనెక్షన్ లేని పాఠశాలలు 150 ఉన్నాయని, వాటన్నింటికీ వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని విద్యుత్ శాఖ ఎస్‌ని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో ఎస్ఎస్ఏ పీఓ, డీఈఓ సంయుక్తంగా సమావేశాలు నిర్వహించుకుంటూ అన్ని రకాల అబివృద్ధి పనులూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. జిల్లాలో 63 పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేసి పాఠాలు చెబుతున్నారని... ఈ సందర్భంగా డీఈఓ కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఎన్ఆర్ఐలు ముందుకు వచ్చి కొత్తగా 125 డిజిటల్ క్లాస్ రూములను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలో ఒక స్టూడియో ఏర్పాటు చేసి అక్కడి నుంచి అన్ని పాఠశాలల విద్యార్థులకు ఈ-తరగతులు చెప్పించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూములు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించాలన్నారు. చదువు-ఎదుగు కార్యక్రమంలో భాగంగా వ్యాసాలు రాయడానికి మంచి రచయితల ద్వారా శిక్షణ ఇప్పించాలని ఆదేశించారు. ఇదే సందర్భంలో డీజీ లాకర్‌ను ఆయన ప్రారంభించారు. లాకర్ ఉపయోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీ-2 సయ్యద్ ఖాజామొహిద్దీన్, ఎస్ఎస్ఏ పీఓ సుబ్రహ్మణ్యం, డీఈఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలతోనే మొక్కజొన్న పంటకు నష్టం

బుక్కరాయసముద్రం: కల్తీ విత్తనాలతోనే మండల పరిధిలోని రేగడి కొత్తూరులో మొక్కజొన్న రైతులు నష్టపోయారని జిల్లా వ్యవసాయాధికారి(జేడీఏ) శ్రీరామమూర్తి నివేదిక ఇచ్చారు. కల్తీ విత్తనాలతో సాగు చేసి నష్టపోయిన మొక్కజొన్న పంటను ఏరువాక కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, తదితర వ్యవసాయాధికారుల తో కలిసి ఆయన సందర్శించారు. అనంతపురంలోని ఓ ఎరువుల దుకాణంలో ఓ కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనం కొనుగోలు చేసిన రేగడి కొత్తూరు గ్రామ రైతులు 100 ఎకరాల్లో పంట సాగు చేసి నష్ట పోయారు. పంట కాలం పూర్తి అవుతున్నా కంకి ఏర్పడక పోవడంతో రైతులు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. దీంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే తనకు నివేదిక ఇవ్వాలని జేడీఏని ఆదేశించారు. ఈక్రమంలో గురువారం పంటను జేడీఏ, శాస్త్రవేత్తల బృందం పరిశీలించి కల్తీ, నాణ్యతలేని విత్తనాల వల్లనే పంట పూర్తిగా పోయిందని నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జేడీ ఏ మాట్లాడుతూ రైతులకు న్యాయం జరగాలంటే, పంటనష్టం రావాలంటే లీగల్ ఫోరానికి వెళ్లాలని రైతులకు సూచించారు. నంద్యాల నుంచి మరో శాస్త్రవేత్తల బృందం వచ్చి పంటపై ఒక నివేదిక ఇచ్చిన వెంటనే ఆ కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మార్కెట్‌లో ఆ రకం విత్తనం విక్రయించడకుండా చర్యలు తీసుకుంటామని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో , ఏడీఏ పీపీ, విత్తన నాణ్యత అధికారి, విద్యావతి, విత్తన ఏడీఏ విజయ్‌మోహన్, ఏఓ చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

కంపెనీపై ఫోరానికి వెళ్లాలి: జేడీఏ శ్రీరామమూర్తి



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న జేడీఏ శ్రీరామమూర్తి

కసాపురం ఆలయ సమాచారం ఖాద్రి

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం తెల్లవారుజామున శ్రీసీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులకు ఊంజల సేవ నిర్వహిస్తారు. 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. మధ్యాహ్నం ఆలయం మూసివేత. 2 గంటలకు ఆలయంలో పూజల పునఃప్రారంభం. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. 8 గంటలకు మహామంగళ హారతి.



శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 11 న శుక్రవారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 గంటల నుండి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది.



మినీ లోకం



ఉపాధ్యాయుడి నిరసన

బదిలీ అయినా రిలీవ్ చేయలేదంటూ బైఠాయింపు

బుక్కపట్నం: ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా వేరే పాఠశాలకు తాను బదిలీ అయినా ఎంఈఓ తనను రిలీవ్ చేయలేదని హైదర్‌వలి గురువారం ఎమ్మార్సీ కార్యాలయం వద్ద నిరసన తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుక్కపట్నం మండలంలోని రెడ్డివారిపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించి, పక్కన ఉన్న చిలకలగడ్డపల్లి పాఠశాలలో కొంతకాలంగా పనిచేస్తున్నట్టు తెలిపాడు. అయితే రేషనలైజేషన్‌లో రెడ్డివారిపల్లి పాఠశాలలో పిల్లలు లేని కారణంగా పాఠశాలను మూసివేయడం జరిగిందని, బదిలీల్లో తాను మడకశిర మండలం దొడ్డేపల్లి ప్రాథమిక పాఠశాలకు బదిలీ కావడం జరిగిందన్నారు. పనిచేస్తున్న చిలకలగడ్డపల్లి పాఠశాల నుంచి రిలీవ్ చేయాలని ఎంఈఓ గోపాల్‌నాయక్‌ను కోరినా రిలీవ్ చేయడంలేదన్నారు. దీంతో నిరసనకు దిగానన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ చిలకలగడ్డపల్లి పాఠశాలలో పనిచేస్తున్న భాగ్యలక్ష్మి మెటర్నిటీ లీవ్‌లో ఉన్నందున రెడ్డివారిపల్లి పాఠశాలలో పనిచేస్తున్న హైదర్‌వలిని చిలకలగడ్డపల్లి పాఠశాలకు వర్క్ అడ్జస్ట్‌మెంట్ కింద నియమించామన్నారు. మరో ఉపాధ్యాయుడిని నియమించే వరకు హైదర్‌వలి అక్కడే పనిచేయాలని చెప్పినట్టు తెలిపాడు. ఈ విషయంపై డీఈఓను వివరణ కోరగా రేషనలైజేషన్‌లో బదిలీ అయిన టీచర్‌ని వెంటనే రిలీవ్ చేయాలన్నారు. దీంతో ఎంఈఓ గోపాల్‌నాయక్ హైదర్‌వలిని రిలీవ్ చేస్తూ చిలగడ్డపల్లి పాఠశాలకు మరో ఉపాధ్యాయుడిని నియమించారు. దీంతో హైదర్‌వలి నిరసన విరమించాడు.



నిరసన తెలుపుతున్న హైదర్‌వలి

ఉద్యమాల పేరుతో కులద్రోహం తగదు

ముద్రగడపై రాష్ట్ర కాపునాడు అధ్యక్షుడు నారాయణస్వామి ధ్వజం

గోరంట్ల రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కాపు కులానికి మంచి జరుగుతున్న తరుణంలో ఉద్యమాల పేరుతో కులద్రోహం చేయడం తగదని ముద్రగడ పద్మనాభంకు రాష్ట్ర కాపునాడు సంఘం అధ్యక్షుడు నారాయణస్వామి రాయల్ హి తవు పలికారు. గోరంట్లలో ఓ వివాహానికి హాజరైన ఆయన గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ముద్రగడ తన ఉనికి చాటుకోవడానికి కులాన్ని అడ్డు పెట్టుకోవడం సబబు కాదన్నారు. ఓ పార్టీ మాయలోపడి కాపులను బలిపశువులను చేయాలని చూస్తే ఎవరూ నమ్మే స్థితిలో లేరన్నారు. స్వార్థపూరిత ఉద్యమాలు మానేసి నిస్వార్థంతో తొమ్మిది నెలలు ముద్రగడ తన ఇంటిలో కూ ర్చుంటే కాపులను ప్రభుత్వం బీసీల జాబితాలో చేరుస్తుందని, ఆ నమ్మకం కులానికి ఉందని నారాయణ స్వామి రాయల్ పేర్కొన్నారు.

నేడు ఆన్‌లైన్‌లో అభ్యర్థుల మెరిట్ జాబితా

16లోగా అభ్యంతరాలు తెలియజేయండి

జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి

అనంతపురం వైద్యం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని సీమాంక్ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 37 స్టాఫ్‌నర్సు పోస్టుల భర్తీకి సంబంధించి మెరిట్ జాబితాను శుక్రవారం ఆన్‌లైన్‌లో ఉంచనున్నట్లు డీఎంహెచ్ఓ వెంకటరమణ పేర్కొన్నారు. ఈ పోస్టుల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. వారి ధృవపత్రాలను పరిశీలించి ప్రొవిజనల్ మెరిట్ జాబితా సిద్ధం చేశామన్నారు. ఆ జాబితాను శుక్రవారం www.anantapura-muap.gov.in అనే వెబ్‌సైట్‌లో ఉంచుతామన్నారు. ఏవైనా అభ్యంతరాలుంటే ఈనెల 16వ తేదీ సాయంత్రం 5గంటల్లోగా స్థానిక డీఎంహెచ్ఓ కార్యాలయంలో తెలియజేయాలని కోరారు. గడువు ముగిసిన తరువాత వచ్చే అభ్యంతరాలను స్వీకరించబోమన్నారు.

మేకను మింగిన కొండచిలువ

గ్రామస్థుల చేతిలో హతం

గోరంట్ల రూరల్: మండలంలోని కమ్మలవాండ్లపల్లి సమీపంలో గల కొండ గుట్టపై గురువారం మధ్యాహ్నం మేకను ఓ కొండచిలువ మిగేసింది. గ్రామస్థుల కథనం మేరకు కమ్మలవాండ్లపల్లికి చెందిన జయప్ప కుమార్తె మాధవి గొర్రెలు మేపేందుకు గుట్టపైకి వెళ్లింది. అక్కడ ఆరడుగుల కొండ చిలువ మేకను మింగుతుండగా గుర్తించి కేకలుపెట్టింది. అక్కడ రాళ్లు కొడుతున్న వడ్డెర్లు అక్కడికి చేరుకునే సరికి పూర్తిగా మింగేసింది. దీంతో వారు కొండచిలువను చంపి మేకను బయటికి తీసినా ప్రయోజనం లేకుండాపోయింది.



కొండచిలువ మింగిన మేకను వెలికి తీసిన గ్రామస్థులు

పింఛన్ల గోల్‌మాల్‌పై అధికారుల విచారణ

గోరంట్ల రూరల్: సామాజిక తనిఖీ సందర్భంగా వెలుగుచూసిన పింఛన్ల దుర్వినియోగంపై కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ అజాద్, ఈఓఆర్డీ అంజనప్ప గురువారం గోరంట్ల మండలంలోని పలు గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. గోరంట్ల మండలంలో 56 కేసులకు సంబంధించి రూ.18.95 లక్షల నిధులు దుర్వినియోగమైనట్లు నిర్ధారించారు. 26 కేసుల్లో మరణించిన వారి పేర్లతో నిధులు కాజేసినట్లు తేలడంతో సంబంధిత గ్రామ కార్యదర్శులు వెంటనే అధికారులకు రూ.1.09 లక్షలు చెల్లించారు. మిగిలిన కేసులు అనర్హమైనవి (అండర్ ఏజ్, వితంతువులు కానివారు) ఉన్నాయి. వీటిపై అధికారుల ఆదేశాల మేరకు సంబంధిత గ్రామ కార్యదర్శుల సమక్షంలో లబ్ధిదారులతో విచారించారు. నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

గుండుమల గురుకుల కళాశాలలో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోండి

మడకశిర అర్బన్: మహాత్మాజ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ గుండుమల బాలుర గురుకుల కళాశాలలో ప్రవేశం కోసం దరఖాస్తులుచేసుకోవాలని కే.జయరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 సంవత్సరానికి గాను ప్రారంభించిన ఈ కళాశాలలో జూనియర్ ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం ఈ నెల 16లోగా ప్రిన్సిపాల్‌ను సంప్రదించి దరఖాస్తులు చేసుకుని ప్రవేశం పొందాలన్నారు. **ఖాళీల వివరాలు:** ఎంపీసీలో బీసీ-ఏ 3 సీట్లు, బీసీ-బీ 7, బీసీ-సీ 1, బీసీ-డీ 1, బీసీ-ఈ 2, ఎస్సీ 3, ఎస్టీ 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి. బైపీసీలో బీసీ-ఏ 3 సీట్లు, బీసీ-బీ 9, బీసీ-సీ 1, బీసీ-డీ 7, ఎస్సీ 4, ఎస్టీ 1 సీట్లు ఖాళీగా ఉన్నాయి. సీఈసీలో బీసీ-ఏ 2, బీసీ-బీ 3, బీసీ-సీ 1, బీసీ-డీ 6, బీసీ-ఈ 1, ఎస్సీ 2, ఎస్టీ 2 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. పై మూడు గ్రూపులలో ఈబీసీ అర్బన్ కింద ఒక్కొక్క సీటు కలదు. దరఖాస్తులు చేసుకునే వారు తప్పని సరిగా ఎస్ఎస్‌సీలో 6 పాయింట్లు పొంది ఉండాలన్నారు. కళాశాలలో ప్రవేశం పొందిన వారికి ఉచిత వసతి, భోజనం, దుస్తులు, నోటుపుస్తకాలు తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు స్పెషల్ ఫీజు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇంగ్లీష్ మీడియంలో తరగతులు బోధించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఫిజిక్స్, బోటనీ అధ్యాపకులు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులకు పీజీలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైనవారు మాత్రమే అర్హులన్నారు. అభ్యర్థులు ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని కోరారు.

ఎస్ఆర్ఐటీలో గల్ఫ్ సినిమా యూనిట్ సందడి

బుక్కరాయసముద్రం: మండల పరిధిలోని రోటరీపురం వద్ద గల ఎస్ఆర్ఐటీ (ఇంజనీరింగ్ కళాశాల)లో గల్ఫ్ సినిమా యూనిట్ సభ్యులు సందడి చేశారు. సినిమా ట్రైలర్స్, పాటలను గురువారం విద్యార్థుల మధ్య విడుదల చేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి.. అక్కడ ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన యదార్థ గాథను ఈ సినిమాలో చిత్రీకరించినట్లు సినిమా డైరెక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ గల్ఫ్ సినిమా కేవలం వినోదం కోసం తీయలేదని, ఆ దేశాల్లో తెలుగు రాష్ట్రాల నిరుద్యోగ యువత పడుతున్న కష్టాలపై చిత్రీకరించామన్నారు. ప్రతిఒక్కరూ చూసి సినిమాను ఆదరించాలన్నారు. సినిమా గురించి విద్యార్థులతో చిత్రయూనిట్ సభ్యులు ముచ్చటించారు. ఈ సందర్భంగా సినిమా ట్రైలర్స్ విడుదల చేశారు. అనంతరం సినిమాలోని రెండు పాటలకు హీరో చేతన్ మద్దినేని, హీరోయిన్ డింపుల్ కలిసి డ్యాన్సులు వేసి విద్యార్థులను అకట్టుకున్నారు. కార్యక్రమంలో నిర్మాతలు నిర్మాతలు ఎక్కెల రవీంద్రబాబు, రామ్‌కుమార్ , కళాశాల సీఈఓ జగన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు డీఎస్పీగా శ్రీనివాసులు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: అనంతపురం పోలీసు శిక్షణ కళాశాల(పీటీసీ)లో డీఎస్పీగా పనిచేస్తున్న ఏ శ్రీనివాసులును కడప జిల్లా ప్రొద్దుటూరు డీఎస్పీగా బదిలీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి బదిలీ ఉత్తర్వులు అందడంతో గురువారం పీటీసీ నుంచి ఆయన రిలీవ్ అయ్యారు. కడప జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడా వద్ద రిపోర్టు చేసుకోగా... ప్రొద్దుటూరు డీఎస్పీగా ఆయనను నియమించారు. సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. కర్నూలు జిల్లా నంద్యాలకు చెందిన ఏ.శ్రీనివాసులు 1991లో పోలీసు శాఖలో ఎస్ఐగా విధుల్లోకి చేరా రు. జిల్లాలోని పలు స్టేషన్లలో ఎస్ఐగా, సీఐగా సుదీర్ఘకాలం పనిచేశారు. మూ డేళ్ల క్రితం ఆయనకు డీఎస్పీగా పదోన్నతి లభించింది. అప్పటి నుంచి ఆయన పీటీసీ డీఎస్పీగా పనిచేస్తున్నారు. తాజాగా ప్రొద్దుటూరు డీఎస్పీగా బదిలీ చే శారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ CLASSIFIEDS

GOLD LOANS
బంగారం బ్యాంకులలో గాని, ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో గాని తాకట్టులోనికి విడిపించి మేమే కొనబడును. సంప్రదించండి. సెల్: 8790783258. AJA -389448

కావలెను
ప్రముఖ Reliance Life కంపెనీ నందు Marketing Excutives కావలెను. అర్హత: Degree & PG. Salary-10,000/- PM. Age: 20 to 40 Years. Ph.No: 9182419225 AJA - 389449

కావలెను
GST సేవా కేంద్రంలో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన రిసెప్షనిస్ట్(Only Girls) కావలెను మరియు మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. నేరుగా సంప్రదించండి రాంబొటవర్, 1వ ఫ్లోర్, బిగ్.సి.పైన, సుభాష్ రోడ్, అనంతపురము. AJA - BABA

గోల్డ్ ఫైనాన్స్
బంగారం బ్యాంకులలో గాని, ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో గాని తాకట్టులోనికి విడిపించి మేమే కొనబడును. సంప్రదించండి. సెల్: 9550026206. AJA -389450

అడ్మిషన్లు ప్రారంభం
శ్రీరామ్ I.T.I తాడిపత్రి నందు ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ డీజల్ మెకానిక్ కోర్సులలో ప్రవేశానికి అడ్మిషన్లు జరుగుచున్నవి. వివరాలకు వేలూరు రవిచంద్ర, కరస్పాండెంట్. సెల్ : 9866124436, 9966208506. AJA -389486

కావలెను
అనంతపురంలో విద్యుత్ నగర్ సర్కిల్‌లోని పాలి క్లినిక్ నందు పనిచేయుటకు ANM నర్సులు కావలెను. సెల్ : 8520052424, 9515634742. AJA-397904

CHANGE OF NAME
I T.sreenivasulu flat no : 202, Brundavan residency, Azed Nagar, Anantapur my daughter name called as T. Bhavaya Trushnasri @ T. Trushnasri (old name), changed as a T. Bhavya Sri (new name) AJA-403651

అద్భుత వ్యాపార అవకాశం
కదిరి & పుట్టపర్తి ప్రాంత ప్రజలకు శుభవార్త..! మీ పనికి ఎటువంటి ఆటంకం కలుగకుండా రోజుకు 2 లేదా 3గం.లు కష్టపడకుండా అదనపు ఆదాయం సంపాదించాలనుకుంటున్నారా..? పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్. సంప్ర : శ్రీరామ్ : 9704103866. AJA -397610

OPEN INTER/DEGREE
Open ఇంటర్/ డిగ్రీకి అడ్మిషన్లు జరుగుచున్నవి. సంప్రదించండి. C/o R.C. వెల్‌ఫ్హారా, నల్లపరెడ్డి కాంప్లెక్స్ వెనుక, బాలామణి నిలయం, అనంతపురం. సెల్ : 9440063685, 9908537915, 9703696323. AJA-2566

శ్రీ గాయిత్రి దేవి జ్యోతిష్యాలయం
గాయిత్రి దేవి ఉపాసకులు పండిట్ ఎస్.వి. శాస్త్రి గారు గత 40 సం.లుగా అనంతపురం పట్టణంలో స్థిరంగా ఉంటున్నారు. మీ ఫోటునుబట్టి ముఖ్య, హస్తరేఖలు, ముఖ లక్షణం, ఫోటో చూసిన వెంటనే భవిష్యత్ చెప్పబడును. వ్యాపారంలో లాభనష్టాలు, ఉన్నత విద్య, ఉద్యోగం, ప్రేమ వివాహం, ఆరోగ్యం, ప్రమోషన్, స్థాన మార్పిడి, విదేశీయానం, దాంపత్య సమస్యలు, సంతానం, ఇంట్లో శాంతి మనశ్శాంతి లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు ఇంకా స్త్రీ పురుషులకు ఎటువంటి సమస్యలకైనా శ్రీ గాయిత్రి దేవి పూజచేసి 9 రోజులలో శాశ్వత పరిష్కారం చూపబడును. సంప్ర: అన్నపూర్ణ లాడ్జ్, రూ.నెంబరు 101, రాజు రోడ్డు, అనంతపురం. సెల్: 94405 32926 AJA- 8449

WANTED
అనంతపురం పట్టణంలో సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ (బాయ్స్ & గర్ల్స్) ఎలక్ట్రికల్ ప్లంబింగ్, పెయింటింగ్ & బేల్దారి వర్క్స్ లేబర్ కాంట్రాక్ట్స్ కావలెను ప్రముఖ కంపెనీల వారు వెంటనే సంప్రదించండి. ఢీడిజ మ్యాన్‌పవర్ సెక్యూరిటీ సర్వీసెస్, డోర్.నెం 15-841, 1వఫ్లోర్, టవర్ క్లాక్ ఎదురుగా, శ్రీకంఠం సర్కిల్, అనంతపురం. సెల్ : 9550437944. AJA-Baba

కావలెను
✶ S.D. CONTRACT నందు B.Tech, డిప్లొమా, I.T.I, ఆల్‌ట్రేడ్స్, డిగ్రీ, కన్వర్షన్ బెల్ట్ ఆపరేటర్, సర్వీస్ ఇంజనీరు కావలెను. Contact: 9505772827 AJM-366967

జస్మిత మిలటరి అకాడమి
మా ఆర్మీ కోచింగ్ నందు ARMY, BSF, CRPF, CISF, SSB శిక్షణ ఇవ్వబడును. వివరాలకు జస్మిత మిలటరి అకాడమి, మగ్గల క్వార్టర్స్, హిందూపురం రోడ్, కదిరి. సెల్ : 9553437839. AJA-397611

LOANS
● అపరిమిత రుణాలు!!! ఆస్తిపై విద్యార్థులకు, రైతులకు, కొత్తవ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంక్ తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. UNLIMITED FINANCIAL LTD. ఫోన్: 8054949494, 8054959595. AJH-277

రియల్ ఎస్టేట్
➥ CRDA పరిధిలో గుంటూరు జిల్లాలో సీడ్ క్యాపిటల్‌కు అతి చేరువలో L.P.No తో మీ పెట్టుబడి త్వరగా రెట్టింపు అయ్యే ఇళ్ళ స్థలాలు కొరకు సంప్ర॥ 9848110359, 9160604648 AJG-400460

ఉద్యోగావకాశాలు
➥ Good chance for unemployees & Retd. Employees for unlimited earning with salary, commission + gifts. Contact : 9848110359, 9160604648 AJG-400461

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు. - మేనేజర్



అనంతపురం - శాంతి A/c dts, గాయత్రి A/c dts
రాయదుర్గం - మధు
కళ్యాణదుర్గం- వెంకటేశ్వర
తాడిపత్రి-జయలక్ష్మి
హిందూపురం - శ్రీనివాస
తాడిపత్రి - జయలక్ష్మి
కదిరి - రాధిక
కుద్గిగ్గి - బసవరాజు
ధర్మవరం - రంగ సినీ సెంటర్
సోమందపల్లి - రంగ
నార్పల - శ్రీనివాస
ఉరవకొండ - బాలాజి
పామిడి - మంజునాథ్
రత్నగిరి-నంజుండేశ్వర
బళ్లారి - శివ
సండూరు - వాసవి

రేపు జిల్లా విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల ఐక్యకార్యాచరణ కమిటీ సమావేశం

అనంతపురం సప్తగిరిసర్కిల్: జిల్లా విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల ఐక్యకార్యాచరణ కమిటీ సర్వసభ్య సమావేశం ఈనెల 12న నిర్వహించనున్నట్లు కమిటీ చైర్మన్ నాగార్జున, కన్వీనర్ రవికుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. జిల్లా కేంద్రంలోని పవర్ ఆఫీస్ ఆవరణలో ఉదయం 9 గంటలకు సమావేశం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 21వేల మందికిపైగా విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను ఆ కృడి విద్యుత్ సంస్థలు విలీనం చేసుకున్నాయన్నారు. అలాగే రాష్ట్రంలోని కార్మికులను సంస్థలోకి విలీనం చేయాలనే ప్రధాన డిమాండుతో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరూ సమావేశానికి హాజరుకావాలన్నారు.

రేపు పారామిలిటరీ మాజీ సర్వీస్‌మెన్ల సమావేశం

అనంతపురం వైద్యం: ఆల్ ఇండియా సెంట్రల్ పారామిలిటరీ ఫోర్స్ ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం ఈనెల 12వ తేదీ ఉదయం 9గంటలకు నగరంలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రవిప్రసాద్, సుభాష్‌చంద్రబోస్ తెలియజేశారు. ఈ సమావేశంలో ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన వారి, కుటుంబసభ్యుల సమస్యలపై చర్చించి సెప్టెంబర్ 11న విజయవాడలో నిర్వహించే సమావేశంలో ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, రెవెన్యూ మంత్రి కేఈ క్రిష్ణమూర్తి తదితరులకు అందజేయనున్నట్లు తెలిపారు.

స్వయం ఉపాధితో జీవనోపాధుల మెరుగు : చైర్‌పర్సన్

కళ్యాణదుర్గం రూరల్: స్వయం ఉపాధితో మహిళలు జీవనోపాధులు మెరుగుపరుచుకోవచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి పేర్కొన్నారు. గురువారం స్థానిక మెప్మా కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన వస్తువుల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల పట్టణాధ్యక్షురాలు కృష్ణవేణి, మెప్మా ఆర్పీ వసంతలక్ష్మి, రత్నమాల, భాగ్యమ్మ, కోమల, నిర్మల, గంగమ్మ, షాకీర పాల్గొన్నారు.



'దుర్గం' ఆర్టీసీ నిర్వహణ

అస్తవ్యస్తం

అర్ధాంతరంగా రద్దవుతున్న అంతర్రాష్ట్ర సర్వీసులు - ప్రైవేటు బస్సులకు లాభం - పల్లె బస్సులను పట్టించుకోని అధికారులు

కళ్యాణదుర్గం: ఆర్టీసీ బస్సుల నిర్వహణ అస్తవ్యస్తమైంది. ఏ బస్సు ఎపుడు వస్తుందో.? వచ్చిన బస్సు ఎక్కడికి వెతుతుందో చెప్పేవారు కరువయ్యారు. బస్సుల వేళలు, వాటిరాక పోకలు ప్రయాణీకులకు చెప్పే కంట్రోలర్లు లేరు. కండక్టర్లు, డ్రైవర్లు సరైన వేళలకు డిపోకు చేరుకోక పలు సర్వీసులు గంటల కొద్దీ ఆలస్యమవుతున్నా పట్టించుకొనే అధికారి లేరని ప్రయాణీకులు వాపోతున్నారు. కళ్యాణదుర్గం నుంచి కుందుర్పి మీదుగా కర్నాటకలోని చెళ్లకెరకు వెళ్లే బస్సును వారంలో రెండు, లేక మూడు రోజులు మాత్రమే నడుపుతున్నారు. రోజూ ఉదయం 6.15నిమిషాలకు డిపోలో బయలుదేరుతూ సుమారు 360కిలోమీటర్లు ప్రయాణం చేసి, డిపోకు 10వేలకు పైగా కలెక్షన్లు తెచ్చే బస్సును సక్రమంగా నడపడం లేదని కొందరు కండక్టర్లే చెబుతున్నారు. ఆశాజనకమైన కలెక్షన్లతో నడుస్తున్న ఈ బస్సును 10రోజుల నుంచి రద్దు చేశారని ప్రయాణీకులు వాపోతున్నారు. రద్దు చేయడానికి కారణాలు తెలిపే అధికారి కరువయ్యారు. అలాగే డిపో నుంచి పలు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే బస్సులను అర్ధాంతరంగా రద్దు చేస్తూ ప్రయాణీకులను ప్రైవేటు వాహనాల వైపు మళ్లిస్తున్న యాజమాన్యంపై చర్యలు శూన్యమని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా సమయపాలన పాటించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డీజిల్ ఆదా కోసమంటూ వేగాన్ని తగ్గించారు. దీంతో గంటల తరబడి ఆలస్యం అవుతుండడంతో ప్రయాణీకులు డ్రైవర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కండీషన్ లేని బస్సులు, నియంత్రించిన వేగంతో బస్సులను నడపడం నరకమైందని పలువురు డ్రైవర్లు వాపోతున్నారు. డిపో మేనేజర్ కేవలం అనంతపురం వైపు వెళ్లే బస్సుల రాకపోకలపైనే దృష్టి సారించారని, పల్లె ప్రాంతాలకు వెళ్లే డస్సుల సమయపాలనను పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పల్లెలకు వెళ్లే ప్రతి బస్సును అనంతపురానికి అనుసంధానం చేశారు. కలెక్షన్ల మాట దేవుడెరుగు కాని వేగ నియంత్రణతో వేగలేకపోతున్నామని పలువురు డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరిగా వేగాన్ని పెంచి కలెక్షన్లు తీసుకొని రావాలంటూ ఉత్తర్వులు జారీచేస్తే డిపోను లాభాల బాట పట్టిస్తామని డ్రైవర్లు స్పష్టం చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు నత్తనడకతో వెళుతుండడంతో, సమయానికి గమ్యం చేరుకోవాలన్న తపనతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నామని ప్రయాణీకులు స్పష్టం చేస్తున్నారు. ఇక విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు నడుపుతున్నామని ఓ వైపు అధికార్లు చెబుతుండగా, మరోవైపు బస్సు పాసులున్నా, కాలినడక తప్పదని శెట్టూరు మండలం ఎర్రబోరేపల్లి విద్యార్థులు వాపోతున్నారు. కళ్యాణదుర్గం శాసనసభ్యులు చెప్పినా ఎర్రబోరేపల్లికి బస్సు నడపకపోవడం అధికార్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆ గ్రామస్తులు తెలుపుతున్నారు. ఆర్టీసీ నిర్వహణను సక్రమంగా నిర్వహిస్తూ సమయానుకూలంగా బస్సులు నడిపితే కలెక్షన్లు పెరిగి, డిపో లాభాల బాట పడుతుందని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

డ్రైవర్ల కొరత కారణంగానే...
పెంచలయ్య, డిపో మేనేజర్



డ్రైవర్లు తగినంత మంది లేరు. వారి కొరత మూలంగా చెళ్లికెర, మిగతా కొన్ని ప్రాంతాలకు వెళ్లే బస్సులను రద్దు చేశాం. అనంతపురంలో డ్రైవర్లకు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ ముగియగానే యథావిధిగా బస్సులను నడుపుతాం. డీజిల్ ఆదా కోసం వేగ నియంత్రణ చేశాం. ప్రైవేటు వాహనాలకు చెక్ పెట్టడానికి వేగ నియంత్రణను త్వరలో ఎత్తివేస్తాం. కలెక్షన్లు రాబట్టడానికి, డిపోను లాభాల బాటపట్టించడానికి నిర్విరామంగా కృషిచేస్తున్నాం. కార్మిక సంఘాలు, సిబ్బంది సహకారంతో డిపోను అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తాం.

లోకల్ గైడ్
localguide

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి శుక్రవారం నంద్యాలలో ఉంటారు. స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండరు.

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 40, పచ్చిమిర్చి 40, వంకాయలు 60, లావుమిర్చి 50, ఎర్రగడ్డలు 20, ఆలుగడ్డలు 20, బెండ 30, బీరకాయలు 30, బీన్స్ 40, కాకర 40, చౌడే కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 60

కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : లై , వెంకటేశ్వర : నేనే రాజు నేను మంత్రి
నూర్‌ముబారక్ : జయజానకి నాయక

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్: మండల పరిధిలోని మల్లికార్జునపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా వేరే ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు శైలజతో పాటు పలువురు ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు నాగేంద్ర ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ బూదెప్ప, పాఠశాల కమిటీ చైర్మన్ మల్లికార్జునలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ విద్యాభివృద్ధికి కృషిచేసిన వారి సేవలు అభినందనీయమన్నారు. బదిలీపై వెళ్లిన వెంకటలక్ష్మి, శైలజాకుమారి, త్రివేణి, విజయలక్ష్మిలను దుశ్శాలువాలు, పూలమాలలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గుణప్రసాద్, శ్రీరాములు, ఇలియాజ్, గంగాధర, భ్రమరాంబ, శ్రీదేవి, భాస్కర్, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల పరిధిలోని అపిలేపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయుడు ముత్యాలప్ప అధ్యక్షత వహించారు. పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఎనిమిది మంది ఉపాధ్యాయులను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, హనుమంతరాయుడు, ప్రసాద్, షమీమ్, మోహన్, లక్ష్మి, అనురాధ, దీప, పాఠశాల కమిటీ సభ్యులు జయచంద్ర, హతావుల్లా, మంజునాథ, మర్రిస్వామి, హనుమంతరాయుడు, కరుణ పాల్గొన్నారు.

13 నుంచి యోగా శిక్షణ

కళ్యాణదుర్గం రూరల్: అన్ని అనారోగ్య సమస్యలకు యోగానే పరిష్కారమని శ్రీ సత్యసాయి ధ్యానమండలి యోగా గురువు సంపత్ గురూజీ పేర్కొన్నారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 13 నుండి పట్టణంలోని శ్రీ సాయి సుబ్రమణ్యేశ్వర స్వామి కల్యాణమంటపంలో ఉచిత ధ్యాన, వైద్య, యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఆధ్యాత్మిక యోగా ప్రచారకర్త శ్రీ చిన్న రఘుగురూజీ గారిచే ప్రతిరోజు ఉదయం 5గంటలకు, సాయంత్రం 6గంటలకు యోగా తరగతులు పది రోజుల పాటు ఉంటాయన్నారు. ఈనెల 13న సాయంత్రం 6గంటలకు గురూజీచే ఉచిత పరిచయ కార్యక్రమం ఉంటుంద తెలిపారు. మరిన్ని వివరాలకు శ్రీ విశ్వనాథ్ గురూజీ, నబీరసూల్ గురూజీ, పాతిరెడ్డి గురూజీలను సంప్రదించాలన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

కళ్యాణదుర్గం రూరల్: భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైతు సేవలో రెవెన్యూ శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు కోరారు. గురువారం మండల పరిధిలోని తూర్పు కోడిపల్లి పంచాయతీలో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాసులుతో పాటు సర్పంచ్ చిక్కన్న, వీఆర్‌ఓలు పాల్గొన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ తూర్పు కోడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మూడు గ్రామాలు భూ సంబంధిత రికార్డులు, సర్వేనెంబర్లు, అడంగల్‌కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం సర్పంచ్ చిక్కన్న గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించుకోవడానికి స్థలాలు లేనందున ప్రభుత్వమే భూమి కొనుగోలు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్

ఈ-క్రాపింగ్ తప్పనిసరి : ఏఓ

కంబదూరు: ప్రతి రైతు పొలాన్ని ఈక్రాపింగ్ నమోదు చేయాలని అండేపల్లి రైతులు వ్యవసాయాధికారి సరస్వతికి గురువారం వినతిపత్రం సమర్పించారు. వర్షాలు లేక కరువుతో రైతులందరూ అల్లాడిపోతున్నారని, ప్రతి రైతు పొలాన్ని ఈక్రాఫింగ్ చేయాలన్నారు. అలాచేస్తే ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారంతోనైనా గట్టెక్కే అవకాశం ఉంటుందన్నారు. తాగడానికి కూడా నీళ్లు లేక రైతులు అల్లాడిపోతున్నారని, పంట పొలాల్లో వేరుశెనగను సాగుచేసినప్పటికీ నిట్టనిలువునా ఎండిపోతోందన్నారు. అధికారులు తమపై దయ నుంచి రైతు పొలాన్ని ఈ క్రాపింగ్ నమోదు చేయాలని కోరారు.

ప్రశాంతంగా విద్యా సంస్థల బంద్

కళ్యాణదుర్గం రూరల్: విద్యార్థుల సమస్యల పరిష్కారంపై ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్‌ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ డివిజనల్ కార్యదర్శి హనుమంతు ఆధ్వర్యంలో విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని డిమాడ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



బంద్ చేయిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు ఫ్రెషర్స్ డే

కళ్యాణదుర్గం టౌన్: స్థానిక ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నిర్మల తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు తృతీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలికే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులంతా హాజరై కొత్త విద్యార్థులను స్వాగతించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

గొంచిరెడ్డిపల్లి పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ

బ్రహ్మసముద్రం: మండలంలోని గొంచిరెడ్డిపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపీడీఓ వెంకటేశ్వరరావు గురువారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజనంను పరిశీలించి మధ్యాహ్న భోజనంలో కూరగాయలు అధికంగా ఉండాలని, క్రమం తప్పకుండా గుడ్డు, అరటిపండు అందేవిధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వన్నూరుస్వామి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు వేయండి

ప్రస్తుత తరుణంలో వేరుశనగ సాగు వద్దు : రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్త గోపాల్‌రెడ్డి పిలుపు

కళ్యాణదుర్గం టౌన్: అనంతపురం జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వేరుశనగను పక్కనబెట్టి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలని నంద్యాల వ్యవసాయ పరిశోధనా స్థానం అసోసియేట్ డైరెక్టర్, శాస్త్రవేత్త బి. గోపాల్‌రెడ్డి సూచించారు. గురువారం స్థానిక కృషివిజ్ఞాన కేంద్రంలో కోఆర్డినేటర్ జాన్‌సుధీర్‌తో కలసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో పాటు సమయం కూడా కలిసివచ్చే పంటలను సాగుచేసి నష్టాలను తగ్గించుకుంటూ నికర ఆదాయాన్ని పొందాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎదురయ్యే బెట్ట పరిస్థితుల కారణంగా వేరుశనగ పంట సాగుకు ఏమాత్రం అనుకూలం కాదన్నారు. జిల్లాలో ఆరు లక్షల హెక్టార్లలో వేరుశనగను సాగు చేయాల్సి ఉండగా,



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ గోపాల్‌రెడ్డి

కేవలం 2లక్షల 30వేల హెక్టార్లలో మాత్రమే పంట సాగుచేశారని, ఇది 30శాతానికి మాత్రమే పరిమితమవుతోందన్నారు. ఈనెల 12, 13తేదీలో వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలైన కొర్ర, సజ్జ, ఉలవలు, జొన్న పంటలను సాగుచేయాలన్నారు. 60 నుంచి 70రోజుల్లో పంట దిగుబడిని ఇచ్చే స్వల్పకాలిక రకాలను సాగు చేయాలని సూచించారు. ముఖ్యంగా రైతులు సమగ్ర వ్యవసాయ విధానాన్ని అవలంబిస్తూ పూర్వ వైభవాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. రైతు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల ద్వారా కూడా ఆదాయాన్ని పెంపొందించుకోవాలన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారంతో పాటు ఆదాయాభివృద్ధిని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం పంటల సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ చర్యలను సమగ్రంగా వివరించారు. కేవీకేలో అందుబాటులో ఉన్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందిపుచ్చుకుని ఆర్థికంగా రైతులు అభివృద్ధి చెందాలన్నారు. ఈ సమావేశంలో శాస్త్రవేత్తలు ప్రసాద్ బాబు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం సమాచారం

డొక్కు బస్సులతో విద్యార్థులకు తప్పని తిప్పలు



రోడ్డు మధ్యలో ఆగిపోయిన ఆర్టీసీ బస్సు

గుమ్మఘట్ట : రాయదుర్గం ఆర్టీసీ డిపోలో కాలం చెల్లిన డొక్కు బస్సులను గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులను తరలించేందుకు నడుపుతుండటంతో వారంలో రెండు రోజులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. గ్రామాలకు ప్రయాణికుల కోసం ఆర్టీసీ బస్సులు నడపకపోయినా కేవలం ఆర్టీసీ బస్సు పాస్‌ను పొందిన విద్యార్థులను తరలించేందుకు బస్సులు గ్రామాలకు నడుస్తున్నాయి. వీటిలో ప్రయాణించే వందలాది మంది విద్యార్థులు అరచేతిలో ప్రాణం పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. రెండు రోజుల క్రితం జే వెంకటాంపల్లి, కలుగోడు మీదుగా విద్యార్థుల కోసం నడుపుతున్న ఆర్టీసీ బస్సు బ్రేక్‌ఫెయిల్ కావడంతో డ్రైవర్ చాకచక్యంగా బస్సును అదుపుచేసి మధ్యదారిలోనే ఆపివేశారు. ఆర్టీసీ డిపో యాజమాన్యం విద్యార్థుల కోసం కండీషన్‌లో ఉన్న బస్సులు నడపాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి చర్యలు

కణేకల్లు : మాల్యం గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ శోభ పేర్కొన్నారు. గురువారం గ్రామంలోని అంగన్‌వాడీ భవన నిర్మాణానికి సంబంధించిన స్థలంలో మార్కింగ్ ఇచ్చేందుకు స్థలాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గ్రామానికి మంజూరైన రెండు అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.14 లక్షలు నిధులు మంజూరు చేసిందని, వాటితో త్వరలోనే పూర్తి చేసి చిన్నారులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ పెంచలయ్య పాల్గొన్నారు.



అంగన్‌వాడీ భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్

వెలుగు ఆధ్వర్యంలో మొక్కల పెంపకం



మొక్కలు నాటుతున్న వైస్ చైర్మన్ వన్నారెడ్డి

కణేకల్లు : అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా వెలుగు శాఖ ఆధ్వర్యంలో రోడ్డుకిరువైపులా మొక్కలు పెంచుతున్నట్లు వెలుగు ఏపీఎం సర్దానప్ప తెలిపారు. గురువారం మండలంలోని యర్రగుంట, జక్కలవడికి గ్రామాల మధ్య అల్లనేరేడు, వేప వంటి మొక్కలను మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వన్నారెడ్డి ఆధ్వర్యంలో నాటారు. ఆయన మాట్లాడుతూ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆశయ సాధనలో భాగంగా రాయదుర్గం హరితదుర్గం అనే కార్యక్రమంలో మొక్కలను విస్తృతంగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అధికారులు కూడా మొక్కలను ఎప్పటికప్పుడు సంరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఖాజన్న, టీడీపీ నాయకులు రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

కణేకల్లు : రాఘవేంద్ర 346వ ఆరాధనోత్సవాలు గురువారం ముగిసినట్లు వెంకటరమణాచారి, ద్వారకాచారి తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన ఆరాధనోత్సవాలు గురువారం శ్రీవారి రథోత్సవంతో ముగిశాయన్నారు. ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకం, అష్టోదకం కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను, అన్నదానం చేసినట్లు తెలిపారు.

రవాణా సౌకర్యం లేని గ్రామాల్లోనూ ఎంఆర్ వ్యాక్సిన్

బ్రహ్మసముద్రం: మండలంలోని పడమటి కోడిపల్లి పంచాయతీ పరిధిలోని కురబోళ్ల తోట, ఎరడికెర పరిధిలోని గంగమ్మ వంక, వ్యవసాయ తోటల్లో నివాసం ఉండే కుటుంబాల చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను అందించారు. గురువారం సీహెచ్‌ఓ కృష్ణమూర్తి, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్ రవాణా సౌకర్యాలు లేని గ్రామాల్లో వ్యాక్సిన్ వేసేందుకు ప్రత్యేక బృందంగా ఏర్పడి వ్యాక్సిన్‌ను అందజేస్తున్నారు. మండలంలోని చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను అందించి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయడమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఆయా కుటుంబాల్లోని 12మంది చిన్నారులకు వ్యాక్సిన్‌ను వేసినట్లు వారు పేర్కొన్నారు.

కంబదూరు: ఎంఆర్ వ్యాక్సిన్ కేంద్రాలను స్థానిక వైద్య సిబ్బంది గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంబదూరుతో పాటు పలు ఆరోగ్య ఉపకేంద్రాల్లో జరుగుతున్న ఎంఆర్ వ్యాక్సిన్ పనితీరును పరిశీలించారు. ఇప్పటికే అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ కుమార వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న వైద్యాధికారి

మట్కా బీటర్ అరెస్టు

శెట్టూరు: మండల పరిధిలోని బుడ్డయ్యదొడ్డి గ్రామానికి చెందిన బలిజ హనుమంతప్ప అనే వ్యక్తిని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. మట్కా రాస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో దాడులు చేసి అరెస్టు చేశామన్నారు. అతని వద్దనుంచి రూ. 6వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

ములకలేడులో 'రైతు సేవలో రెవెన్యూ శాఖ' కార్యక్రమం

శెట్టూరు: మండల పరిధిలోని ములకలేడు గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభను నిర్వహించారు. ఈ సదస్సుకు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనాథ్‌రెడ్డి, ఆర్ఐ తిప్పేస్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ముగింటకు రెవెన్యూ అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ గ్రామసభలో సర్వేకు 1, భూ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుకు నాలుగు అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కంబదూరు: ఆయా పంచాయతీల్లో గత వారం రోజులుగా ఎన్టీఆర్ పక్కా గృహాల మంజూరుపై గ్రామసభలను నిర్వహించి అర్హులను ఎంపికచేస్తున్నామని తహసీల్దార్ రఫీక్ అహమ్మద్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించి అర్హులను గుర్తించామన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఆదిశగా అధికారులందరూ శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నారన్నారు. ప్రజలు కూడా గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. సూపర్‌వైజర్ చంద్రమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్ఠికాహార వస్తువుల స్టాల్‌ను ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలంటే పౌష్ఠికాహారం తీసుకోవాలని, తల్లిపాలు బిడ్డకు పట్టించడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరిగి దీర్ఘకాలిక వ్యాధులు దరిచేరవన్నారు. అనంతరం గర్భవతులకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్టు

శెట్టూరు: మండల పరిధిలోని పర్లచేడు గ్రామానికి చెందిన ఈరమల్ల అనే వ్యక్తి అక్రమంగా మద్యంను విక్రయిస్తుండగా గురువారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. అతని వద్ద నుంచి 12 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎక్కడైనా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

మీసేవ కేంద్రాల్లోనే పట్టాదారు పాసుపుస్తకాలు

బ్రహ్మసముద్రం: ప్రభుత్వం సాంకేతికతను పెంపొందించి రైతులకు సంబంధించిన భూ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగింది. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా మీసేవ కేంద్రాల్లోనే పట్టాదారు పాసుపుస్తకాలను అందించేందుకు చర్యలు చేపట్టిందని తహసీల్దార్ వెంకటశేషు పేర్కొన్నారు. వేపులపర్తి గ్రామంలోని మీసేవ కేంద్రంలో గురువారం రైతులకు సంబంధించిన టైటిల్ డీడ్‌లను తీసి రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయ్‌కుమార్, మీసేవ నిర్వాహకులు చన్నమల్ల తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ సభ్యుడి మృతి

కుందుర్పి: మండల పరిధిలోని కరిగానపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ ఈర దాసప్ప(58) అనారోగ్యంతో గురువారం ఆకస్మికంగా మృతిచెందారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, మైనార్టీ నాయకులు హతావుల్లా, జిల్లా యువ నాయకులు రామమూర్తిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళుర్పించిన వారిలో వైసీపీ నాయకులు ఎస్‌కె ఆంజినేయులు, రాధాస్వామి, తిప్పేస్వామి, గవియప్ప, లింగప్ప, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
మీరు ఆంధ్రజ్యోతిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనల ఇవ్వదలచుకుంటే సంప్రదించండి.
గమనిక : ప్రతి ప్రకటనపై GST 5% అదనం
నందీష్
99854 04698

ప్రత్యామ్నాయ విత్తనాలకు

90 శాతం సబ్సిడీ



ప్రత్యామ్నాయ పంటల ప్రతిపాదనలిలా..

పంట రకం	విస్తీర్ణం (ఎకరాల్లో)	రకం	క్వింటాళ్లలో
కంది	52500	ఎల్‌ఆర్‌జీ-41	5250
హార్స్ ఉలవలు	2,00000	లోకల్	50000
గ్రీన్ పెసలు	55200	ఎల్‌జీజీ-460	11040
కౌపెర అలసంద	75960	లోకల్	18990
కొర్ర	50254	ఎస్‌ఐఏ-3085	2512.7
జొన్న	45500	రాయచూర్‌జొన్న ఎన్‌టీజే	4550
సజ్జ	47000	లోకల్ రకం	2350
చిక్కుడు	11250	లోకల్	562.5
జొన్న	35000	ప్రైవేట్ హైబ్రిడ్	3500
మొక్కజొన్న	50000	ప్రైవేట్ హైబ్రిడ్	12500
ప్రొద్దుతిరుగుడు	25000	ప్రైవేట్ హైబ్రిడ్	1250
మొత్తం	647664		112505.2

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ విత్తనాలకు గతంలో ఎన్నడూ లేని విధంగా సబ్సిడీ శాతం పెంచారు. ఈ సీజన్‌లో 90 శాతం సబ్సిడీ వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు జేడీఏ కార్యాలయానికి గురువారం అధికారికంగా ఉత్తర్వులు అందాయి. అయితే పంటల వారీగా ఏఏ విత్తనాల పూర్తి ధర ఎంత..? అందులో సబ్సిడీ పోను రైతు కట్టాల్సిన మొత్తం ఎంత అనే ఇంకా ఖరారుచేయలేదు. దీనిపైనే రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ ఉన్నతాధికారులు సమాలోచనలు చేస్తున్నారు. ఇప్పటివరకు సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలకు 25 నుంచి 35 శాతం వరకే సబ్సిడీ ఖరారు చేస్తూ వస్తున్నారు. అలాంటిది ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం సబ్సిడీ మొత్తాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మరోవైపు జిల్లాలో అక్కడక్కడా భారీ నుంచి ఓ మోస్తరు వర్షం పడుతోంది. దీంతో ఆయా ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. కాగా, ఇప్పటివరకు సబ్సిడీపై ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేయకపోవడంతో ఆయా ప్రాంతాల రైతులు బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ విత్తనాల ధరలు వెంటనే ఖరారు చేసి, ఆ మేరకు పంపిణీ ప్రక్రియ మొదలు పెట్టాలని అన్నదాతలు కోరుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో 6,47,664 ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు 1,12,505 క్వింటాళ్ల విత్తనాలు కేటాయించాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు జిల్లా యంత్రాంగం ప్రతిపాదనలు పంపింది. ఈ క్రమంలో 90 శాతం సబ్సిడీ వర్తింపజేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ.. జిల్లాకు ప్రత్యామ్నాయ విత్తనాలు అధికారికంగా కేటాయించలేదు. దీని కోసం అటు వ్యవసాయ శాఖ అధికారులు, ఇటు రైతాంగం ఎదురుచూస్తోంది. ప్రత్యామ్నాయ విత్తనాల్లో మొక్కజొన్న, ప్రొద్దుతిరుగుడు పంటలను హెచ్చెల్సీ కెనాల్ పరిధిలోని ప్రాంతాల్లో వరికి బదులుగా వేసుకునేందుకు ప్రతిపాదించారు. ఇదే క్రమంలో త్వరగా నిర్ణయం తీసుకుని జిల్లా రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేసేందుకు చొరవ తీసుకోవాల్సి ఉంది. మరి ఏ మేరకు సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

వేరుశనగ వేసుకోవద్దు

ఈ ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ పంట సాగుకు అదును సమయం దాటిపోయింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం వేరుశనగ కాకుండా ప్రత్యామ్నాయ పంటలు మాత్రమే సాగు చేసుకోవాలి. జిల్లాలో అక్కడక్కడా తాజాగా పడుతున్న వర్షాలకు కొంతమంది వేరుశనగ పంటవేసుకుంటున్నారు. అలా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. ప్రస్తుతం కురిసే వర్షాలకు కేవలం ప్రత్యామ్నాయ పంటలు మాత్రమే సాగు చేసుకుంటేనే ప్రయోజనం ఉంటుంది. అధిక దిగుబడులు వస్తాయి. ఆ మేరకు రైతులు సన్నద్ధం కావాలి.

జేడీఏ శ్రీరామమూర్తి

దండిగా... దండుకో..!

అనంతపురం వైద్యం: నగరంలో కొందరు వైద్యులు, మందుల దుకాణదారులు రోగుల రక్తం పీల్చు తున్నారు. వైద్యం కోసం వచ్చిన నిరుపేదల నుంచి వైద్యం, మందుల పేరుతో అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారు. చిన్నపాటి రో గానికి కూడా భారీగా మందులు రాయిస్తున్నారు. వైద్యులు, న్యాయవాదుల వద్ద నిజాలు దాచిపెట్టరాదంటారు. నిజాలు చెప్పడం ద్వారా సమస్యల నుంచి ఉపశమనం పొందువచ్చుననేది పెద్దల అభిమతం. అయితే సమస్యలన్నీ చెబితే ఎంతగా డబ్బు ఖర్చు చేయిస్తా రోనని భయపడాల్సిన పరిస్థితులు ప్రస్తుతం నెలకొ న్నాయి. కొందరు వైద్యులు రోగుల్లో ప్రాణభయం కల్పించి పెద్దఎత్తున డబ్బు గుంజుతూ ఉండడమే ఇం దుకు కారణం. పైగా కమీషన్ల కోసం కక్కుర్తి పడి అవసరం లేని మందులు రాయిస్తూ రోగుల జేబులు గుల్ల చేస్తున్నారనే విమర్శలున్నాయి.

జిల్లాలో 150కిపైగా ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులున్నాయి. 130కి పైగా క్లినిక్‌లు, 335కు పైగా ల్యాబ్‌లు, 55కు పైగా డయాగ్నస్టిక్ సెంటర్లున్నాయి. ఒక్క అనంతపురం నగరంలోనే సుమారు 100 వరకు ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులు న్నాయి. ఇందులో సుమారు సగం ఆస్పత్రుల్లో మందుల దుకాణాలు స్వయంగా నడుపుతున్నారు. అత్యధికశాతం మంది రోగుల చేత తమ సొంత దుకాణాల్లోనే మందులు కొనుగోలు చేయిస్తున్నారు. ఇది కాస్త..రోగుల పాలిట శాపంగా మారుతోంది. ఇదే అదునుగా భావించి కొందరు వైద్యులు తమ దుకాణాలకు లబ్ధి చేకూర్చే క్రమంలో ఇష్టారాజ్యంగా మందులు రాయిస్తున్నారు. సాధారణ జ్వరం తో అస్పత్రికి వచ్చినా రూ.500నుంచి రూ. 750ల వరకు మందులు రాయిస్తుండడం గమనార్హం. ఇందులో అవసరం లేని మందులు కూ డా రాయిస్తున్నారని కొందరు వైద్యనిపుణులే పేర్కొంటున్నారు. వైద్యులు, మందుల దుకా ణాల దోపిడీ పై బాధితులు ఆంధ్రజ్యోతి దృష్టి కి తెచ్చారు. దీనిపై పరిశీలించగా.. అసలు విష యం వెలుగుచూసింది. మందుల దుకాణాల యజమానులకు, కొందరు వైద్యులకు మధ్య కమీషన్ల లావాదేవీలున్నట్లు వెల్లడయింది. ఇదే తంతు ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న కొందరు వైద్యులు కూడా కొనసాగిస్తూండడం గమనార్హం. గొలుసుకట్టు రాతలో మందుల చీటీలు రాయకూడదని ఉన్నతన్యాయస్థానం పేర్కొ న్నా.. జిల్లాలో అది ఏమాత్రం అమలు కావడం లేదు. ఇంతగా జిల్లాలో వైద్యం పేరుతో పే దప్రజలను దోచుకుంటున్నా అరికట్టేవారు లేరు. పైగా వారిచ్చే మామూళ్లకు అలవాటు ప డి అలాంటి వారిపై చర్యలు తీసుకునే విషయమై సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి.

జిల్లాలో 1700కు పైగా మందుల దుకాణాలు..

జిల్లాలో సుమారు 1700కు పైగా మందుల దుకాణాలున్నాయి. వీటన్నింటిలోనూ నెలకు సు మారు రూ. 8 కోట్లకు పైగా మందుల విక్రయా లు జరుగుతున్నాయి. ఒక్క అనంతపురం నగ రంలోనే 200 మందుల దుకాణాలుండగా.. రోజుకు రూ.10 లక్షలకు పైగా మందులు అమ్ముడుపోతున్నాయి. ఈ లెక్కన నగరంలో నెలకు రూ.3కోట్లకు పైగా మందుల విక్రయా లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రూ.8 కోట్ల విక్రయాల్లో సగం మందులు అవసరం లేకపోయినా.. కొందరు వైద్యులు కాసులకు కక్కుర్తిపడి రాయి స్తూ పేద ప్రజలను దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికశాతం దోపిడీ మాత్రం సొంత నర్సింగ్ హోంలలోని మందుల దుకాణాల్లోనే జరుగుతోందని కొందరు యజమానులే చెప్పుకుంటూండడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మందుల దుకాణాలు, నర్సింగ్ హోం లపై దృష్టిసారించి దోపిడీని అరికట్టాల్సిన అవసరముందని పలువురు బాధితులు పేర్కొంటున్నారు.

● నగరంలోని సాయినగర్, కమలానగర్, శ్రీకంఠం సర్కిల్, శ్రీనివాసనగ ర్ తదితర ప్రాంతాల్లో గల చిన్నపిల్లల ఆస్పత్రులు సైతం పలురకాలుగా వైద్యం పేరుతో దోపిడీ చేస్తున్నాయి.. వాటిలో ఉదయం పూట ఒక రకంగా (రూ.300).. రాత్రి వేళల్లో మరోరకంగా (500) టోకన్ ఫీజు వసూలు చేస్తున్నారనే విమర్శలు న్నాయి. దీనికితోడు గది, డాక్టర్ ఫీజు, పరీక్షలు, ఇలా పలురకాల పేర్లతో అధిక మొత్తంలో దోపి డీ చేస్తున్నారు. పైగా 24గంటలూ వైద్యుడే పి ల్లల ఆరోగ్యాన్ని పరిశీలిస్తున్నారా అంటే అదీ లేదు.. ఉదయం, రాత్రి ఒక రౌండ్ వేసి సి బ్బందికి చెప్పి వెళ్లిపోతుంటారు. కొంతమంది పిల్లల ఆరోగ్యం మెరుగుపడినా ఎక్కువ రోజు లు అస్పత్రిలోనే ఉంచుకుని అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు మదనపడుతున్నారు. ఇలాంటి వాటిపై సంబంధిత అధికారులు దృష్టిసారిస్తే పేదలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుంది.

జనరిక్ హుళక్కి..

తక్కువ ధరలకే మందులు, మాత్రలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం జిల్లాలో అన్న సంజీవని పేరుతో 16 కేంద్రాలను ఏర్పాటు చేసి.. నిర్వహిస్తోంది. అర్బన్ ప్రాంతాల్లో -2, రూరల్ ప్రాంతాల్లో -14 కేంద్రాలు నడుస్తున్నాయి. దీనికితోడు అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేసే దిశగా సంబంధిత అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. జిల్లాలో 16 అన్న సంజీవని జనరిక్ కేంద్రాలున్నా.. వాటిలో చాలారకం మందులు అమ్మడం లేదు. కొన్నిచోట్ల మాత్రం కావాలనే అన్ని రకాల మందులూ పెట్టలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొన్ని చోట్ల అయితే అధిక ధరలకు విక్రయిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ విషయమై గతంలోనూ 'ఆంధ్రజ్యోతి'లో కథనాలు ప్రచురితం కావడంతో డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు ఆయా కేంద్రాలకు సంబంధించిన సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి హెచ్చరించినట్లు తె లిసింది. అయినా ఇప్పటికీ కొన్ని కేంద్రాల్లో అదే తంతు కొనసాగుతోందని తెలిసింది. ఏది ఏమైనా ప్రభుత్వం అతి తక్కువ ధరలకే పేద ప్రజలకు మందులందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన అన్న సంజీవని జనరిక్ కేంద్రాల్లోనూ అధిక ధరలకు మందులు విక్రయిస్తున్నట్లు తెలుస్తోం ది.

నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్యలు

వెంకటరమణ, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రోగుల నుంచి వైద్యం, మందుల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అలాగే ఆస్పత్రుల్లో వైద్యపరీక్షలకు సంబంధించి ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి. ప్రభుత్వ, ప్రైవేట్ అస్పత్రుల్లో పనిచేస్తున్న వైద్యులందరూ వైద్యవృత్తి ధర్మం, ఎథిక్స్ పాటించి పేద ప్రజలకు అవసరమైన వైద్యం మాత్రమే అందిం చాలి. అంతేకానీ కాసుల కోసం కక్కుర్తి పడి అధికంగా మందులు రాయించి ఇవ్వడం సరికా దు. ఎవరైనా అధికంగా డబ్బులు వసూలు చేసినా, బిల్లులు ఇవ్వకపోయినా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులకు తెలియజేస్తే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం.

అన్నిరకాల మందులూ అందుబాటులో ఉంచుతాం:

వెంకటేశ్వర్లు, పీడీ, డీఆర్‌డీఏ

జిల్లాలోని 16 అన్న సంజీవని కేంద్రాల్లోనూ ప్రజలకు రెగ్యులర్‌గా అవసరమ య్యే మందులన్నింటినీ అందుబాటులో ఉంచేలా చూస్తాం. అలాగే మందుల కోసం వచ్చే రోగులకు తగిన మందులు లేకపోతే వాటి వివరాలు నమోదు చేసుకుని అందుబాటులో ఉండేలా చూస్తాం. దీనికితోడు త్వరలో మరో నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నాం. వాటిలో ఎక్కడైనా అధిక ధరలకు మందులు విక్రయిస్తున్నట్లు మా దృష్టికి తీసుకువస్తే అలాంటి వాటిపై తక్షణమే చర్యలు తీసుకుంటాం. మందుల కోసం వచ్చిన ఏ ఒక్కరూ తగిన బిల్లు తీసుకోకుండా వెళ్లరాదు. సిబ్బంది కూడా మందులు లేవనో, కొరత ఉందనో చెప్పకుండా ముం దస్తుగానే మా దృష్టికి తీసుకురావాలి. అంతేకానీ, మందులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు.

ట్రాన్స్‌కోలో అవినీతి బకాసురులు

కాంట్రాక్టర్ల పేరిట భారీ వసూళ్లు... కాంట్రాక్టు ఉద్యోగితో కుమ్మక్కైన అధికారి
అధిక కమీషన్లకు పచ్చజెండా ... బినామీ పేర్లతో పనులు చేయిస్తున్న వైనం
ఏళ్లనాటి కాంట్రాక్టర్లకు మొండిచేయి

ధర్మవరం: ట్రాన్స్‌కోలో కొందరు అధికారులు కమీషన్ల కోసం కక్కుర్తిపడి అవినీతి బకాసురులుగా మారుతున్నారు. ఎవరు ఎక్కువ కమీషన్ ఇస్తే వారికే పను లు కల్పిస్తామని బాహాటంగా పేర్కొంటూండడం కొందరు కాంట్రాక్టర్లలో అలజడి సృష్టిస్తోంది. మరికొందరికి ఇది కల్పతరువుగా మారింది. చివరికి ఈ కమీషన్ల భారం వాటిని భరించే వినియోగదారులపై పడడంతో వారు లబోదిబోమంటున్నారు. అధికారులు మాత్రం అవినీతి కాసుల పంపకాల్లో మునిగితేలుతున్నారు. ట్రాన్స్‌కోలో విద్యుత్ స్తంభాలు నాటాలన్నా, వైర్లు వేయాలన్నా ప్రైవేటు కాంట్రాక్టర్‌కు అప్పజెప్పాల్సి ఉంటుంది. ఇందులో లైసెన్సు పొందిన వారికి మా త్రమే ఈ పనులు కేటాయిస్తారు. అయితే చెన్నేకొత్తపల్లి మండలంలో మాత్రం అందుకు విరుద్ధంగా సాగుతోంది. ఇటీవల కళ్యాణదుర్గం ప్రాంతంలో పనిచేస్తున్న ఓ కాంట్రాక్టు ఉద్యోగి తన కుటుంబ సభ్యుల పేరిట కాంట్రాక్ట్ లైసెన్స్ తెచ్చుకున్నట్టు తెలుస్తోంది. అలా లైసెన్స్ తెచ్చుకోగానే.. అధికారులకు ఇచ్చే కమీషన్ పెంచేయడంతో కొందరు ఆనందంలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇంకేముంది? వచ్చే పనులన్నీ ఆ లైసెన్స్‌డ్ కాంట్రాక్టర్‌కే కేటాయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కళ్యాణదుర్గం ప్రాంతంలో పనిచేస్తున్న ఆ వ్యక్తి అక్కడ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుని స్థానికంగా ఉంటూ కాం ట్రాక్టర్ అవతారమెత్తినట్టు తెలుస్తోంది. కమీషన్లు బాగా ఇస్తూండడంతో అతడికి ప్రాధాన్యం పెరిగిపోయి.. 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టర్లకు మాత్రం అధికారులు మొండిచేయి చూపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ఆయా మండలాల్లో ఎంతమంది ట్రాన్స్‌కో కాంట్రాక్టర్లు ఉన్నారో గుర్తించి.. కొన్ని గ్రామాలను వారికి కేటాయిస్తారు. ఆయా గ్రామాల్లో మాత్రమే వారు పనులు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. వీటి ద్వారా ఎవరికీ మనస్పర్థలు ఉండవు. పైగా అధికారులకు కూడా ఎలాంటి తలనొప్పీ ఉండదు. చెన్నేకొత్తపల్లి మండలంలో మాత్రం ఓ అధికారి అవినీతి ఊబిలో కూరుకుపోయి తనకు నచ్చినవారికే పనులన్నీ కేటాయిస్తుండడంతో కొన్నేళ్లుగా ఇదే వృత్తిలో ఉన్న తమ పరిస్థితి ఏమిటంటూ మిగిలిన కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తున్నారు. తాము ఎటువంటి తప్పూ చేయలేదని, వారు కేటాయించిన సమయానికి పనులన్నీ పూర్తి చేస్తున్నామని, అలాంటప్పుడు ఒకరికే ప్రాధాన్యం ఎందుకు ఇస్తున్నారో అర్థం కావడం లేదని అంటున్నారు.

ఐపీడీఎస్ పనుల కేటాయింపులోనూ అదే తంతు: ట్రాన్స్‌కోలో ఐపీడీఎస్ కింద మంజూరైన పనుల్లో కూడా భారీగా అవినీతి చోటుచేసుకుంటున్నట్టు సమాచారం. కొందరు పెద్ద కాంట్రాక్టర్లు ఉన్నతాధికారులతో కుమ్మక్కై కొన్ని పనులు ఏకం చేసి టెండర్ల ద్వారా దక్కించుకుంటున్నారు. ఆ పనులను సబ్‌కాంట్రాక్టర్లకు అప్పగిస్తూ భారీగా ముడుపులు తీసుకుంటున్నట్టు సమాచారం. స్థానికంగా ఉండే కాంట్రాక్టర్లు కేవలం రూ.8 లక్షల్లోపు పనులకు మాత్రమే అర్హులవుతారు. రూ.50 లక్షలకు పైగా ఉండే పనులను ఉన్నతస్థాయిలో టెండర్ల ద్వారా దక్కించుకుంటారు. దీంతో కిందిస్థాయిలోని కాంట్రాక్టర్లకు పనులు లేక తల్లడిల్లిపోయే పరిస్థితి నెలకొంది. వీటి వెనుక బడా కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కు కావడమే కారణమని ట్రాన్స్‌కోలో పనిచేసే కొందరు ఉద్యోగులే పేర్కొంటున్నారు.

మండలస్థాయి అధికారి లేకపోవడమే కారణమా?: ధర్మవరం డివిజన్‌లోని ట్రాన్స్‌కోలో మండలస్థాయి అధికారులు లేకపోవడం వల్ల వారి కిందిస్థాయి అధికారులకు ఇన్‌చార్జిలుగా బాధ్యతలప్పగించడంతో ఈ అవినీతి మూడుపువ్వులు, ఆరుకాయలుగా కొనసాగుతోందనే వాదన పలువురి నుంచి వినిపిస్తోంది. కార్యాలయంలో కూర్చొని పనిచేసే ఉద్యోగులను క్షేత్రస్థాయికి పంపడం వల్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. ఇప్పటికే వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. తమను ఆదుకోవాల్సిన ట్రాన్స్‌కో, మరింత పీల్చిపిప్పి చేస్తోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హెడ్ కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

గోరంట్ల రూరల్: స్థానిక పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ మల్లేశ్వరయ్యను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు రోజుల క్రితమే సస్పెన్షన్ ఉత్తర్వులు అందినప్పటికీ స్థానిక పోలీసులు గోప్యంగా ఉంచారు. మట్కా నిర్వాహకులతో హెడ్‌కానిస్టేబుల్ కుమ్మక్కైనట్లు పోలీసుల నిఘా విభాగం ద్వారా జిల్లా యంత్రాంగానికి ఇటీవల ఫిర్యాదు అందినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు పుట్టపర్తి ఇన్‌చార్జి డీఎస్పీ శివరామిరెడ్డి ఈనెల 1న గోరంట్ల పోలీసు స్టేషన్‌లో విచారణ చేపట్టారు. అదే రోజు లెక్చరర్ నరేష్ అనుమానాస్పద స్థితిలో మృతిచెందగా.. శవాన్ని పరిశీలించడానికి వచ్చినట్లు అందరూ భావించారు. డీఎస్పీ నివేదిక మేరకు ఎస్పీ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై డీఎస్పీ శివరామిరెడ్డిని వివరణ కోరగా.. హెడ్‌కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన మాట వాస్తవమేనన్నారు.

భార్యపై హత్యాయత్నం

కుందుర్పి: మండల కేంద్రానికి చెందిన బోయ పురుషోత్తం కుటుంబ కలహాలతో భార్య రామలక్ష్మిపై గురువారం హత్యకు యత్నించాడు. పురుషోత్తం.. రామలక్ష్మిని 18 ఏళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నాడు. అనంతరం అతడు తాగుడుకు బానిసై, కుటుంబాన్ని పట్టించుకునేవాడు కాదు. అనుమానంతో భార్యను వేధిస్తుండేవాడు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం ప్రధాన రహదారిలో భార్య మెడపై కొడవలితో నరికాడు. దీంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. చుట్టుపక్కల వారు రక్తపు మడుగులో ఉన్న ఆమెను కుందుర్పిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం అనంతపురం తీసుకెళ్లారు. బంధువుల ఫిర్యాదు మేరకు ఇన్‌చార్జి ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసుకున్నారు. రామలక్ష్మికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వేర్వేరుచోట్ల ముగ్గురి ఆత్మహత్య

ధర్మవరంఅర్బన్/గార్లదిన్నె/గుడిబండ: జిల్లాలో వేర్వేరు చోట్ల గురువారం ఆత్మహత్య చేసుకున్నారు. ధర్మవరం మండలంలోని వసంతపురం గ్రామానికి చెందిన వృద్ధుడు నారాయణ స్వామి (60) రైలుకింద పడి, మరణించాడు. ఇతడు చిగిచెర్ల-మన్నీల మధ్య రైలు పట్టాలపై శవమై పడి ఉండటాన్ని చూసి, గ్యాంగ్‌మన్.. రైల్వే పోలీసులకు సమాచారం అందించాడు. వారు మృతదేహాన్ని పరిశీలించి, వృద్ధుడి జేబులోని ఫోన్ నెంబర్ల ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వ్యవసాయంలో నష్టాలు, బోర్ల కోసం వెచ్చించినవి కలిపి రూ.3లక్షల దాకా అప్పులయ్యాయనీ, వాటి ఎలా తీర్చలో అని ఆవేదన చెందుతుండేవాడని స్థానికులు తెలిపినట్లు పోలీసులు చెప్పారు. ఈ నేపథ్యంలోనే బుధవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వచ్చిన నారాయణస్వామి రైలు కింద పడి మృతిచెందాడని వారు పేర్కొన్నారు. వృద్ధుడికి భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కుమారులున్నారు. మృతదేహాన్ని ధర్మవరం ఆస్పత్రికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

భార్య కాపురానికి రాలేదని..

భార్య కాపురానికి రాలేదని గార్లదిన్నె మండలంలోని కొప్పల కొండ గ్రామానికి చెందిన రామాంజనేయులు (45) గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడికి పదేళ్ల క్రితం తోపుదుర్తి గ్రామానికి చెందిన ప్రభావతితో వివాహమైంది. వీరు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వీరికి ఇద్దరు కుమార్తెలున్నారు. ఈ నేపథ్యంలో రామాంజనేయులు తాగుడుకు బానిసయ్యాడు. వ్యసనాన్ని మానుకోవాలని భార్య పలుమార్లు చెప్పింది. అతడు వినిపించుకోలేదు. ఇదే విషయమై ఇద్దరూ కొన్ని నెలల క్రితం గొడవపడి, ప్రభావతి పుట్టింటికి వెళ్లిపోయింది. ఇటీవల భార్యను తీసుకు రావడానికి రామాంజనేయులు తోపుదుర్తి వెళ్లాడు. ఆమె రాకపోవడంతో ఒంటరితనాన్ని భరించలేక గురువారం కొప్పలకొండ సమీపంలో అడ్డుకొండ వద్ద పురుగుల మందు తాగి, మరణించాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, అనంతపురం ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రదీప్‌కుమార్, ఏఎస్ఐ శేషగిరి తెలిపారు.

అనారోగ్యంతో విరక్తి చెంది..

గుడిబండ మండలం రాళ్లపల్లి గ్రామానికి చెందిన నాగరాజు (35) అనారోగ్యంతో విరక్తి చెంది, ప్రాణం తీసుకున్నాడు. ఇతడు నాలుగేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి, శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. ఆరోగ్యం కుదుటపడలేదు. ఇంటి వద్దనే ఉండేవాడు. ఈ నేపథ్యంలో ఆరోగ్యం పట్ల తీవ్ర ఆవేదన చెంది, గురువారం ఉదయం ఇంట్లో ఉరేసుకుని, మరణించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఖాజాహుస్సేన్ తెలిపారు.

తాగొచ్చి వేధిస్తున్నాడని భర్త హత్య

యాడికి: తాగొచ్చి, వేధిస్తున్న భర్తను మట్టుబెట్టింది ఓ ఇల్లాలు. మండలంలోని చిక్కేపల్లి గ్రామంలో మునిస్వామి (40)ని భార్య ఆదిలక్ష్మి గురువారం కర్రతో బాది, చంపేసింది. ఆదిలక్ష్మికి మండలంలోని తిప్పారెడ్డిపల్లి వాసి మునిస్వామితో 18 ఏళ్ల క్రితం వివాహమైంది. పెళ్లైన కొత్తలో వీరి కాపురం సజావుగా సాగింది. ఆ తర్వాత మునిస్వామి మద్యానికి బానిసయ్యాడు. మద్యం తాగేందుకు అప్పులు చేశాడు. తరచూ తాగొచ్చి, భార్యను వేధిస్తుండేవాడు. తండ్రి నుంచి వచ్చిన వాటా 8 ఎకరాల భూమిలో మునిస్వామి తండ్రి, భార్య కలిసి నాలుగెకరాలు అమ్మేశారు. వచ్చిన డబ్బులో అప్పులు తీర్చగా.. రూ.2.50లక్షలు మిగిలింది. ఆ మొత్తాన్ని కుమార్తె వివాహానికని ఆదిలక్ష్మి, మునిస్వామి జాయింట్ అకౌంట్‌లో పోస్టాఫీసులో డిపాజిట్ చేశారు. ఈ డబ్బు డ్రా చేసి, ఇవ్వాలని మద్యం తాగొచ్చి, మునిస్వామి తరచూ భార్యతో గొడవపడేవాడు. దీంతో విసుగు చెందిన ఆదిలక్ష్మి రెండు నెలల క్రితం భర్తతో ఘర్షణపడి, పుట్టిల్లు చిక్కేపల్లికి వెళ్లి, తల్లితో పాటు ఉండేది. అక్కడకు కూడా మునిస్వామి రోజూ మద్యం తాగి, వెళ్లి ఆదిలక్ష్మిని హింసించేవాడు. బుధవారం రాత్రి కూడా వెళ్లి ఆమెతో ఘర్షణకు దిగాడు. దీంతో ఆమె విసుగు చెంది తెల్లవారుజామున భర్త మునిస్వామి తలపై కర్రతో చితకబాది, హత్య చేసింది. ఉదయం స్థానికులు గమనించి, పోలీసులకు సమాచారం అందించారు. సీఐ నరేంద్రరెడ్డి, ఎస్ఐ కత్తి శ్రీనివాసులు హత్యా స్థలానికి చేరుకుని, పరిశీలించారు. హత్యపై ఆరాతీశారు. మునిస్వామి తండ్రి వెంకట





మృతిచెందిన మునిస్వామి, హత్యకు వాడిన కర్ర (కుడి)

నారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని తాడిపత్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

భార్య హంతకుడికి యావజ్జీవం

అనంతపురం లీగల్: భార్యపై అనుమానంతో ఆమెను శారీరకంగా... మానసికంగా వేధించి ఆమెను హత్య చేసిన నేరానికి గానూ.... కుందుర్పి మండలం బసాపురం గ్రామానికి చెందిన మాల శ్రీరాములుకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ స్థానిక షెడ్యూల్డు కులాలు, తెగల ప్రత్యేక కోర్టు గురువారం తీర్పుచెప్పింది. శ్రీరాములుకు అదే గ్రామానికి చెందిన మాల భాగ్యమ్మతో వివాహమైంది. వారికి కుమార్తె, కుమారుడు కలిగారు. తర్వాత భార్యను శ్రీరాములు అనుమానిస్తూ హింసించేవాడు. అనేకమార్లు పెద్ద మనుషులు పంచాయితీ చేశారు. గతేడాది డిసెంబర్ నెలలో భార్యాపిల్లల్ని తీసుకుని, కూలి పనుల నిమిత్తం బెంగుళూరు వెళ్లాడు. అక్కడ కూడా వారిద్దరూ గొడవ పడటంతో 2016 డిసెంబర్ 26న భార్యాపిల్లలు స్వగ్రామానికి చేరుకున్నారు. అదేరోజు శ్రీరాములు గ్రామానికొచ్చి, భార్యతో గొడవపడ్డాడు. ఆ సమయంలో కోపోద్రిక్తుడై కత్తితో భాగ్యమ్మను పొడిచాడు. తీవ్రంగా గాయపడిన ఆమె రాత్రి 11.30 గంటల సమయంలో మరణించింది. మరుసటి రోజు ఉదయం 6 గంటల సమయంలో నిందితుడి తల్లి ఇంట్లోకెళ్లి చూడగా... కోడలు రక్తపుమడుగులో పడివుంది. విషయాన్ని ఇరుగుపొరుగు వారికి చెప్పింది. భాగ్యమ్మ తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు.. శ్రీరాములుపై కేసు నమోదు చేసి, అతడిని అరెస్టు చేశారు. 16 మంది సాక్షులను విచారించిన షెడ్యూల్డు కులాలు, తెగల ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి మేరీగ్రేస్ కుమారి.. నిందితుడిని ముద్దాయిగా నిర్ణయిస్తూ.. యావజ్జీవ కారాగార శిక్ష, రూ.500 జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాణీబాయి వాదించారు.

సాంకేతికతతోనే రాణింపు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: విధి నిర్వహణలో సమర్థంగా రాణించాలంటే సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన అవసరమని జిల్లా పోలీసు యంత్రాంగం భావించింది. జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్, పీటీసీ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో పీటీసీ శిక్షణ ఎస్ఐలకు రెండు రోజులుగా తర్ఫీదు ఇస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం రెండో రోజు 120 మందికి జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని పలు సాంకేతిక విభాగాల పనితీరుపై అవగాహన కల్పించారు. కమాండ్ కంట్రోల్, డయల్-100, లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్, ఈ -చలానా, సీసీ కెమెరాల పనితీరును ఆయా విభాగాల పర్యవేక్షణాధికారులు విశ్లేషించారు. తాళం వేసిన ఇళ్లలో చోరీలు జరగకుండా లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌ను ఎలా వినియోగించుకోవాలి, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అదుపు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణతదితర మెరుగైన సేవల కోసం సీసీ కెమెరాలను ఎలా వాడుకోవాలి, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను క్షుణ్ణంగా వివరించారు. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వెళ్లే వాహనాలకు పంపే ఈ-చలానా సిస్టమ్ పనితీరుపై సంబంధిత సిబ్బంది అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్న బాధితులకు సత్వర పరిష్కారం చూపేందుకు ఏర్పాటు చేసిన డయల్-100 పనితీరును వివరించారు. డయల్-100కు వచ్చే ఫిర్యాదుల స్వీకరణ, తక్షణ స్పందన, పరిష్కారం అంశాలను సోదాహరణంగా వివరించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ, పోలీస్ కంట్రోల్ రూమ్ సీఐ వహీద్‌ఖాన్, ఆర్ఎస్ఐ నిరంజన్, జాన్‌జోసెఫ్ పాల్గొన్నారు.



కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరును శిక్షణ ఎస్ఐలకు వివరిస్తున్న అధికారులు



కార్యక్రమానికి హాజరైన శిక్షణ ఎస్ఐలు

బస్సు కాస్త ముందుకెళ్లి ఆపినందుకు డ్రైవర్‌పై దాడి



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న డ్రైవర్ అహ్మద్ అలీ

రొద్దం: పెనుకొండ డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ అహ్మద్ అలీపై మండలంలోని చోళేమర్రి గ్రామానికి చెందిన అంజప్ప, అతడి కుమారుడు సంతోష్ గురువారం దాడి చేశారు. తండ్రీకొడుకులు బుధవారం బస్సు ఆపమంటే.. కొంచెం ముందుకెళ్లి ఆపాడు. దీంతో టి రొప్పాల వద్ద కాపుకాసి గురువారం డ్రైవర్ అహ్మద్ అలీపై దాడి చేశారు. దీనిపై డ్రైవర్ రొద్దం పోలీసులను ఆశ్రయించాడు. అతడిని పెనుకొండ ప్రభుత్వాస్పత్రికి పంపించారు. కేసు నమోదు చేసుకుని, విచారణ చేపడతామని జమేదార్ నరసింహులు తెలిపారు. డ్రైవర్ వెంట పెనుకొండ ఆర్టీసీ కంట్రోలర్ ఇక్బాల్ ఉన్నారు.

మహిళ మెడలోని గొలుసు అపహరణ

ఆంధ్రజ్యోతి, అనంతపురం: నగరంలోని కొవ్వూరు నగర్‌లో బుధవారం రాత్రి అనంతలక్ష్మి మెడలోని గొలుసును దుండగులు లాక్కెళ్లారు. ఈమె కుమారుడితో కలిసి బుధవారం రాత్రి కొవ్వూరునగర్ రామాలయానికి వెళ్లింది. తిరిగి ఇంటికి వస్తుండగా... వెనుక నుంచి ద్విచక్రవాహనంలో వచ్చిన దుండగులు ఆమె మెడలోని ఒకటిన్నర తులాల బంగారు గొలుసు లాక్కెళ్లిపోయారు. బాధితురాలు నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం

తాడిపత్రిరూరల్: మండలంలోని వంగనూరు క్రాస్ వద్ద గురువారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు ధనుంజయ (25) దుర్మరణం చెందాడు. పట్టణంలోని హాస్పిటల్ కాలనీకి చెందిన ధనుంజయ అనంతపురంలోని ధాబాలో పనిచేస్తుండేవాడు. ఇతడి భార్య కాన్పుకని వంగనూరు వెళ్లింది. ఆమెను చూడటానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా.. వంగనూరు క్రాస్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి, వెళ్లిపోయింది. దీంతో కిందపడ్డ అతడిపై వచ్చిపోయే వాహనాలు ఎక్కడంతో దేహం నుజ్జునుజ్జయి, అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాద స్థలాన్ని పోలీసులు పరిశీలించి, వివరాలు సేకరించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడి అరెస్టు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: నగర శివారులోని తపోవనం వద్ద నెలరోజుల క్రితం రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడు అనంతపురం రూరల్ మండలం నరసనాయనికుంట గ్రామానికి చెందిన బండారు సుబ్బరాయుడును ట్రాఫిక్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఇతడు బైక్‌లో వెళ్తూ.. ఆకుల శ్రీరాములు అనే వ్యక్తిని ఢీకొట్టి, అతడి మృతికి కారకుడయ్యాడు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా ద్విచక్రవాహనం నడపడంతోపాటు శ్రీరాములు మృతికి కారకుడైనందున సుబ్బరాయుడుపై ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని గురువారం అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచారు.

పురంలో తీవ్రమైన పానిపట్టు యుద్ధాలు!

ఆగస్టులోనూ గని నీటి కష్టాలు



మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నేతాజీ నగర్ మహిళలు (ఫైల్ ఫొటో)



- వేసవిని తలపిస్తున్న తాగునీటి ఎద్దడి
- 12 ఎంఎల్‌డీలు అవసరం కాగా.. 5 ఎంఎల్‌డీలే సరఫరా..
- పీఏబీఆర్ నుంచి అందుతోందీ అరకొరే..
- సామాన్యులకే సమస్యలు..
- పెద్దోళ్లకు నీరు ఫుల్..

హిందూపురం..

వర్షాలు అధికమై, వరదలు వచ్చే.. ఆగస్టు నెలలోనూ నీటి కష్టాలు వెంటాడుతున్నాయి. హిందూపురంలో చుక్క నీరు దొరకడం గగనమవుతోంది. నీటి కోసం ప్రజలు రోడ్డెక్కి దర్నాలు చేస్తున్నారు. వర్షాకాలం వస్తే వరుణదేవుడు కరుణిస్తాడని, తమ నీటి కష్టాలు తీరుతాయని భావించిన హిందూపురం పట్టణ ప్రజలకు వేసవి కష్టాలు మరింత పెరిగాయి. సమృద్ధిగా వానలు కురవకపోవడంతో పానిపట్టు యుద్ధాలు చేయాల్సి వస్తోంది. మున్సిపల్ యంత్రాంగం ట్యాంకర్లతో సరఫరా చేస్తున్న నీరు.. అవసరాలను తీర్చలేకపోతోంది. మున్సిపాలిటీలో నిధులున్నా నీరివ్వలేని పరిస్థితి వచ్చింది. దీంతో ప్రైవేటు ట్యాంకర్ల వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. పురానికి తాగునీటి పథకం పీఏబీఆర్ ఉన్నా.. నెలరోజులైనా కాలనీలకు నీరు రావట్లేదు. గత వేసవిలో చాలీచాలని నీటితో సర్దుకున్న పట్టణ ప్రజలు వర్షాకాలం వస్తే సమస్య తీరుతుందని ఆశించారు. వారి ఆశలు అడియాసలయ్యాయి. కష్టాలు మరింత పెరిగాయి. నెల రోజులుగా నీటి సమస్య రోజురోజుకీ పెరుగుతూ.. పట్టణ ప్రజలు రోడ్లపై ధర్నా చేసే స్థాయికి చేరుకుంది. ఆగస్టులో వర్షాలు కురవకపోతే కష్టాలు మరింత పెరిగి, జనం మున్సిపల్ కార్యాలయం, రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఉందని అధికారులు భావిస్తున్నారు.

నెలలో 17 సార్లు పీఏబీఆర్ నీరు బ్రేక్..

ప్రధాన తాగునీటి పథకం పీఏబీఆర్ ద్వారా రోజూ 10 ఎంఎల్‌డీ నీరు సరఫరా కావాల్సి ఉంది. జూలైలో 31 రోజులకుగాను 17 రోజులు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. సగటున రోజుకు 2.5 ఎంఎల్‌డీకి మించి సరఫరా కాలేదు. మున్సిపాలిటీలోని 148 నీటి పథకాల్లో ప్రస్తుతం 60 బోర్లలో నీరు అరకొరగా వస్తోంది. 60 మున్సిపల్, అద్దె ట్యాంకర్లతో 3 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేయలేకపోతున్నారు. హిందూపురం పట్టణ జనాభా 1.60 లక్షలు దాటింది. సగటున 70 లీటర్లతో లెక్కించినా.. 12 ఎంఎల్‌డీ నీరు ఇవ్వాల్సి ఉంది. ప్రధాన తాగునీటి పథకం పీఏబీఆర్‌తోపాటు పురపాలికలో బోర్లు, అద్దె ట్యాంకర్లు కలిపినా 5 ఎంఎల్‌డీ ఇవ్వట్లేదు. ఫలితంగా పట్టణంలో నీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చింది. దీంతో మున్సిపాలిటీ సరఫరా చేస్తున్న ఉచిత నీటి ట్యాంకర్ల వద్ద ఏ కాలనీలో చూసినా.. జనం బారులు తీరుతున్నారు. వాటి వద్ద సైతం కొందరు బిందెకు రూపాయి చొప్పున వసూలు చేసే స్థాయికి నీటి సమస్య చేరుకుంది.

నీటి వ్యాపారులకు కాసుల వర్షం

పట్టణంలో నీటి సమస్యను ప్రైవేటు ట్యాంకర్ల యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు. ట్యాంకరుపై రూ.350 నుంచి రూ.600 వసూలు చేస్తున్నారు. వంటకు వినియోగించే బిందె నీటి కోసం రూ.4 చెల్లించాల్సిందే. మినరల్ వాటర్ బిందె రూ.8, క్యాన్ 10, ఆఫీస్, ఇంటికి చేర్చితే రూ.20 నుంచి రూ.25 వరకు వసూలు చేస్తున్నారు. కొందరు మినరల్ వాటర్ పేరుతో బోర్ల నుంచే నీటిని నింపి, ప్రజలను దోపిడీ చేస్తున్నారు. వర్షాలు రాకపోతే మరింత పెంచి సొమ్ము చేసుకునే ఆలోచనలో ఉన్నారు.



ట్యాంకర్ వద్ద గుమికూడిన మహిళలు

వ్యాపార సముదాయాలకు నీరు ఫుల్

పట్టణంలో సామాన్యులు తీవ్ర తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటుంటే.. కొన్ని వ్యాపార సముదాలకు మాత్రం ఆ సమస్యే లేదు. ఆర్థిక, రాజకీయ బలం ఉన్న వారికి నీరు పుష్కలంగా సరఫరా అవుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పీఏబీఆర్ సంపు నుంచి పట్టణంలో పలు సంపులకు సరఫరా అయ్యే ప్రధాన పైపులైన్ నుంచి చాలా వ్యాపార సముదాయాలకు నేరుగా కనెక్షన్లున్నాయి. తాగునీటి పథకాల పైపులైన్ నుంచి మున్సిపల్ సిబ్బంది మామూళ్లు తీసుకుని, నేరుగా కనెక్షన్ ఇచ్చారు. దీంతో నీరంతా కొందరి వద్దకే చేరుతున్నట్లు మున్సిపల్ అధికారులు గుర్తించినా.. ఏమీ చేయలేకపోతున్నారు. ఇదే విషయాన్ని పలుసార్లు కౌన్సిల్ సమావేశాల్లో పలువురు అధికార, ప్రతిపక్ష సభ్యులు ప్రస్తావించారు. సమస్య లేవనెత్తినపుడు చర్యలు చేపడతామని హామీ ఇస్తున్న అధికారులు.. తర్వాత దానిని మరచిపోతున్నారన్న విమర్శలున్నాయి. సమస్యను డీఎంఏ దృష్టికి తీసుకెళ్లినా.. నేటికీ చర్యలు చేపట్టకపోవడం వెనుక అంతర్యమేమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. పీఏబీఆర్ నీరు అత్యధికంగా వ్యాపార సముదాయాలకు సరఫరా అవుతుండటమే పట్టణంలో నీటి సమస్యకు కారణమవుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్‌కు వినతులు

అనంతపురం సెంట్రల్: కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో గురువారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్‌కు వినతులు వెల్లువెత్తాయి. కలెక్టర్ వీరపాండ్యన్ ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఎస్సీ, ఎస్టీల నుంచి వినతులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు అప్పగించి, సత్వరమే పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. మొత్తం 207 వినతులు వచ్చాయి. వాటిలో 41 ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించినవి కావడం గమనార్హం.

☛ తనకు అన్ని అర్హతలున్నా.. పదోన్నతి కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో ఎస్‌జీ టీచర్‌గా పనిచేస్తున్న తిరుపాల్ నాయక్ విన్నవించారు.

☛ జిల్లా కేంద్రంలో నిర్మాణం చేపట్టిన అంబేద్కర్ భవనం టెండర్ల నిర్వహణలో అక్రమాలపై విచారణ చేపట్టాలని ఓబులేసు ఫిర్యాదు చేశారు.

☛ గుత్తి మండలం ఎర్రగుడి ఎస్టీ కాలనీలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానికులు వినతి సమర్పించారు. కాలనీవాసులకు కేటాయించిన సామూహిక మురుగు దొడ్ల స్థలాన్ని గంగన్న అనే వ్యక్తి ఆక్రమించాడనీ, దీనిపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా స్పందించలేదన్నారు.

☛ ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేయించాలని జిల్లాలోని కక్కలపల్లి, నల్లచెరువు, మడకశిర తదితర ప్రాంతాలకు చెందిన పలువురు ఎస్సీ, ఎస్టీ రైతులు వినతి సమర్పించారు.

☛ గోరంట్ల మండలం బండమీదపల్లి తండా, మిషన్ తండా, పీపీ తండాకి చెందిన గిరిజన భూములను ఎయిర్‌బస్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రభుత్వం తీసుకుందనీ, అందుకు సంబంధించి నేటికీ పరిహారం అందలేదన్నారు. వెంటనే అందేలా చూడాలని సీతారాం నాయక్ ఆధ్వర్యంలో పలువురు స్థానికులు.. వినతిపత్రం సమర్పించారు.

☛ కార్యక్రమంలో జేసీ రమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్, ట్రైనీ కలెక్టర్ వెంకటేశ్వర, డీఆర్వో మల్లీశ్వరి, ఆన్‌సెట్ సీఈఓ వెంకటేశం, బీసీ సంక్షేమ శాఖ డీడీ రమాభార్గవి పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ వీరపాండ్యన్, జేసీ రమామణి

జిల్లాలో హాకీ అభివృద్ధికి కృషి చేయండి

● ఆండ్రూ ఎన్‌రిచ్

అనంతపురం స్పోర్ట్స్: జిల్లాలో హాకీ క్రీడాభివృద్ధికి కృషి చేయండంటూ స్పెయిన్ హాకీ జట్టు మాజీ క్రీడాకారుడు ఆండ్రూ ఎన్‌రిచ్ పిలుపునిచ్చారు. గురువారం అనంత క్రీడాగ్రామంలో నిర్వహించిన స్టిక్ ఫర్ ఇండియా శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆండ్రూ ఎన్‌రిచ్, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్ హాజరయ్యారు. నిర్మల్‌కుమార్ మాట్లాడుతూ... స్పెయిన్ నుంచి ఐదుగురు వలంటీర్లు విచ్చేసి, ఇక్కడి క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. స్టిక్ ఫర్ ఇండియా ప్రాజెక్టు పదేళ్లుగా స్పెయిన్ మాజీ క్రీడాకారుడు ఆండ్రూ ఎన్‌రిచ్ సారథ్యంలో కొనసాగుతోందన్నారు. ఇక్కడి క్రీడాకారులు పరిణతితో ఆడుతున్నారన్నారు. భవిష్యత్‌లో అకాడమీ నుంచి భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. అనంతరం కోచ్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ హాకీ కోచ్ బాబయ్య, కోచ్‌లు అనిల్‌కుమార్, చౌడేశ్వర్ ప్రసాద్ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఆండ్రూ ఎన్‌రిచ్

▲ నవ్య ఆలోచనలకు ప్రోత్సాహం..
▲ జిల్లాలో రెండు ఇంక్యుబేషన్ కేంద్రాలు సిద్ధం..
▲ స్టార్టప్‌ల తయారీ కేంద్రంగా మారనున్న జిల్లా..
▲ ఆసక్తి చూపుతున్న యువత..





నమూనాలతో విద్యార్థులు



ఓపెన్ ఎయిర్ థియేటర్

జేఎన్‌టీయూ ఐటీ ఇంక్యుబేషన్ టవర్

“అనంత.. నూతన ఆలోచనలకు కార్యరూపమిచ్చే వేదిక కాబోతోంది. ఏకంగా రెండు ఇంక్యుబేషన్ కేంద్రాలు జిల్లాకు రావడం గర్వకారణం. యువత జస్ట్ నూతన ఆలోచనలతో వస్తే చాలు.. అందుకు కావాల్సిన సదుపాయాలు కల్పించి, విజయ తీరందాకా నడిపించే బాధ్యత వీటిది. ఖర్చులు భరిస్తే.. ఉపకార వేతనాలిస్తూ.. స్టార్టప్‌ల కేంద్రంగా అనంత ప్రకాశించనుంది.”



కావాలి.. సృజనం..!



ఎస్కేయూలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

జేఎన్‌టీయూ...

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నీతిఅయోగ్ దేశవ్యాప్తంగా కళాశాల, విశ్వవిద్యాలయాల నుంచి 3658 దరఖాస్తులను స్వీకరించి, 13 అటల్ ఇంక్యుబేషన్ కేంద్రాలను మంజూరు చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మాతరమే ఎంపికైంది. అలాగే ఐదు జిల్లాల్లో విస్తరించిన సాంకేతిక విశ్వవిద్యాలయం జేఎన్‌టీయూ నవ, యువ ఆలోచనలకు కేంద్ర బిందువు కాబోతుంది. కొత్త ఆలోచనలు అమలు చేసి, అనుభవం వచ్చేలా శిక్షణ ఇచ్చే ఐటీ ఇంక్యుబేషన్ కేంద్రం జేఎన్‌టీయూలో సిద్ధంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు 'మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్'లో భాగంగా ఇంక్యుబేషన్ కేంద్రాలు, స్టార్టప్‌లకు సముద్రంలో పడిలేచే కెరటాలే యువతకు స్ఫూర్తి మంత్రం. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. యువత అత్యున్నత శిఖరాలకు చేరేలా రాష్ట్ర ప్రభుత్వం ఇంక్యుబేషన్ కేంద్రాలు, స్టార్టప్‌లు ఏర్పాటు చేస్తోంది. ఆవిష్కరణలు చేసే వారిని ప్రోత్సహిస్తోంది. రాష్ట్రంలో ఇప్పటికే వైజాగ్, తిరుపతిలో ఇంక్యుబేషన్ కేంద్రాలు ప్రారంభం కాగా... అనంతలో జేఎన్‌టీయూ సిద్ధంగా ఉంది. ఎస్కేయూ స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో వచ్చే నెలలో అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం ప్రారంభం కానుంది.

జేఎన్‌టీయూ పరిధిలో అనంతపురం, కర్నూలు, నెల్లూరు, కడప, చిత్తూరు జిల్లాల్లో మొత్తం 116 ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి. దాదాపు 2 లక్షల మంది చదువుతున్నారు.

ఆచరణ సులభం

యువతకు ఆలోచన ఉంటే ఆచరణ సులభతరం. విజ్ఞానవంతం చేసే దిశగా పాఠ్య ప్రణాళికలో సమూల మార్పులు చేశాం. గ్యాప్ ఇయర్ విధానం వల్ల ఇంజనీరింగ్ విద్యార్థులు ఇంక్యుబేషన్ కేంద్రంలో స్టార్టప్‌లు పెట్టుకోవచ్చు. జిల్లాలోని కళాశాలల్లో చదివే ప్రతి 100 మందిలో ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలి. ఇంక్యుబేషన్ కేంద్రంలో ఆలోచనలు ఉంచి, కార్యరూపం ఇవ్వడానికి ప్రభుత్వం అన్ని అవకాశాలూ కల్పిస్తోంది.



- ఆచార్య సుదర్శనరావు, డైరెక్టర్, జేఎన్‌టీయూ

నిపుణుల కమిటీకి తెలియజేయాలి..

అనంత జేఎన్‌టీయూ, ఎస్కేయూతోపాటు మరో 15 ఇంజనీరింగ్ కళాశాలల్లో 26 వేల మంది విద్యార్థులున్నారు. జిల్లాలో వైద్య, ఇతర ప్రొఫెషనల్, డిగ్రీ, పీజీ విద్యార్థులు 7 వేలదాకా ఉన్నారు. యువతకు వచ్చిన ఆలోచన ముందుగా సంబంధిత కమిటీకి తెలియజేయాల్సి ఉంటుంది. అది ఆచరణలో ఏ మేరకు సాధ్యమవుతుందన్న దానిని కమిటీ నిర్ణయిస్తుంది. కమిటీ ఎంపిక చేస్తే.. ఇంక్యుబేషన్ కేంద్రంలో అమలు చేసుకోవచ్చు. జిల్లాలో రెండు ఇంక్యుబేషన్ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయి. యువత సద్వినియోగం చేసుకోవాలి.

ఏయే అంశాల్లో..

టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్, ప్రొఫెషనల్ సర్వీసెస్, తయారీ, ఉత్పత్తి, బయోసైన్సెస్, లైఫ్ సైన్సెస్, కంప్యూటర్ హార్డ్‌వేర్, వైద్య పరికరాలు, ఈ-బిజినెస్, వైర్‌లెస్ టెక్నాలజీ, ఎనర్జీ అడ్వాన్స్ మెటీరియల్, మీడియా, నానో టెక్నాలజీ, నిర్మాణరంగం, ఫ్యాషన్ రంగం, టూరిజం అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అనంత కేంద్రంలో తొలుత టెక్నాలజీ, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌కు ప్రోత్సాహం ఇవ్వనున్నారు.

చదువుకు అడ్డంకి కాదు

ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరంలో వచ్చిన ఆలోచనను ద్వితీయ సంవత్సరం నుంచి అమలు చేసుకోవచ్చు. విద్యార్థి చదువుకు అడ్డంకిగా మారకుండా జేఎన్‌టీయూ పాఠ్యప్రణాళిక సిద్ధం చేసింది. అందుకే గ్యాప్ ఇయర్ విధానాన్ని అమలు చేస్తోంది. ప్రథమ సంవత్సరం పూర్తయిన తర్వాత ఏదైనా ఆలోచనతో ఇంక్యుబేషన్ కేంద్రానికి వెళ్తే... దానిని తయారు చేసి, ఆ తర్వాత మార్కెట్‌లోకి వెళ్లే వరకూ రెండేళ్లపాటు ఉండొచ్చు. ఆ తర్వాత మళ్లీ బీటెక్‌లోకి వెళ్లి పట్టా పొందొచ్చు. నాలుగేళ్ల డిగ్రీని పదేళ్ల లోపు పూర్తి చేసే వెసులుబాటు కల్పించింది.

ఆలోచనలే నడిపిస్తాయి..

యువత కేవలం ఆలోచనతో వస్తే దాన్ని ఉచితంగా తయారు చేసి ఇవ్వడమే ఇంక్యుబేషన్ కేంద్రం ఉద్దేశం. ఏదైనా వినూత్న ఆలోచన ఉంటే దానిని అమలు చేసుకోవడానికి ప్రభుత్వం ఈ కేంద్రం ద్వారా అవకాశం కల్పిస్తుంది. ప్రత్యేకమైన స్థలం కేటాయిస్తారు. హైస్పీడ్ నెట్ సౌకర్యం, ఫోన్, విద్యుత్, డేటా సెంటర్, నిర్వహణ సామగ్రి, ఐటీ అవసరాలు, వైఫై, ప్రింటర్, స్కానర్, కంప్యూటర్, సమావేశ గదులు, శిక్షకులు, మార్కెటింగ్ కోసం ప్రచారంలో ఇవన్నీ ఉచితంగా కల్పిస్తారు. ఉత్పత్తిని ఏ తరహాలో సిద్ధం చేసుకోవాలో వివరాలుంటాయి. వస్తువు మార్కెట్‌లో క్లిక్ అవుతుందా... లేదా.. అన్నది నిపుణులే అంచనా వేస్తారు. బ్యాంకర్లతో సైతం ప్రభుత్వ ప్రతినిధులే మాట్లాడతారు. ప్రతినెలా రూ.18 వేల నుంచి రూ.25 వేల వరకూ ఉపకార వేతనం అందజేస్తారు. తయారు చేయాలనే ఆలోచన యువతదే. అందుకు అవసరమైన లా మెటీరియల్ నిపుణుల సలహాలన్నీ ప్రభుత్వమే కల్పిస్తుంది.

రూ. 13 కోట్లతో ఐటీ ఇంక్యుబేషన్ టవర్..

జేఎన్‌టీయూలో 4.57 ఎకరాల విస్తీర్ణంలో రూ.13 కోట్లతో ఐటీ ఇంక్యుబేషన్ టవర్ నిర్మాణం పూర్తయింది. నూతన టెక్నాలజీకి అనుగుణంగా విశాలమైన పార్కు, ఓపెన్ ఎయిర్ థియేటర్, ఇంక్యుబేషన్ టవర్ రూపుదిద్దుకుంటున్నాయి. జేఎన్‌టీయూతో పాటు అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. ఆలోచన రాగానే ఆచరణలో పెట్టేందుకు ఇంక్యుబేషన్ టవర్‌లో అన్ని ఏర్పాట్లూ ఉంటాయి.

అటల్ ఇంక్యుబేషన్ సెంటర్..

నీతి ఆయోగ్.. ఎస్కేయూకు అటల్ ఇంక్యుబేషన్ కేంద్రాన్ని కేటాయించింది. దీంతో డిగ్రీ, పీజీ విద్యార్థులు.. తమ ఆలోచనలకు ఇక్కడ కార్యరూపం ఇవ్వొచ్చు. వర్సిటీలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ భవన్‌లో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇందుకోసం నీతిఆయోగ్ ఐదేళ్లపాటు ఏటా రూ.10 కోట్ల చొప్పున రూ.50 కోట్లు కేటాయించనుంది.



ఎస్కేయూ కేంద్రంగా ఆవిష్కరణలు

విశ్వప్రమాణాలతో వినూత్న ఆవిష్కరణలకు ఎస్కేయూ కేంద్రంగా మారబోతోంది. అనంతకు అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం మంజూరు కావడం రాష్ట్రానికే గర్వకారణం. విద్యార్థుల నూతన ఆలోచనలకు ఇక్కడ కార్యరూపం ఏర్పడనుంది. ఇందుకోసం నీతిఅయోగ్ ఏటా రూ.10 కోట్ల చొప్పున కేటాయించనుంది.

- ఆచార్య రాజగోపాల్, వీసీ, ఎస్కేయూ

● అన్నదాతకు సాంకేతిక పరిజ్ఞానం

రైతులకు సాంకేతిక పరిజ్ఞానం చేరవేయడంలో భాగంగా నూతన పరికరాలను అందించాల్సిన అవసరం ఉంది. మేము ప్రథమ సంవత్సరంలో ఉన్నపుడు ఐటీ ఇంక్యుబేషన్ టవర్‌ను ప్రారంభించారు. ఇప్పుడు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉంది. మేము రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారమే. ప్రతి నీటి బొట్టును సక్రమంగా వినియోగించుకునేలా కొత్త పరికరాలను రూపొందించాలనే ఆలోచనలో ఉన్నాం.

- శ్రావణి, మౌల్య, వాణి, విద్యార్థినులు, మూడో సంవత్సరం, జేఎన్‌టీయూ



నూతన నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

● ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రయోజనం

నూతన ఆలోచనలు కార్యరూపం దాల్చడానికి ఉపకరిస్తుంది. రోబోలను తయారు చేయాలనే ఆలోచన ఉంది. ఇది కార్యరూపం దాల్చడానికి ఐటీ ఇంక్యుబేషన్ టవర్ తోడ్పడుతుంది. ఇప్పటికే నమూనాలు రూపొందించాం. ఇందుకు లక్షల్లో ఖర్చవుతుంది. ప్రభుత్వమే కావాల్సిన సదుపాయాలు కల్పిస్తుండటంతో డబ్బు గురించి ఆలోచించనవసరం లేదు. దీనికి తోడు ప్రతినెలా రూ.18వేల నుంచి రూ. 25వేల వరకూ ఉపకార వేతనం అందజేస్తోంది.

- సుస్మితారోస్, ముబాషిరాభాను, బీటెక్, ఫైనలియర్

What is 'BHARAT 22' ?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?**
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. **Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?**
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. **Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).**
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. **Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).**
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. **Cash Management Bills will have the generic character of which of the following ?**
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. **The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?**
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. **It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?**
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. **Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?**
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. **Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?**
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. **Which categories come under 'priority sector' in banks?**
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. **What is 'BHARAT 22' ? Give details ?**
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. **What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?**
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. **During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?**
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. **Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?**
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. **Government had decided to open six new DRTs at which places ?**
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. **Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?**
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. **Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?**
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. **The term "all-inclusive interest" includes which of the following?**
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. **What is currency of South African?**
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. **Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?**
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. **At present in RBI, how many Dy. Governors are working?**
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. **Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?**
a) Textile mill owners
b) Weavers bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. **Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?**
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. **What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?**
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. **Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?**
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

26. **How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?**
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. **Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?**
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. **What is the current grading pattern of NAAC for accreditation?**
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. **As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?**
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. **Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?**
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. **1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?**
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) b	5) b	9) a	15) e	21) d	27) b
2) a	6) a	10) e	16) e	22) b	28) e
3) a	7) a	11) d	17) e	23) b	29) d
4) b	8) e	12) a	18) d	24) b	30) a
		13) a	19) c	25) e	31) b
		14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఏ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఏ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డీజిల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్ సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీద పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్ సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్ సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్ సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్ సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఎను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్ సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్ సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గ్యాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెన్స్ సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కిరోసిన్ సి) టర్పెంటైన్ డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్ సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్ సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్ సి) కాప్రోలక్టమ్ డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్
31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్ సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్ సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్ సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటీ వైరటిక్ బి) యాంటీ బయాటిక్ సి) యాంటీ కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటీఫ్రీజ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్ సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్ సి) డేకనాల్ డి) ఎథైల్ ఆల్కహాల్
38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. సిల్వర్ హాలైడ్‌లను ఫోటోగ్రాఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోగిస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్ సి) సైక్లో హెక్సేన్ డి) సైక్లోనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్ సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్ సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్ఫరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్ సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్ సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటీ డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్ సి) యాంటీ సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి
		16) ఎ	25) సి	34) ఎ	43) డి
1) ఎ	8) డి	17) సి	26) డి	35) సి	44) డి
2) బి	9) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
3) సి	10) బి	19) డి	28) సి	37) డి	46) ఎ
4) బి	11) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
5) ఎ	12) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
6) డి	13) సి	22) బి	31) బి	40) డి	49) సి
7) సి	14) బి	23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్‌ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్‌ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్‌.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబీబీఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబీఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com





ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు, ప్రజలకు అభివాదం చేస్తూ...

టీడీపీ పాలనలో ప్రజలకు రక్షణ, ఎన్నికలకు విలువ లేదు

అనంతపురం టౌన్: టీడీపీ పాలనలో ప్రజలకు రక్షణ, ఎన్నికలకు విలువ లేకుండా పోయాయని సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు పేర్కొన్నారు. నగరంలోని జీఆర్ ఫంక్షన్ హాల్‌లో సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఫంక్షన్ హాల్‌నుంచి క్లాక్‌టవర్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట బహిరంగసభ ఏర్పాటు చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో బీవీ రాఘవులు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ పాలన సరిగా లేదన్నారు. తాజాగా గుజరాత్‌లో జరిగిన ఎన్నికలే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజాసామ్యానికి విలువ ఉండాలంటే తొలుత ఎన్నికల్లో డబ్బు పెట్టి గెలిచే విధానం విడనాడాలన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు రూ.100కోట్లు ఖర్చు చేస్తే.. గెలిచాక రూ.200కోట్లు సంపాదించాలని చూస్తారని ఆరోపించారు. అలాంటివారు ప్రజలకు ఎలా సేవచేస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం అన్యాయాలు, అక్రమాలు చేస్తున్నవారే ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులవుతున్నారని, ఆ పద్ధతి పోవాలన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోదీ హిందూ - ముస్లింలు, దళితులు-అగ్రవర్ణాల మధ్య చిచ్చుపెడుతూ పాలన చేస్తున్నారని ఆరోపించారు. రక్షణదళాల పేరుతో హింసించేవారిని శిక్షించేలా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 70వేల ఎకరాల్లో వేరుశనగ వేస్తే ఇప్పటికే 50వేల ఎకరాల్లో పంట పూర్తిగా ఎండిపోయిందన్నారు. ఇక మిగిలిన 20వేల ఎకరాల్లోని పంటను రెయిన్‌గన్లతో కాపాడతామని జిల్లా పాలకులు, అధికారులు అంటున్నారని, ఆ పని క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపాలన్నారు. పంట నష్టపోయిన రైతును అన్ని విధాలా ఆదుకునేలా పార్లమెంటులో చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో మోదీ ప్రతి సంవత్సరం 2కోట్ల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆ ఆలోచన కూడా చేయడం లేదన్నారు. పైగా 70లక్షల మంది ఉద్యోగులను తొలగించి, ఆ కుటుంబాలను రోడ్డున పడేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా అదే తరహాలోనే నడుచుకుంటున్నారని, బాబు వస్తే జాబు వస్తుందని ఎన్నికల సమయంలో ఊదరగొట్టి.. ఇంతవరకు ఎవరికీ ఉద్యోగం ఇప్పించిన దాఖలాల్లేవన్నారు. ఉపాధి పనులను సైతం క్రమక్రమంగా నిర్వీర్యం చేస్తూ వస్తున్నారన్నారు. విమానరంగంలో విజయ్‌మాల్యా ఎలా దోచుకుపోయారో... అదేతరహాలో చేసేందుకే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరంచేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేసే విధానాన్ని ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. రూ.500, రూ.1000ల నోట్ల రద్దు సమయంలో నల్లధనాన్ని నిర్వీర్యం చేస్తున్నామని, ప్రజల జన్‌ధన్ ఖాతాల్లోకి ఆ డబ్బు జమ చేస్తామని చెప్పిన ప్రధాని మోదీ ఇప్పటివరకు ఎంతమంది ఖాతాల్లోకి డబ్బు జమచేశారో చెప్పాలని నిలదీశారు. ఇవన్నీ చాలవన్నట్లు జీఎస్‌టీ ప్రవేశపెట్టి ప్రజలను మరింత ఇబ్బందుల్లోకి నెట్టారన్నారు. జీఎస్టీ మూలంగా చిరువ్యాపారాలు, చిన్న పరిశ్రమలన్నీ దెబ్బతింటాయన్నారు. విదేశీ కంపెనీలను వృద్ధి చేసేందుకే జీఎస్టీ అమలు చేశారన్నారు. కేంద్రం నిర్ణయం మూలంగా బీడీ, చేనేత పరిశ్రమలన్నీ మూతపడే పరిస్థితి నెలకొందన్నారు.

జిల్లాలో కియ కార్ల ఫ్యాక్టరీకి భూములిచ్చినందుకు ఆ కంపెనీ ప్రభుత్వానికి ఏమిచ్చిందో..? అందులోని విషయాలను బయటపెడితే ఆ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రజల కోసమా... కాదా..? అనేది తేలుతుందన్నారు. ఆ ఫ్యాక్టరీలో ఎంతమంది స్థానికులకు ఉద్యోగాలిస్తారు..? భూములిచ్చినవారిలో ఎంతమందికి ఉద్యోగమిస్తారో... చెబితే ప్రజలు పూలమాలలు వేస్తారని, లేకపోతే వ్యతిరేకత తప్పదన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ... వరుసగా ఐదోసారి రాయలసీమ భయంకరమైన కరువుతో కొట్టుమిట్టాడుతోందన్నారు. విభజన హామీల్లో ఏ ఒక్కటీ ఇంతవరకూ అమలు చేయకుం డా తెలుగుదేశం ప్రభుత్వం దొంగనాటకాలాడుతోందన్నారు. ఇసుకను ఉచితంగా ఇస్తామని చెప్పి, లోలోపల అమ్ముకుని టీడీపీ నాయకులు దోపిడీకి పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. వామపక్ష నాయకులపై టీడీపీ నిర్బంధకాండ అమలుచేస్తోందన్నారు. లేపాక్షి హబ్ భూముల రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా, ఆ భూములను వారు అనుభవించనివ్వకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఆ భూములను రైతులకు తిరిగి ఇచ్చేవరకూ పోరాడతామని హెచ్చరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ... సొంతకాళ్లపై నిలబడాల్సిన జిల్లా రైతాంగం నేడు ఇతర రాష్ట్రాల్లో భిక్షగాళ్లుగా కాలం వెల్లదీస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గఫూర్, కేంద్ర పార్టీ కార్యదర్శివర్గసభ్యుడు శ్రీనివాసరావు, రాయలసీమ సబ్‌కమిటీ కన్వీనర్ ఓబులు, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు రమాదేవి, ఇంతియాజ్,నాయకులు నల్లప్ప, నాగేంద్రకుమార్, శ్రీనివాసులు, రామక్రిష్ణ, వెంకటేష్, సుబ్బారావు, క్రిష్ణయ్య, బాబూరావు, ఉమామహేశ్వరరావు, వలి తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా 13 ఇసుక రీచ్‌ల గుర్తింపు

అనంతపురం జిల్లాపరిషత్తు: గనులు, భూగర్భశాఖ అధికారులు జిల్లాలో కొత్తగా 13 ఇసుక రీచ్‌లను గుర్తించారు. ఇసుకను ఉచితం చేసినప్పటి నుంచి ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపారు. సుమారు 2లక్షల క్యూబిక్‌మీటర్లకు పైగా తవ్వేసినట్లు తెలిసింది. దీంతో పర్యావరణానికి ఇబ్బందులు కలగడంతో పాటు భూగర్భజలాలు మరింత అడుగంటే పరిస్థితి నెలకొంది. ఇసుకకు కొరత కూడా ఏర్పడింది. దీంతో జిల్లాలో కొత్త రీచ్‌ల కోసం అన్వేషించక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గనుల శాఖ అధికారులతో సమావేశమై కొత్త రీచ్‌ల కోసం వెతకాలని ఆదేశించారు. 10రోజులుగా అదే పనిలో నిమగ్నమైన అధికారులు జిల్లా వ్యాప్తంగా 13రీచ్‌లను గుర్తించారు. పాత వాటితో కలిపి మొత్తం 20రీచ్‌లు అందుబాటులోకి రానున్నాయి. కాగా, తాడిపత్రి పరిధిలో శింగనమల మండలం నిదనవాడ రీచ్-1, 2, తరిమెల గ్రామంలోని ఇసుక రీచ్‌లలో ఇసుక తవ్వకాలను నిలిపివేశారు. ప్రస్తుతం ఆ మూడింటిని కొత్త జాబితాలో చేర్చారు. జిల్లా కలెక్టర్ గనుల శాఖ, జలవనరులశాఖ అధికారులతో సమావేశమై ఇసుక రీచ్‌లపై నిర్ణయం తీసుకోనున్నారు. ఈ మేరకు నిర్ణయించిన ఇసుక రీచ్‌లకు పర్యావరణ అనుమతులు(ఈసీ)ఇచ్చి తవ్వకాలకు అనుమతించనున్నారు.

అనంతలో వర్షం





నగరంలో రాత్రి కురిసిన వర్ష దృశ్యాలు

అనంతపురం కలెక్టరేట్: నగరంలో గురువారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఆ సమయంలో నగరంలోని పలు కాలనీల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో ఆయా కాలనీల వాసులు అంధకారంలో ఉండిపోవాల్సి వచ్చింది. మరోవైపు కళ్యాణదుర్గంలో చిరుజల్లులు పడ్డాయి. జిల్లాలో బుధవారం పలు ప్రాంతాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షం పడింది. బొమ్మనహాళ్, విడపనకల్లులో 23.2, వజ్రకరూరు 11.6, నంబులపూలకుంట 16.2, తనకల్లు 49.1, నల్లచెరువు 26.4, గాండ్లపెంట 11.7,అమడగూరు 22.9, చిలమత్తూరు 21.0, లేపాక్షి 10.6, అగళి 21.4, రొళ్ల 10.7 మిమీ వర్షపాతం నమోదైంది. మరో 27 మండలాల్లో 10.మిమీ లోపు వర్షపాతం నమోదైంది. ఈనెల సాధారణ వర్షపాతం 88.7 మిమీలు కాగా ఇప్పటి వరకు 21.6 మిమీ వర్షపాతం నమోదైంది.

‘రక్త సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు’

అనంతపురం వైద్యం: రక్తదాన శిబిరాలు నిర్వహించి విరివిగా రక్తం సేకరించాలని జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ విభాగం అదనపు వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని సమావేశభవనంలో గురువారం జాతీయ ఎయిడ్స్ నియంత్రణ జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన.. ఆయా కేంద్రాలవారీగా హెచ్‌ఐవీ, ఎయిడ్స్ బాధితులు.. రక్త నిల్వలు తదితర విషయాలపై ఆరాతీశారు. కొన్ని కేంద్రాలకు సంబంధించి వివరాలు సక్రమంగా లేకపోవడంతో సంబంధిత సి బ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా పనిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్యోగులందరూ సామాజిక బాధ్యతతో రక్తదానం చేసి.. ప్రజలకు రక్తదాన ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువగా రక్తదాన శిబిరాలు నిర్వహించి అధికంగా రక్తం సేకరించాలన్నారు. అలాగే హెచ్‌ఐవీ, ఎయిడ్స్ బాధితులకు నిర్ణీత సమయంలో వైద్యసేవలం దించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శివకుమార్, సుబ్బరాయు డు, మనోరంజన్, వీరప్రసాద్, నిహారికతో పాటు వెంకటరత్నం, సూపర్‌వైజర్లు రమణ, నారాయణస్వామి, అహ్మద్, ఐసీటీసీ, ఏఆర్‌టీ, రక్తనిధి, సుఖవ్యాధి చికిత్స కేంద్రాలు, టీఐఎన్‌జీఓలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.


వరుణుడి కోసం అఖండ భజనలు

గుమ్మఘట్ట : వివిధ గ్రామాల్లో వరుణుడి కరుణ కోసం ప్రజలు ఆలయాల్లో అఖండ భజనలు చేస్తున్నారు. మూడు రోజులుగా నేత్రపల్లి, బీఎన్‌హళ్లి, దేవరెడ్డిపల్లి, ఎస్ హోసళ్లి, వైద్యం గుండ్లపల్లి, బేలోడు గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో రైతులు అఖండ భజనలు జరిపిస్తూ ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రాష్ట్రమంతటా విస్తారంగా వర్షాలు కురిసినప్పటికీ రాయదుర్గం ప్రాంతంలో వరుణుడు కరుణించకపోవడంతో పొలాల్లో వేసిన వేరుశనగ ఎండిపోతోందని అంటున్నారు. దేవుడు కరుణించకపోతే అన్నదాతలు అప్పుల ఊబిలో చిక్కుకుంటారని, వరుణుడి కరుణ కోసం భజనలు చేస్తున్నామన్నారు. వారం రోజుల్లోగా వరుణుడు కరుణించకపోతే మూడు వేల ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ నష్టపోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు.

లోకల్ గైడ్ (localguide)

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు గురువారం హైదరాబాద్‌లో ఉంటారు.



రాయదుర్గం : మధు : జయ జానకి నాయక
కేబీ ప్యాలెస్ : నేనే రాజు నేనే మంత్రి
ఎస్‌వీ సినిమాక్స్ : గౌతమ్‌నందా
కణేకల్లు - శ్రీ చిక్కణ్ణేశ్వర : జయ జానకి నాయక
ఉద్దేహాళ్ : తాజ్ : లై

సాంకేతికతతో చోరీల నివారణ



మొబైల్ యాప్‌పై వివరిస్తున్న ఎస్ఐ

రాయదుర్గంటౌన్ : సాంకేతికతతో చోరీల నివారణ సులభం కానున్నట్లు ఎస్ఐ మహానంది తెలిపారు. పురపాలక సంఘం కార్యాలయంలోని మున్సిపల్ కమిషనర్ చాంబర్‌లో గురువారం మున్సిపల్ అధికారులు, సిబ్బందికి ఆయన ఇళ్లలో చోరీల నియంత్రణకు ఏర్పాటు చేసిన లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా ఎలా రిక్వెస్ట్ పంపాలి, సీసీ కెమెరాల ఏర్పాటు, పర్యవేక్షణ, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. శాంతిభద్రతల పర్యవేక్షణ, చోరీల నివారణకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ సేవలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోతీ కృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా షాబాజ్ దివాన్‌వలీ ఉరుసు మహోత్సవం

బొమ్మనహాళ్ : మండలంలోని కళ్లహోళలో వెలసిన షాబాజ్ దివాన్‌వలీ ఉరుసు మహోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉరుసు కార్యక్రమానికి కర్ణాటక బళ్లారి ప్రాంతం నుంచి ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల నుంచి ముస్లింలు, భక్తులు దర్శించుకుని చదివింపుల చేయించారు. స్వామివారి దర్గా వద్ద నిర్వాహకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ పవిత్ర ఈరణ్ణగౌడ్, కుటుంబీకులు, గ్రామస్థులు స్వామివారి దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు.

జింక్ పంపిణీ

బొమ్మనహాళ్ : సింగేపల్లి గ్రామానికి చెందిన 74 మంది రైతులకు 2.2 టన్నుల జింక్‌ను పంపిణీ చేసినట్లు ఏవో అహ్మద్ బాషా తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో ఏఈవో వెంకటనారాయణ, ఎంపీఈవోలు ఇలియాజ్, అవినాష్, అనిల్, ధనుశ్రీ, నాగరత్న, రైతులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

రాయదుర్గంరూరల్ : పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఒక ట్రాక్టర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం ఒక వైపుకు పూర్తిగా ఒరిగిపోయింది. దీంతో అటు బైపాస్ రోడ్డుపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రతినిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారి వైపు విద్యుత్ స్తంభం పూర్తిగా ఒరిగిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానికులు విషయాన్ని గమనించి స్తంభం ఒకే వైపునకు ఒరిగి ఉండటంతో రాళ్లను అడ్డుపెట్టారు. విద్యుత్ శాఖాధికారులు స్పందించి నూతన స్తంభం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



బైపాస్ రోడ్డు వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

డ్రైనేజీ నిర్మాణ పనులు వేగవంతం చేయండి



కాలువను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

రాయదుర్గంటౌన్ : పట్టణంలోని దాసప్ప రోడ్డు నుంచి బీసీ హాస్టల్ వరకు డ్రైనేజీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని దాసప్ప రోడ్డు వద్ద డ్రైనేజీ పనులను ఆమె పరిశీలించారు. 13వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా డ్రైనేజీ నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరైనట్లు కమిషనర్ మోతీ కృష్ణ తెలిపారు. కాలువ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు నాణ్యతగా ఉండేలా చూడాలని కాంట్రాక్టర్లకు సూచించారు. డ్రైనేజీ కాలువ అస్తవ్యస్తంగా ఉండటంతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పనులు చేయడంలో కాంట్రాక్టర్లకు ఇబ్బందులుంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఆర్థిక సంఘం నిధులు వెనక్కువెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ కడ్డిపూడి మహబూబ్ బాషా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహాలు ప్రారంభం

రాయదుర్గంరూరల్ : వడ్రవన్నూరు గ్రామంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద నిర్మించుకున్న గృహాలను గురువారం సర్పంచ్ పద్మావతి ప్రారంభించారు. ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద 2015-16 ఆర్థిక సంవత్సరంలో పది ఇళ్లు మంజూరు కాగా 2017-18 సంవత్సరంలో 30 మంజూరైనట్లు తెలిపారు. ఒకొక్క ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిలో కొన్ని ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని, నిర్మాణం పూర్తయిన వాటిని ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గంగమ్మ, టీడీపీ నాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

హౌసింగ్ పథకానికి అర్హులను గుర్తించాలి

కణేకల్లు : పక్కా ఇళ్లులేని అర్హులైన వారందరికీ గృహాలు మంజూరు చేసేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తహసీల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో రెహానాబేగమ్, ఎంఈవో బసవరాజుగౌడ్ పేర్కొన్నారు. హౌసింగ్ లబ్ధిదారులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా వీరు మాల్యం, కణేకల్లు, ఉడేగోళం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రజాసాధికారిక సర్వేలో భాగంగా ఇళ్లులేని పేదల జాబితా తమ వద్ద సిద్ధంగా ఉందని, గ్రామ సభల ద్వారా వారు పక్కా గృహాలకు అర్హులా కాదా అనే విషయాన్ని విచారిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వీఆర్వో రవిశంకర్, రాధమ్మ, ఆయా గ్రామ సర్పంచ్‌లు శోభ, శివశంకర్, ఎంపీటీసీ జ్యోతి, లావణ్య పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్

బొమ్మనహాళ్‌లో : అర్హులైన ప్రతి పేదవాడికి ఎన్టీఆర్ ఇళ్ల కేటాయింపు ఉంటుందని అర్హులను గుర్తించేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శివయ్య, ఎంపీడీవో గంగన్న, ఎంఈవో భీమప్ప పేర్కొన్నారు. గురువారం ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, లింగదహాళ్‌లో ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారుల కోసం గ్రామసభలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామాలలోని ప్రతి పేదవాడికి ఎన్టీఆర్ ఇళ్లు మంజూరవుతుందని, ప్రజాసాధికారిక సర్వే ప్రకారం ప్రతిపాదించిన జాబితాతో పాటు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులలో అర్హులైన వారిని గుర్తించేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సునీత, శ్రీమతిరామదాసు, మారుతీ ప్రసాద్, ఎంపీటీసీ రామారావు, జన్మభూమి కమిటీ సభ్యులు బాబు, కార్యదర్శులు ప్రదీప్‌కుమార్, శివయ్య, మహేష్, వీఆర్వోలు సూర్యనారాయణ, వంశీ, బాలాజీ నాయక్, గ్రామస్థులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోండి

రాయదుర్గంరూరల్ : రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ నాగరాజు సూచించారు. గురువారం మండలంలోని గ్రామదట్ల గ్రామంలో సర్పంచ్ తిమ్మక్క ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు భూసమస్యలతో వస్తే వీఆర్వోలు అప్పటికప్పుడే పరిష్కారించాలన్నారు. భూసమస్యల వల్ల రైతులు కార్యాలయం చుట్టూ తిరగడంతో విసుగెత్తిపోతే అధికారులపై నమ్మకం కోల్పోతారన్నారు. కార్యక్రమంలో తొమ్మిది అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. పాసు పుస్తకం మంజూరుకు నాలుగు, అడంగల్ కరెక్షన్ కోసం ఐదు దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో వీ ఆర్వో, గ్రామస్థులు నాగరాజు, భీమసేనరావు, రైతులు పాల్గొన్నారు.

కణేకల్లులో : రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా గురువారం కణేకల్లులో నిర్వహించిన గ్రామసభలో గ్రామస్థుల నుంచి ఏడు అర్జీలు స్వీకరించినట్లు తహసీల్దార్ శ్రీవాణి తెలిపారు. నూతన పాస్‌పుస్తకాల కోసం ఐదు, అడంగల్‌లో సవరణల కోసం రెండు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ పోతన్న, వీఆర్వో రవి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

16న సబ్సిడీ రుణాలపై ఇంటర్వ్యూలు

గుమ్మఘట్ట : మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల కింద సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 16వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మునెయ్య తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరూ తప్పనిసరిగా సంబంధిత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన కోరారు. గుమ్మఘట్ట ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రాయదుర్గం, భూపసముద్రం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ అధికారులు ఇంటర్వ్యూలకు హాజరవుతారన్నారు.

పదినిమిషాల్లో ఈ పట్టాదారు పాస్ పుస్తకం



ఈ పట్టాదారు పాసు పుస్తకం అందిస్తున్న మీసేవ నిర్వాహకుడు

గుమ్మఘట్ట : మీ సేవ కేంద్రాల్లో రైతులకు అవసరమైన ఈ పట్టాదారు పాస్ పుస్తకాన్ని ఇకపై పది నిమిషాల్లోనే పొందవచ్చని నిర్వాహకుడు నాగేంద్ర పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రూ.25 చెల్లిస్తే రైతు ఆధార్ కార్డు నెంబర్‌తో మీ సేవా కేంద్రాల్లో ఈ పాస్ పుస్తకం, టైటిల్‌డీడ్ పొందవచ్చన్నారు. ఇకపై రైతులు బ్యాంకుల్లో రుణాలు పొందేందుకు ప్రభుత్వం అందించే సబ్సిడీ ఎరువులు, రుణాల కోసం తమ వద్ద ఉన్న పట్టాదారు పుస్తకాలను తీసుకెళ్లి అజాగ్రత్తగా పోగొట్టుకునే అవకాశాలు లేకుండా ఆధార్ నెంబర్‌తో అప్పటికప్పుడే పుస్తకం పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్



కళాశాలను బంద్ చేయిస్తున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు

కణేకల్లు : విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం విద్యాసంస్థలను బంద్ చేయించారు. నాయకులు ఉదయం నుంచి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేటు పాఠశాలల వద్దకు వెళ్లి బంద్ చేయించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్‌లో : పట్టణంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యా సంస్థలను మూయించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరుతూ రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు గురువారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటుతో పాటు కనీస సౌకర్యాలు కల్పించాలని, హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.

గోనబావిలో ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

గుమ్మఘట్ట : చిన్నారులకు తట్టు, రూబెల్లా వ్యాధులు రాకుండా మీజిల్స్ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని వైద్యాధికారి రమేష్ సూచించారు. గురువారం గోనబావి ప్రాథమికోన్నత పాఠశాలలో చిన్నారులకు, విద్యార్థులకు వ్యాక్సిన్‌ను వేయించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సాయి ప్రతాప్, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీనరసమ్మ, ఆరోగ్య కార్యకర్తలు మంజుళ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



విద్యార్థికి వ్యాక్సిన్ వేస్తునన వైద్య సిబ్బంది

జేఎన్‌టీయూ పరిధిలో పలు
పరీక్షల ఫలితాల విడుదల

జేఎన్‌టీయూ: అనంతపురం జేఎన్‌టీయూ పరిధిలో గత మే, జూన్ నెలల్లో నిర్వహించిన బీటెక్ రెండవ సంవతవ్సరం రెండవ సెమిస్టర్(ఆర్13), నాలుగవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్(ఆర్13)సప్లిమెంటరీ, బీఫార్మసీ రెండవ, మూడవ సంవత్సరాల ఒకటవ సెమిస్టర్ సప్లిమెంటరీ, ఫార్మాడీ ఐదవ సంవత్సరం రెగ్యులర్, సప్లిమెంటరీ, రెండవ సంవత్సరం రెగ్యులర్, నాలుగవ సంవత్సరం సప్లిమెంటరీ, ఎమ్మెస్సీ ఒకటవ సెమిస్టర్, రెండవ సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల చేసినట్లు పరీక్షల విభాగాధిపతి ఆచార్య శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ తమ మార్కుల వివరాల కోసం కళాశాల ప్రిన్సిపాళ్ల ద్వారా తెలుసుకోవచ్చునని ఆయన తెలిపారు.

మూడు రోజుల పాటు
సదరం క్యాంపు బంద్

బాధిత వికలాంగులు సహకరించాలి

డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు

అనంతపురం వైద్యం: రెండవ శనివారం సెలవు దినం కావడంతో స్థానిక ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో రాబోయే శనివారం నిర్వహించే సదరం క్యాంపు బంద్ చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అలాగే సోమవారం శ్రీకృష్టాష్టమి, మంగళవారం ఆగస్టు-15 స్వాతంత్ర్య దినోత్సవం కారణంగా ఆయా రోజుల్లో ఆస్పత్రిలో నిర్వహించే సదరం క్యాంపులు బంద్ చేసినట్లు తెలియజేశారు. కాబట్టి వికలాంగులందరూ ఈ విషయాన్ని గమినించి సెలవు దినాల్లో సదరం క్యాంపునకు హాజరుకాకుండా సహకరించాలన్నారు. సెలవుల తరువాత జరిగే సదరం క్యాంపునకు హాజరుకావాలని ఆయన తెలియజేశారు.

నేడు, రేపు పీజీ
చివరి విడత కౌన్సెలింగ్

ఎస్కేయూ: స్కూసెట్-2017లో భాగంగా పీజీ చివరి విడత కౌన్సెలింగ్ శుక్ర, శనివారాల్లో నిర్వహించనున్నట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ఏవీ రమణ తెలిపారు. శుక్రవారం సైన్స్ సబ్జెక్టులకు, శనివారం ఆర్ట్స్ విభాగాలకు కౌన్సెలింగ్ ఉంటుందన్నా రు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా సంబంధిత ధృవపత్రాలతో హాజరుకావాలన్నారు. మొదటి, రెండవ విడత కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు ఈ చివరి కౌన్సెలింగ్‌కు హాజరుకానవసరం లేదన్నారు. అనుబంధ కళాశాలల్లో మిగిలిన సీట్లలో ప్రవేశానికి ఆయా కళాశాలల యాజమాన్యాలతో సంప్రదించి ఆ గస్టు 25వ తేదీలోగా ప్రవేశాలు పొందవచ్చునన్నారు.

సినిమా గైడ్
అనంతపురం

గంగ	: లై
గౌరి	: ఫీదా
గాయత్రి	: నేనే రాజు నేనే మంత్రి
గౌతమి	: గౌతమ్‌నంద
త్రివేణి	: జయ జానకి నాయక
తరంగిణి	: నక్షేత్రం
తేజస్వీణి	: టాయ్‌లెట్
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: లై
స్వప్న	: టక్కర్ ఫంచ్
శ్రీవెంకటేశ్వర	: జయ జానకి నాయక
నీలిమా	: బాహుబలి-2

ఇసుకాసురుల అక్రమాలకు ఇక చెక్

రవాణా చార్జీలపై కటీఫ్

ట్రాక్టర్‌కు రూ.2 వేలు.. టిప్పర్‌కు రూ.4 వేలు

ధరలు నిర్ణయించిన ప్రభుత్వం

ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: ఇసుకాసురుల అక్రమాలకు ఇక చెక్ పడనుంది. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. దీనిద్వారా వారు లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించి కొందరు జేబులు నింపుకుంటూండగా.. మరికొందరు రవాణాచార్జీల ముసుగులో పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలను దోపిడీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారి అక్రమాలకు ప్రభుత్వం చెక్‌పెట్టింది. రవాణా చార్జీలు నిర్ణయించింది. 55 కిలోమీటర్ల లోపు దూరానికి 3 క్యూబిక్ మీటర్ల ఇసుకను ట్రాక్టర్ ద్వారా కొనుగోలుదారుడికి చేరవేస్తే రూ.2వేలు, అలాగే టిప్పర్‌తో ఆరు క్యూబిక్ మీటర్ల ఇసుకను చేరవేస్తా రూ.4వేలు చెల్లించేలా ధరలు నిర్ణయించింది. అలాగే అంతకు పైగా దూరానికి ప్రతి కిలోమీటర్‌కు ట్రాక్టర్‌కు రూ.36లు, టిప్పర్‌కు రూ.76లు చొప్పున అదనంగా వసూలు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వం నుంచి గనులు, భూగర్భ శాఖ, రెవెన్యూ అధికారులకు ఆదేశాలందాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకే ఇసుక రవాణా చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆ శాఖాధికారులు హెచ్చరిస్తున్నారు. కాగా, ఈ ఉత్తర్వుల నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడేనా అనే సందేహం కలుగుతోంది. ఇదివరకు ఇసుక అక్రమ రవాణా విషయంలో అటు రాజకీయనాయకులు, ఇటు అధికారులు దొందూ దొందే అన్నట్లు వ్యవహరించాచేవారనే విమర్శలుండేవి. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్న చందంగా ఇసుక వ్యాపారంలో రెండు వర్గాలూ దోపిడీకి పాల్పడేవనే ఆరోపణలు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యం లో ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు ఇసుక రవాణా అమలు చేసి పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలపై అదనపు భారం తగ్గించాల్సిన అవసరం అధికారులపై ఉంది.

అధిక మొత్తం వసూలు చేస్తే చర్యలు: రాజబాబు, గనుల శాఖ ఇన్‌చార్జి ఏడీ

ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు ఇసుక రవాణా చేయాలి. ఎవరైనా ప్రభు త్వ ధరలు కాదని.. అధిక మొత్తం వసూలు చేసినట్లు ఫిర్యాదు అందితే కఠిన చర్యలు తీసుకుంటాం. సంబంధిత తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎస్‌ఐలకు బాధితులు ఫిర్యాదు చేయవచ్చు. ముఖ్యంగా గనుల శాఖ నిఘా విభా గం 9100688844నెంబర్‌కు ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందిస్తాం.

ఆర్ట్స్ కళాశాల ద్వితీయ డిగ్రీ, పీజీ పరీక్ష ఫలితాల విడుదల



ఫలితాలు విడుదల చేస్తున్న ఎస్కేయూ వీసీ రాజగోపాల్

అనంతపురం సప్తగిరిసర్కిల్: ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల(స్వయం ప్రతిపత్తి) ద్వి తీయ డిగ్రీ, పీజీ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. కళాశాల ప్రిన్సిపాల్ చాంబర్‌లో ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ రాజగోపాల్ గురువారం ఫలితాలు విడుదల చేశారు. ద్వితీయ సెమిస్టర్ డిగ్రీ బీఏలో 29 శాతం బీఎస్సీలో 47 శాతం, బీకాంలో 57 శాతం, పీజీ ఎంఏలో 92 శాతం, ఎంఎస్సీలో 76 శాతం, ఎంకాంలో 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో పరీక్షల నిర్వహణ, మూల్యాంకనానికి సంబంధించి వీసీ రాజగోపాల్ పలు సూచనలు చేశారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ మిషన్లను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఇదే సందర్భంలో తాను కూడా కళాశాల పూర్వ విద్యార్థినని వారికి చెబుతూ.. గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి, వైస్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, అకడమిక్ కో-ఆర్డినేటర్ శివచంద్ర, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రవికుమార్, అసిస్టెంట్ కంట్రోలర్స్ లక్ష్మీకాంత్, శ్రీదేవి, శ్రీనివాసులు, మాజీ కంట్రోలర్ జానకీరాం, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఖాళీలు వెంటనే భర్తీ చేయాలి

హాస్టళ్లు, పాఠశాలల మూసివేత

నిర్ణయం ఉపసంహరించుకోవాలి

ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల డిమాండ్

అనంతపురం సెంట్రల్: రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమయింది. జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ విద్యార్థి సంఘాల నాయకులు ర్యాలీలు నిర్వహించి విద్యాసంస్థలు మూత వేయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నరేష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు, జాన్సన్, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి నూర్ మహ్మద్, జిల్లా అధ్యక్షకార్యదర్శులు సూర్య చంద్ర, రమేష్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల మూసివేత నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. జీఓ నెంబర్ 14ను రద్దు చేసి మాతృభాషలోనే విద్యను బోధించేలా చూడాలన్నారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే ప్రయత్నం సరికాదన్నారు. విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికీ ఉపకార వేతనం, భోధన ఫీజు అందించాలని డిమాం డ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేలా సమగ్ర చట్టం చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. వరుస కరువు పరిస్థితుల దృష్ట్యా జిల్లాలోని విద్యార్థులకు అన్ని రకాల ఫీజులూ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చే సే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్పిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

జంతర్‌మంతర్

1. శఆయం ▶ ....
2. రుబవ్వు ▶ ....
3. రువ్రుత ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. HROE ▶ ....
3. SWET ▶ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

```
L Y N Y L G H R T V Z
J U U K Q N Q T I P Z
C W V O W I H D N J K
K A O P A Y H J K H Z
X W P D Q L N U E Y O
W A W T A F J Y R V L
C U D K A H R T B N M
J D M O J I S Q E R D
S T E M A G N V L M D
H V W P V X R H L T W
M A G I C R T U O X M
A Q N K L D D U M O Q
O U N A P R E T E P K
V N N E O B K C M P G
L D A M H O X F E T E
```

చుక్కలు కలపండి



జవాబులు

1. BLOW 2. HERO 3. WEST

ప్రభుత్వ పథకాల రుణాలు వెంటనే మంజూరు చేయండి

బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ వీరపాండ్యన్ ఆదేశం





డ్వామాహాల్‌లో బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్, హాజరైన బ్యాంకర్లు, అధికారులు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన రుణాలు వెంటనే మంజూరు చేయాలని జిల్లాకలెక్టర్ వీరపాండ్యన్ బ్యాంకర్లను ఆదేశించారు. ఈ మేరకు గురువారం డ్వామా సమావేశపు హాల్‌లో బ్యాంకర్లతో సమావేశమయ్యారు. ప్రభుత్వ పథకాలు, కార్పొరేషన్లు, కౌలు రైతులు, విద్య, తదితర రుణాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా బ్యాంకర్లకు పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా మొత్తాల పంపిణీ సక్రమంగా చేపట్టడంలో బ్యాంకర్ల పనితీరుపై ముందుగా ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ అభినందించారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు, వరుస కరువుల దృష్ట్యా వ్యవసాయం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ క్రమంలో ఆదాయం లేక రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 50శాతం విస్తీర్ణంలో మాత్రమే పంటలు వేశారన్నారు. కరువు పరిస్థితుల దృష్ట్యా పంట రుణాలు అందించడంలో ఆర్బీఐ ప్రత్యేక దృష్టి సారించి రుణాల మంజూరుకు బ్యాంకర్లకు ఆదేశాలివ్వాలన్నారు. ఇదే సందర్భంలో బ్యాంకర్లకు ఆయన ఓ సూచన చేశారు. జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఆర్బీఐ అనుమతి ఇస్తోందా? లేదా? అనే విషయాన్ని తెలియజేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉం దన్నారు. ఆ సమాచారం అందించడం మూలంగా ఆర్బీఐ నిర్ణయాలను ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు అధిక లబ్ధి కల్పించేందుకు చర్యలు తీసుకునే వీలుంటుందనే విషయాన్ని గుర్తుచేశారు. ఉపాధి కూలీల ఖాతాలను ఆధార్‌తో త్వరితగతిన అనుసంధానం చేయాలన్నారు. ఇందులో జాప్యం చేయ డం సమంజసం కాదన్నారు. జిల్లా వ్యాప్తంగా 6,50,522 మంది ఉపాధి కూలీలకు గాను ఇప్పటివరకు 4,91,501 మందికి మాత్రమే ఆధార్ లింకప్ అయిందన్నారు. 1,24,483 ఖాతాలు మనుగడలో లేవని, 34,538 ఖాతాలు ఎంపీసీఐ డేటా తో సరిపోలేదన్నారు. ఆ విధంగా సరిపోని ఖాతాల స్థానంలో నూతన ఖాతాలు ప్రారంభించాలన్నారు. అన్ని ఖాతాలు ఆధార్‌తో లింకప్ చేసి వందశాతం ఉపాధి కూలీల ఖాతాలు మనుగడలోకి తేవాలన్నారు. తద్వారా శాఖాపరంగా అందించే నగదు వారి ఖాతాలకు జమయ్యేవీలుంటుందన్నారు. ఉపాధి కూలీల ఖాతాల్లో జమయ్యే నగదును రుణాల కింద జమ చేసుకోవద్దని బ్యాంకర్లను ఆయన ఆదేశించారు. జిల్లాలో 6,066మంది కౌలురైతులకు రుణఅర్హత కార్డులు మంజూరు చేశామన్నారు. వారందరికీ పంట రుణాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 69 మందికి మాత్రమే మంజూరు చేయడం బ్యాంకర్ల నిర్లక్ష్యానికి నిదర్శనం కాదా అని అన్నారు. బ్యాంకర్లకు ఉన్నతస్థాయి అధికారుల నుంచి కేవలం సూచనలు జారీ చేస్తే సరిపోదని క్షేత్రస్థాయిలో బ్యాంకర్లు మంజూరు చేస్తున్న రుణాలపై సమీక్ష చేయాలన్నారు. బజాజ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా 1.60కోట్లు జూలైలో బ్యాంకులకు విడుదల చేశారన్నారు. అయితే ఎస్‌బీఐ, కెనరా బ్యాంకులు రైతుల ఖాతాల్లో జమ చేయకుండా వారి వద్దే ఉంచుకున్నారన్నారు. బజాజ్ ఇన్సూరెన్స్ ఆ మొత్తాన్ని అనంతపురానికి బదులుగా కర్నూలు జిల్లాకు పంపారని, ఇదే విషయాన్ని ఇన్సూరెన్స్ కంపెనీతో మాట్లాడి తిరిగి జిల్లాకు తెప్పించామని బ్యాంకర్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తం ట్రెజరీల నుంచి బ్యాంకర్లకు పంపిన వివరాలు, బ్యాంకర్ల నుంచి రైతుల ఖాతాల్లోకి జమ చేసిన వివరాలను అందించాలన్నారు. వీటిపై వ్యతిరేక వార్తాకథనాలు వస్తున్న విషయాన్ని బ్యాంకర్లు గమనించాలన్నారు. జూన్ నుంచి ఆగస్టులో విద్యారుణాలను ఆశించినంత మేర బ్యాంకర్లు మంజూరు చేయలేకపోయారన్నారు. ఈ నేపథ్యంలో అన్ని మండలాల్లో ప్రత్యేక విద్యారుణాల మేళాలు నిర్వహించాలని ఆదేశించారు. రుణాలు మంజూరు కాకపోతే కమాండ్ కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చని ఆ వర్గాలకు సూచించారు. డీఆర్‌డీఏ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మినీబస్సులు ఏర్పాటు చేయనున్నామన్నారు. షీ ఆటోల తరహాలోనే షీ బస్సులను నడుపుతామన్నారు. పామిడిలో నీరు-ప్రగతి ఐకాన్ సమీపంలో రెండెకరాల స్థలంలో హైవే రెస్టారెంట్‌ను ప్రారంభించనున్నామన్నారు. ఎస్‌హెచ్‌జీ గ్రూపు ద్వారా ఈ కార్యక్రమం చేపడతామన్నారు. బ్యాంకర్లందరూ ఎఫ్ఎల్‌సీలను ఏర్పాటు చేసేలా తీర్మానం చేయాలన్నారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ నుంచి ప్రభుత్వం గుర్తించిన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం లేదన్నారు. ఆ బ్యాంకులో డిపాజిట్లను వెంటనే వెనక్కు తీసుకొని ఇతర బ్యాంకులకు మళ్లించాలని ఆయన పలుశాఖల అధికారులను ఆదేశించారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా గత ఏడాది గుర్తించిన లబ్ధిదారులకు ఆగస్టు 31లోపు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి బ్యాంకింగ్ కరెస్పాండెంట్లను నియమించాలన్నారు. లీడ్‌బ్యాంక్ మేనేజర్ జయశంకర్ ఈనెలాఖరులో పదవీవిరమణ పొందనున్న నేపథ్యంలో కలెక్టర్ వీరపాండ్యన్ ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ వెంకటేష్, జాయింట్ కలెక్టర్ రమామణి, సిండికేట్ బ్యాంక్ డీజీఎం కుమారయ, ఆర్‌బీఐ మేనేజర్ అనిల్‌కుమార్, నాబార్డు జీఎం రవీంద్ర, ఎస్‌బీఐ రీజియన్ ఆర్ఎంలు శివకుమార్, మనోజ్‌కుమార్, ఏపీజీబీ ఆర్ఎంలు జయసింహారెడ్డి, రంగన్న, ఆంధ్రా బ్యాంకు ఏజీఎం తిరుపతయ్యరెడ్డితో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.





పరిటాల శ్రీరామ్ నిశ్చితార్థ వేడుకకు హాజరైన మంత్రులు, జిల్లా నాయకులు బీకే పార్థసారథి, పయ్యావుల కేశవ్, నందమూరి బాలకృష్ణ





మంత్రి కాలవ శ్రీనివాసులు.. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు



హాజరైన సినీ హీరో నారారోహిత్



శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి పీతల సుజాత

అంగరంగ వైభవంగా

శ్రీరామ్ నిశ్చితార్థం

అనంతపురం అర్బన్: స్త్రీ, శిశుసంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత తనయుడు పరిటాల శ్రీరామ్ నిశ్చితార్థం అంగరంగవైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ సమీపంలో గల ఎన్ కన్వెన్షన్ హాల్‌లో గురువారం ఈ కార్యక్రమం నిర్వహించారు. నార్పల మండలం బొందలవాడకు చెందిన ఆలం వెంకటరమణ కుమార్తె జ్ఞానతో జరిగిన ఈ నిశ్చితార్థ వేడుకకు రాజకీయ, సినీ, పారిశ్రామిక ప్రముఖులతో పాటు పెద్ద ఎత్తున తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ టీడీపీ నేతలు, కార్యకర్తలు, పరిటాల అభిమానులు, అధికారులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభాధిపతి కోడెల శివప్రసాద్, సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, మంత్రులు దేవినేని ఉమామహేశ్వరావు, కాలవ శ్రీనివాసులు, అయ్యన్న పాత్రుడు, కామినేని శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, బీకే పార్థసారథి, యామినీబాల, పల్లె రఘునాథరెడ్డి, ఈరన్న, ఎమ్మెల్సీలు పయ్యావుల కేశవ్, శమంతకమణి, జడ్పీ ఛైర్మన్ చమన్‌సాబ్, సినీ హీరోలు మంచు విష్ణు, సునీల్, తారకరత్న, నారా రోహిత్‌తో పాటు మంచు లక్ష్మి, గంధమనేని దినేష్, పలువురు సినీ నటులు, నిర్మాతలు, దర్శకులు పాల్గొన్నారు. వేలాది ఆహూతుల సమక్షంలో శ్రీరామ్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన వారిని మంత్రి పరిటాల సునీత సాదరంగా ఆహ్వానించారు.

రైతు సోదరులకు శ్రీ ABT పైప్స్ వారి విజ్ఞప్తి

రైతు సోదరులారా ! మా కంపెనీ ప్రతినిధులకుగాని, డీలర్లకు గాని డ్రిప్ కొరకు ఎటువంటి నగదు లావాదేవీలు (డబ్బులు) ఇవ్వరాదు. అలా ఇచ్చిన నగదుకు కంపెనీ భాధ్యత వహించదు. డ్రిప్ కొరకు చెల్లించవలసిన మొత్తంను PD APMIP అను పేరున బ్యాంకులో DD తీయవలెను. నల్లమాడ డీలర్ భాస్కర్, కుందుర్పి డీలర్ విజయకుమార్‌ల డీలర్‌షిప్‌లను తొలగించడమైనది. రైతులు వారి నుండి జరుపు లావాదేవీలకు కంపెనీ భాధ్యత వహించదు.

శ్రీ ABT పైప్స్ & డ్రిప్ ఇరిగేషన్ సిస్టం

ఆఫీస్ : రుద్రంపేట బైపాస్, అనంతపురము

సెల్ : S.C.O 8099930347, D.C.O :8099926240

ఆంధ్రజ్యోతి
అనంతపురం
4
శుక్రవారం 11, ఆగస్టు 2017

విశ్వవిద్యాలయాల బంద్ ప్రశాంతం

ఎస్కేయూ: వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహించిన విద్యా సంస్థల బంద్ ఎస్కేయూ, జేఎన్‌టీయూలో ప్రశాంతంగా ముగిసింది. విద్యార్థి సంఘం నాయకులు గురువారం ఉదయం 10 గంటలకే ఎస్కేయూ, జేఎన్‌టీయూలు తరతులు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులను భర్తీ చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వీరు యాదవ్, ముస్తఫా, లెనిన్ బాబు, సుబ్బరాయు డు, శ్రీధర్, చైతన్య, పవన్, భరత్, శివ, శంకర్, నాగార్జున పాల్గొన్నారు.

నేటి నుంచి పీవీకేకేలో అంతర్జాతీయ యువజన దినోత్సవాలు

అనంతపురం సప్తగిరిసర్కిల్: స్థానిక రుద్రంపేటలోని పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నుంచి అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సంతోష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శాంతి స్థాపనలో యువత అనే నినాదంతో ఈ నెల 12న అంతర్జాతీయ యువజన దినోత్సవం నిర్వహిస్తామన్నారు. యువతకు 2కే రన్, యూత్ ర్యాలీ, శాంతి నిర్మాణం యువకుల పాత్ర అనే అంశంపై నిష్ణాతుల ఆధర్యంలో చర్చా కార్యక్రమం, విద్యార్థుల మధ్య పోస్టర్ డిజైనింగ్ పోటీలు, శాంతిస్థాపనలో నేటి యువత ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై చర్చ, వక్తృత్వపు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మూట్ కోర్టు నిర్వహణ విద్యార్థులకు ఉపయోగకరం

ఎస్కేయూ: లా విద్యార్థులకు చదువుతో పాటు మూట్ కోర్టు నిర్వహణా కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉంటాయని ఎస్కేయూ రెక్టార్ ఆచార్య లజపతిరాయ్ పేర్కొన్నారు. నగరంలోని విజయనగర్ లా కళాశాల విద్యార్థులకు గురువారం మూట్ కోర్టు నిర్వహణపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్కేయూ రెక్టార్ ఆచార్య లజపతిరాయ్ మాట్లాడుతూ రాజ్యాంగలో పొందుపరిచిన వివిధ హక్కుల పట్ల పౌరులకు అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల జడ్జిల నియామకంలో వస్తున్న వివిధ మార్పుల వివరాలు వివరించారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి కమలాకర్‌రెడ్డి, కాలేజీ వ్యవస్థాపక కార్యదర్శి రామిరెడ్డి, ప్రిన్సిపాల్ రాజేంద్రచారి, వైస్ ప్రిన్సిపాల్ మహేష్ పాల్గొన్నారు.

ఫర్నీచర్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

అనంతపురం వైద్యం : నగరంలోని సాయినగర్‌లో ఉన్న శ్రీ సాయిలక్ష్మీమల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో గత నెల 30న సుమారు 25 మంది వ్యక్తులు దాడి చేసి రూ.4.5 కోట్లు విలువ చేసే వైద్య పరికరాలు, సామగ్రిని ధ్వంసం చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దామోదర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను కొందరి దగ్గర రూ.5 లక్షలు అప్పు తీసుకున్నానని, ప్రస్తుతం రూ.50లక్షలు అయ్యిందంటూ ఆ వ్యక్తులు తమకు సంబంధించిన వ్యక్తులతో వచ్చి ఆస్పత్రిలో తాను లేనిసమయంలో దాడి చేసి పరికరాలు, సామగ్రి ధ్వంసం చేసి ఎత్తు కెళ్లారని వివరించారు.

అసత్యప్రచారంపై కేసు నమోదు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : బుక్కరాయసముద్రం మండలం ఏడావులపల్లిలో కల్తీ పాల తయారీపై ఓ చానల్‌లో కథనం ప్రసారమైన విషయం తెలిసిందే. అయితే అదే కథనానికి సంబంధించి వీడియోను మార్ఫింగ్ చేసి నగరంలోని టవర్‌క్లాక్ సమీపంలో షిర్డిసాయి స్వీట్స్ దుకాణానికి అనువదిస్తూ ఆ చానల్ లోగో మార్చి సామాజిక మాధ్యమంలో పెట్టారు. ఈ వీడియోను చూసిన సదరు స్వీట్స్ దుకాణం నిర్వాహకుడు భవానీరవికుమార్ త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ యజమాని ఫిర్యాదు మేరకు... లోక్‌నాథ్‌రెడ్డి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు త్రీటౌన్ సీఐ మురళీకృష్ణ తెలిపారు.

ఉచితంగా నేత్ర చికిత్సలు

అనంతపురం వైద్యం : నగరంలోని సాయినగర్‌లో ఉన్న అక్బర్ ఐ ఆస్పత్రిలో ఉచితంగా నేత్ర చికిత్సలు చేసి తగిన మందులను అందజేసినట్లు ఆ ఆస్పత్రి డాక్టర్ అక్బర్ సాహెబ్ పేర్కొన్నారు. ఈమేరకు గురువారం ఆ ఆస్పత్రిలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి తగిన మందులతో పాటు అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కళ్యాణదుర్గం, బుక్కరాయసముద్రం రోటరీపురంలలో నిర్వహించిన వైద్యశిబిరంలో అర్హులైన 10 మందికి ఎన్టీఆర్, ఈహెచ్ఎస్ కింద క్యాన్సర్ ఆపరేషన్లు చేశామన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు అల్తాఫ్ అక్బర్, భానుమూర్తి, స్మితదేవగిర్ తదితరులు పాల్గొన్నారు.

లాక్‌హౌస్ మానిటరింగ్‌సిస్టమ్‌పై అవగాహన

ఆంధ్రజ్యోతి, అనంతపురం : అనంతపురం నగర మూడో పట్టణ పోలీసులు లాక్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌పై గురువారం అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులోభాగంగా ద్వారా నగర్ వాసులకు లాక్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ పనితీరు, ఆ సిస్టమ్‌ను వినియోగించుకోవడం మూలంగా కలిగే ప్రయోజనాలను సీఐ మురళీ కృష్ణ వివరించారు.

జీఎస్టీని ఉపసంహరించుకోవాలి

వాణిజ్య పన్నులశాఖ కార్యాలయం ఎదుట ధర్నాలో సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్

అనంతపురం సెంట్రల్: ప్రజలను నిలువుదోపిడీ చేసేందుకే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ అమలు చేస్తోందని, వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ డిమాండ్ చేశారు. కలిసొచ్చే వారందరిని కలుపుకుని ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. గురువారం వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంఎదుట జీఎస్టీ అమలును నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ ఇప్పటికే వివిధ రకాల పన్నులతో నలిగిపోతున్న ప్రజలకు జీఎస్టీ ద్వారా అదనంగా మరో 25 శాతం ఆర్థిక భారం మోపుతున్నారన్నారు. వస్తువులు, తయారు చేసే పరిశ్రమలపై పన్ను విధించకుండా వినియోగదారులపై భారం మోపడం సరికాదన్నారు. నిత్యం ప్రజలు వినియోగించే మందులు, రైతు పరికరాలపై జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలన్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలపై తీవ్ర ప్రభావం చూపే పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లను జీఎస్టీ పరిధిలోకి తీసుకోకుండా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నారన్నారు. ఆందోళన ఉధృతం కావడంతో పోలీసులు సీపీఐ నాయకులను అరెస్టు చేసి తరలించారు. అనంతరం పూచికత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జాఫర్, మల్లికార్జున, కాటమయ్య, లింగమయ్య, అల్లీపీరా, ప్రసాద్, జమీర్, సంతోష్, నారాయణస్వామి, బంగారుబాషా, బాలయ్య, జయలక్ష్మి పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

కృష్ణాష్టమి వేడుకలకు చెక్కుల పంపిణీ

అనంతపురం టౌన్ : కృష్ణాష్టమి వేడుకల నిర్వహణ కోసం 14 మండలాలకు టీటీడీ ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా అధ్యక్షుడు శ్రీపాద వేణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేడుకల నిర్వహణకోసం తిరుమల తిరుపతి దేవస్థానం అనంతపురం జిల్లాకు రూ. 100100 విడుదల చేసిందన్నారు. ప్రతి మండలంలోనూ ఆదరణకు నోచుకోని ఆలయాన్ని ఎంపిక చేసి వేడుకలను నిర్వహించాలన్నారు. ఆలయ శుద్ధి కోసం రూ.400, నగర సంకీర్తనకు రూ.500, ఉట్టికొట్టేందుకు రూ.1000, గోపూజకు రూ.2000 చొప్పున ఆయా గ్రామాల నుంచి హాజరైన ఆలయ కమిటీలకు చెక్కులను అందజేశారు. ఈ 14 మండలాల్లోనూ 12న ఆలయ శుద్ధి, 13న నగర సంకీర్తన, 14న గోపూజ, ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు సోమనాథ్, ఆదినారాయణ, పండిట్ వేణు, బాబు, సుధామణి పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న దృశ్యం

గిరిజన విద్యార్థులపై వివక్ష తగదు

సంక్షేమ శాఖ కార్యాలయం ముందు జీవీఎస్ ధర్నా

అనంతపురం సెంట్రల్: గిరిజన విద్యార్థులపై వివక్ష తగదని గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సంక్షేమశాఖ కార్యాలయం ముందు గిరిజన విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జుననాయక్ మాట్లాడుతూ బీఏఎస్ (బెస్ట్ అవెలబుల్ స్కూల్) పథకం కింద జిల్లా కేంద్రంలోని ప్రముఖ ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో గిరిజన విద్యార్థులకు ప్రవేశం లేకుండా చేయడం తగదన్నారు. జాబితాలో ఉన్నప్పటికీ పాఠశాల యాజమాన్యం విద్యార్థులను చేర్చుకోవడానికి సుముఖంగా లేదన్నారు. గిరిజన విద్యార్థులను ప్రోత్సహించేలా ప్రముఖ పాఠశాలల్లో ప్రవేశాలు ఇచ్చేలా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు ఇచ్చే గిరిపుత్రిక పథకం అర్హులైన వారందరికి అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సమాఖ్య నాయకులు భాస్కర్ నాయక్, రమేష్ నాయక్, గంగాధర్, చిరంజీవి, శివయ్య, రాజునాయక్ పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న గిరిజన విద్యార్థి సమాఖ్య నాయకులు

టీపీఎస్ రఘురామ్ బదిలీ

అనంతపురం కార్పొరేషన్ : నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్‌గా పనిచేస్తున్న రఘురామ్ ఇక్కడి నుంచి బదిలీ అయ్యారు. పలు కారణాల వల్ల రఘురామ్ దీర్ఘకాలిక సెలవులో ఉన్నారు. దీంతో ఆయన స్థానంలో పామిడిలో టీపీఎస్‌గా పనిచేస్తున్న వినయ్‌కుమార్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ మేరకు టౌన్, కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ రఘు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో టీపీఎస్‌గా వినయ్‌కుమార్ గురువారం కమిషనర్ పీవీవీఎస్ మూర్తిని కలసి రిపోర్ట్ చేశారు.

నేడు సీపీఐ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముట్టడి

అనంతపురం సెంట్రల్: అనంత కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆర్డీఓ కార్యాలయ ముట్టడి చేపడుతున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ తెలిపారు. ఇప్పటికే పలు సమస్యలపై పలు దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆదుకునే నాథుడే కరువయ్యారన్నారు. వెంటనే కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రమే నేరుగా ప్రత్యేక నిధులతో సహాయచర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించే ఆర్డీఓ కార్యాలయ ముట్టడికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సుందరీకరణ పనులను పరిశీలించిన మేయర్

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని పలు ప్రాంతాల్లో సాగుతున్న సుందరీకరణ పనులను గురువారం మేయర్ స్వరూప పరిశీలించారు. నగరంలోని కోర్టు రోడ్డులో ఫుట్‌పాత్ నిర్మాణ పనులు చేస్తున్నారు. మేయర్ అక్కడికి చేరుకుని పనుల ఎలా సాగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ....పనులు నాణ్యతగా చేయాలని సూచించారు. అదేవిధంగా కలెక్టరేట్ వద్ద రహదారి పక్కన రంగుల టైల్స్ వేయాలని సూచించారు. అత్యంత ఆకర్షణగా పనులను చేయాలని ఆమె ఆదేశించారు.

'వార్డెన్‌లు స్థానికంగా ఉండేలా చూడాలి'

అనంతపురం సెంట్రల్: బీసీ హాస్టల్ వార్డెన్‌లు స్థానికంగా ఉండేలా చూడాలని బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం బీసీ సంక్షేమ శాఖ డీడీ రమాభార్గవికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ.... ప్రభుత్వం బీసీ విద్యార్థుల అభివృద్ధి కోసం కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నా అవినీతి అధికారులతో విద్యార్థులకు న్యాయం జరగడం లేదన్నారు. హాస్టల్ వార్డెన్‌లు స్థానికంగా లేకపోవడం ద్వారా విద్యార్థులకు భద్రత కరువయిందన్నారు. ఏబీసీడబ్ల్యూఓల పర్యవేక్షణ కొరవడిందన్నారు. దీంతో విద్యార్థులకు మెనూకు అనుగుణంగా భోజనం అందించ లేదన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, శివ, శ్రీకాంత్, గురుశేఖర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

'అనాథ పిల్లల సంరక్షణ అందరి బాధ్యత'

అనంతపురం టౌన్ : అనాథ పిల్లల సంరక్షణ సమాజంలోని ప్రతిఒక్కరి బాధ్యత అని సాయిసంస్థ అధ్యక్షుడు విజయసాయి కుమార్ అన్నారు. గురువారం సాయి సంస్థ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ కాలనీలోని సాంఘిక సంక్షేమ వసతిగృహంలో చిన్నారులకు జామెట్రీ బాక్స్‌లు, స్కెచ్ పెన్నులు, స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా విజయసాయి మాట్లాడుతూ... అనాథ చిన్నారులకు చక్కటి విద్యతోపాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల గురించి అవగాహన కల్పించాలన్నారు. లేకపోతే సంఘవిద్రోహ శక్తులుగా మారే ప్రమాదముందని, వారు చెడుమార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో నడిపించాలన్నారు. కార్యక్రమంలో వార్డెన్ రామచంద్ర, సాయిసంస్థ సిబ్బంది కిరణ్‌కుమార్, రాఘవ, బాలు, నగేష్ పాల్గొన్నారు.


చిన్నారులకు జామెట్రీ బాక్సులు, స్టడీ మెటీరియల్స్ అందిస్తున్న దృశ్యం

'వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేయండి'

అనంతపురం సప్తగిరిసర్కిల్: మండలంలో నిర్మాణంలో ఉ న్న వ్యక్తిగత మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ ఓఆర్డీ లక్ష్మినరసింహా పేర్కొన్నారు. గురువారం అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఇటుకలపల్లి, చిన్నకుంట్ల గ్రామాల్లో ఆయన పర్యాటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామాల్లో ఇళ్లు, పంచాయతీ భవనాలు తదితర వాటి జియోట్యాగింగ్ పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ కా ర్యదర్శి సురేష్‌బాబు, ఫీల్డ్‌అసిస్టెంట్ ఓబుళపతి పాల్గొన్నారు.

పనిలో మార్పు రాకుంటే ఉద్వాసనే..!

డివైడర్ల మధ్య వ్యర్థాలు నింపుతారా?.. 15 రోజులు గడువిస్తా..మారి తీరాలి : కమిషనర్




సమావేశానికి హాజరైన అధికారులు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, మాట్లాడుతున్న కమిషనర్ మూర్తి

అనంతపురం కార్పొరేషన్ : చేసే పనిలో మార్పు రావాలని, క్వాలిటీగా చేయకున్నా...పద్ధతి మార్చుకోకున్నా....ఉద్యోగం నుంచి ఉద్వాసన తప్పదని కమిషనర్ మూర్తి వర్క్ ఇన్‌స్పెక్టర్లను హెచ్చరించారు. గురువారం సాయంత్రం నుంచి రాత్రి వరకూ కౌన్సిల్ హాలులో ఇంజనీర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హత లేకున్నా...వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా అవకాశం వచ్చిందని, బుద్ధిగా పనిచేయాలన్నారు. ఇష్టానుసారం పనులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కొత్త డివైడర్ల మధ్య ఎర్రమట్టి బదులు పనికి రాని చెత్తను నింపుతారా...? కాలువలు, కల్వర్టుల పనుల్లో నల్ల ఇసుక వేస్తారా..? ఇలాగేనా పనులు చేసేది అంటూ ఆయన వర్క్ ఇన్‌స్పెక్టర్లపై మండిపడ్డారు. ఐటీఐ, పాలిటెక్నిక్ చేసిన వాళ్లు ఉద్యోగం కోసం బోలెడు మంది ఎదురు చూస్తున్నారన్నారు. మీకు చేత కాకుంటే...ఉద్యోగం వదిలి ఇంటికి వెళ్లవచ్చని సూచించారు. తర్వాత ఈఈ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు హెచ్చరించామన్నారు. 271 పనులపై విచారణ కూడా జరిగిందని, ఉద్యోగాలు పోయే దుస్థితి ఏర్పడిందన్నారు. అయినా మీలో మార్పు రాకుంటే...అవే తప్పులే మళ్లీ చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మరో 15 రోజులు గడువు ఇస్తానని, విధి నిర్వహణలో మార్పు రావాలని సూచించారు. లేకుంటే ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. సమావేశంలో ఈఈ నారాయణ, డీఈలు లక్ష్మీనరసింహులు, సుధారాణి, లక్ష్మికాంతరావు, సురేంద్రనాథ్, ఏఈలు మహదేవప్రసాద్, హేమచంద్ర పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురిపై ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. డీఎస్పీ నరసింగప్ప ఆధ్వర్యంలో రోడ్డు భద్రతలో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐలు సతీష్, ఏఎస్ఐలు అజయ్, చంద్రమౌళి బుధవారం రాత్రి తాడిపత్రి బస్టాండ్‌లో బ్రీత్ ఎనలైజర్లతో వాహనాల తనిఖీ చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఆరుగురిని గు ర్తించారు. నగరానికి చెందిన కిషోర్‌కుమార్, రఘునాథ్‌గోపి, వెంకటసుబ్బయ్య, లక్ష్మన్న, యల్లప్ప మద్యం తాగి వాహనాలు నడపడంతో కేసులు నమోదు చేశారు. గురువారం వీరిని కోర్టుకు హాజరు పరిచారు. ఒక్కొక్కరికి రూ.1500 జరిమానా విధిస్తూ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కృష్ణమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

నాట్యాచార్యులు మంజులకు

నందీశ్వర నాట్యకళా అవార్డు



ప్రదర్శన అనంతరం అవార్డులు అందుకుంటున్న నాట్యాచార్యురాలు మంజుల, శిష్యబృందం

అనంతపురం టౌన్ : నగరానికి చెందిన మంజులవాణి మ్యూజిక్, డ్యాన్స్ అకాడమీ నాట్యాచార్యురాలు మంజులను 'నందీశ్వర నాట్యకళా అవార్డు' వరించింది. సకల వృత్తి కళాసంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఈనెల 7, 8, 9వ తేదీల్లో తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహించిన జాతీయస్థాయి కూచిపూడి, జానపద నృత్యపోటీల్లో భాగంగా ఈమెకు అవార్డు ప్రదానం చేశారు. కాగా ఇవే నృత్యపోటీల్లో మంజుల వద్ద శిక్షణ పొందిన చిన్నారులు హర్షిత, అపర్ణ, భవిత, ఇందు, రూపిక, నవీన్‌కుమార్‌కు బాలనర్తక అవార్డులు వరించాయి. ప్రదర్శన అనంతరం కార్యక్రమ ముఖ్య అతిథులు తిరుపతి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రమణయ్య, సుగణమ్మ, టీటీడీ జేఈఓ భాస్కర్, విశ్రాంత ఐఏఎస్ ము క్తేశ్వరరావు, డాక్టర్ సుధారాణిల చేతుల మీదుగా మంజులతోపాటు చిన్నారులకు అవార్డులు అందజేశారు.

'బక్రీద్ పండుగ శాంతియుతంగా జరిగేలా చూడాలి'

అనంతపురం సెంట్రల్: పవిత్ర బక్రీద్ పండుగను సెప్టెంబర్ 2న ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర ముస్లింలు కలెక్టర్ వీరపాండ్యన్, ఎస్పీ అశోక్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీకన్నారు. భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకుంటామన్నారు. హిందువులు గోమాతను పవిత్రంగా భావించి పూజిస్తారన్నారు. వారి మనోభావాలు దెబ్బతినకుండా గోమాతను మినహాయించి ఇతర జంతువులను ఖుర్బాని చేసుకునేలా ముస్లింలు నిర్ణయించారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికార యంత్రాంగం తగిన చర్యలు చేపట్టేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఖాజీమహమ్మద్, ఇబ్రహీం రషీది, బాబాఫకృద్దీన్, అబ్దుల్ హిదయతుల్లా, సాధిక్ పాల్గొన్నారు.

కనుల పండువగా రాఘవేంద్రస్వామి నగరోత్సవం

అలరించిన రాఘవేంద్రస్వామి మహత్యం నాటకం




విశేషాలంకరణలో రాఘవేంద్రస్వామి బృందావనం, రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం టౌన్ : మంత్రాలయ రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా గురువారం మొదటి రోడ్డులోని రాఘవేంద్రస్వామి మఠంనందు స్వామివారి నగరోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఉదయం స్వామివారి బృందావనానికి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఆశీనులు గావించి పురవీధులగుండా ఊరేగించారు. ఊరేగింపు ముందు మహిళాభక్తుల కోలాటాలు, చెక్కభజనలు ప్రత్యేకంగా అలరించాయి. సాయంత్రం ఆలయం వద్ద లలితకళాపరిషత్ కళాకారులచే రాఘవేంద్రస్వామి మహత్యం నాటకాన్ని ప్రదర్శించా రు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, భక్తులు పాల్గొన్నారు.



రథోత్సవం ముందు మహిళల కోలాటం





రాఘవేంద్రస్వామి మహత్యం నాటకంలోని సన్నివేశాలు

ఆంధ్రజ్యోతి
మీరు ఆంధ్రజ్యోతిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలచుకుంటే సంప్రదించండి.
గమనిక : ప్రతి ప్రకటనపై GST 5% అదనం
క్రిష్ణమూర్తి : 9985411179 నూర్‌బాష : 9985410956
సుధాకర్ : 9985401243 రఘు : 9985411380
సతీష్ : 9985401208 బాబా : 9985401251

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ధర్మవరంఅర్బన్: విద్యారంగసమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యారంగసంస్థల బంద్ విజయవంతమైంది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమహాస్టల్ మూసివేత ఆపాలని, హాస్టళ్లలో కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచాలని తదితర సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో దశల వారీగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్‌నాయకులు సాయికుమార్, నరేంద్ర, నిరంజన్ గోవర్దన్, హరి పాల్గొన్నారు.

అమ్మకానికి సిద్ధంగా...



తుది మెరుగులు దిద్దుకుంటున్న భారీ విగ్రహం

తాడిమర్రిలో భారీగా వినాయక విగ్రహాలు - విక్రయాలపై వ్యాపారుల ఆశలు

తాడిమర్రి: నీటిని తీర్థంగా, నేలను క్షేత్రంగా పూజించే సంప్రదాయం మనది. వేదాల్లోనూ ఈ విషయం స్పష్టంగా ఉంది. విఘ్నాలు తొలగించే గణపయ్య పండుగ సమీపిస్తుంటే యువతలో సందడి మొదలవుతుంది. సందడి యువతలోనే కాదు వినాయక విగ్రహాల తయారీదారులకు మాత్రం కాసుల వర్షం కురిపిస్తుంది. రంగులు, హంగులు, రసాయనాల మిళితసున్నం విగ్రహాలు అమ్మకాల కోసం మార్కెట్లో అప్పుడే దర్శనమిస్తున్నాయి. వినాయకచవితి పండుగ సమీపించడంతో తాడిమర్రి మండల కేంద్రం వినాయక విగ్రహాలతో కళకళలాడుతోంది. మండల కేంద్రంలో ఐదేళ్లుగా తాడిమర్రికి చెందిన కుమ్మరి రమణ, ఓబుళపతి, నారాయణస్వామిలు వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. మండలంతో పాటు బత్తలపల్లి, ధర్మవరం, అనంతపురం, పులివెందుల పట్టణాలకు కూడా తాము తయారు చేసిన విగ్రహాలను సరఫరా చేస్తుంటారు. కాగా ఈ ఏడాది ఇప్పటికే 200లకు పైగా చిన్న, పెద్దవిగ్రహాలను తయారు చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. అయితే వర్షం కురవక కరువు నెలకొనడంతో విగ్రహాల అమ్మకాలు తగ్గాయంటున్నారు. పూర్తిస్థాయిలో విగ్రహాలు అమ్ముడు కాకపోతే వాటిని వచ్చే ఏడాది వరకు దాచడానికి చాలా ఇబ్బందిగా ఉంటుందని చెబుతున్నారు. తమ వద్ద అరడుగు విగ్రహం వద్ద నుంచి 14 అడుగుల ఎత్తుల గల విగ్రహాలు ఉన్నాయన్నారు.



విక్రయానికి సిద్ధమైన విగ్రహం

నాలుగు నెలలుగా శ్రమిస్తున్నాం : రమణ

నాలుగు నెలలుగా ఇంటిల్లిపాది కష్టపడి విగ్రహాలను తయారు చేస్తున్నాం. ఈ విగ్రహాలలో మట్టి ప్రతిమలకే అధిక ప్రాధాన్యత ఇస్తాం. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కావున 6 అడుగులలోపు విగ్రహాలన్నీ మట్టితోనే తయారు చేశాం. అమ్మకాలపైనే ఆశలు పెట్టుకున్నాం.



రసాయనాలు తక్కువగా వాడాం : ఓబుళపతి

విగ్రహాలకు తుదిమెరుగులు దిద్దే టప్పుడు వాడే రంగుల్లో అధిక మొత్తం రసాయనాలు కలపకుండా తక్కువగా కలిపి మెరుగులు దిద్దుతున్నాం. రేయింబవళ్లు శ్రమించి విగ్రహాలకు తుది మెరుగులు దిద్ది అమ్మకానికి సిద్ధం చేశాం. ఇతరుల కంటే మేము సరసమైన ధరకే విగ్రహాలను అమ్ముతున్నాం. మట్టి విగ్రహాలకు డిమాండ్ పెరుగుతోంది.

లోకల్ గైడ్ localguide

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ శుక్రవారం నియోజకవర్గంలో అందుబాటులో ఉండటం లేదు. నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి విజయం కోసం ప్రచారంలో పాల్గొంటున్నారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 50, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్దార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** రాధా, **లక్ష్మీచక్రవర్తి:** మమ్మి సిందూబాద్, **వరలక్ష్మి:** దర్శకుడు, **విజయలక్ష్మి:** బాహుబలి-2, **రంగా సెంట్రల్:** నిన్నుకోరి, గౌతమ్‌నంద, జయజానకీనాయక, నక్షత్రం

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ధర్మవరంఅర్బన్: ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం యుటీఎఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పీఆర్టీ వీధిలో ఏర్పాటు చేసిన యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్యఅతిధిగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ ఉద్యమంలో ఉపాధ్యాయులు అనేక సౌకర్యాలు, హక్కులు సాదించి పెట్టడంలో యూటీఎఫ్ పోరాటాలు చేసిందన్నారు. నేడుపాలక పక్షాలు ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ షరతులకు లోబడి ప్రైవేటీకరణ వైపు అడుగులు వేస్తూ పెన్షన్ పథకం రద్దుచేసి దాని స్థానంలో సీపీఎస్ పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేసిందన్నారు. వెంటనే దానిని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రామక్రిష్ణనాయక్, రమేశ్, హనుమంతు, లక్ష్మయ్య, ఆంజనేయులు, హరిక్రిష్ణ, నాగరాజు, పుల్లయ్య, హరిశంకర్, ఆదిరెడ్డి, లక్ష్మీనారాయణ, రాంప్రసాద్, గడ్డం రామ్మోహన్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలకు ఈ పాస్ మిషన్ల పంపిణీ

ధర్మవరంరూరల్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పాస్ మిషన్ల ద్వారానే ఇక నుంచి ఎరువుల దుకాణంలో ఎరువులు కొనుగోలు చేయాల్సి ఉంటుందని వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక ఏఓ కార్యాలయంలో ఎరువుల దుకాణ యజమానులకు ఈ పాస్ మిషన్లను ఏఓ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాస్ ద్వారా పారదర్శకత ఉంటుందని, క్రయవిక్రయాలు, స్టాక్ వివరాలను తెలుసుకునే అవకాశం ఈ పాస్ మిషన్లలో ఉంటుందన్నారు.ఈ విధానం సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమలవుతుందన్నారు. నగదు రహిత కార్యక్రమ లక్ష్యంతోనే వీటిని ప్రవేశపెట్టడంజరిగిందన్నారు.ప్రతి రైతు తప్పనిసరిగా ఆధార్ అనుసంధానంతో ఎరువులు విక్రయించాల్సి ఉంటుందన్నారు. ఏదైనా సమస్యలుంటే ఈ 31లోగా ఏఓ కార్యాలయానికి వచ్చి తెలియజేయాలన్నారు.

పాతవూరి పెద్దమ్మ ఆలయంలో వర్షం కోసం భజన

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని పాతవూరిలో పెద్దమ్మ ఆలయం వద్ద భక్తులు, భజనమండలి సభ్యులు వర్షం కోసం భజనలు చేశారు. మూడురోజుల పాటు ఈ భజన కార్యక్రమాలు చేపడతామని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అన్నంనేని రమణప్ప, గఫూర్, ఖాసీం, రాములపూజారి, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించిన ఏఈ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ముదిగుబ్బ: మండలంలోని పొడరాళ్లపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్లను ఏఈ చంద్రానాయక్ గురువారం పరిశీలించారు. 'ట్రాన్స్‌కో నిర్లక్ష్యం...నిండా ముంచింది' శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు స్పందించారు. వాటిని పరిశీలించి వివరాలను నివేదించాలని ఆదేశించారు. దీంతో ఏఈ అక్కడికి చేరుకుని రైతులతో పరిస్థితిని విచారించారు. ట్రాన్స్‌ఫార్మర్ కింద ఆరుగురు రైతులకు సంబంధించి మాత్రమే అధికారిక సర్వీసులు ఉన్నాయని, మిలిగిన వారు అనధికారిక సర్వీసులతోనే విద్యుత్‌ను వాడుతున్నారని ఏఈ తెలిపారు. అలాగే కృష్ణానాయక్ అనే రైతు సర్వీస్ కోసం డిపాజిట్ చెల్లించడానికి, ఇంకా సర్వీసు ఇవ్వలేదని, అనధికారికంగానే వాడుతున్నాడన్నట్టు ఏఈ తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరిస్తామని, ట్రాన్స్‌ఫార్మర్లు చెడిపోకుండా చర్యలు తీసుకుంటామని ఆంధ్రజ్యోతికి వివరించారు. ప్రస్తుతం లైన్‌మన్ లేనందున రాము అనే వ్యక్తిని పొడరాళ్లపల్లికి లైన్‌మన్‌గా నియమిస్తున్నామని ఏఈ తెలిపారు. పంటలు ఎండ కుండా విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేస్తామన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని షిర్డీసాయి, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అర్చనలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం : సీడీపీఓ

ధర్మవరంఅర్బన్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని 1వ వార్డులోని కేవీఎస్ పాఠశాలలో 1,3,4 అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం తల్లిబిడ్డ వారోత్సవాలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. 6నెలల పాటు బిడ్డకు తల్లిపాలే తాగించాలన్నారు. గర్భవతి మంచిఆహారం తీసుకోవడం వల్ల పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కల్పన, కార్యకర్తలు రేవంత్, లలిత, సుభద్ర, నాగమణి, హేమలత, కోమల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీడీపీఓ పద్మావతమ్మ

గొట్లూరులో బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలి

అధికారులకు రైతు సంఘం నాయకుల వినతి

ధర్మవరంఅర్బన్: మండలంలోని గొట్లూరు గ్రామంలో బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్నలు ఎల్‌డీఎం జయశంకర్‌కు వినతి పత్రం అందించారు. గురువారం వారు ఎల్‌డీఎంను కలిసి గొట్లూరు గ్రామంలో బ్యాంకు లేకపోవడం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి వివరించారు. గొట్లూరు గ్రామపంచాయతీలో గొట్లూరుతోపాటు నాగలూరు, మల్కాపురం, గొల్లపల్లి, బడన్నపల్లి గ్రామాలున్నాయి. అయితే గతంలో ఈ గ్రామాల రైతులు వైశ్యాబ్యాంక్ రుణాలు పొందేవారన్నారు. వారు రైతులను ఇబ్బందులు పెట్టేవారన్నారు. దీంతో రైతులకు న్యాయం చేయాలని రైతుసంఘ నాయకులు ధర్నా, ఆందోళనలు నిర్వహించి కెనరాబ్యాంక్‌కు ఆ గ్రామాలను బదలాయించారు. అక్కడ కూడా ఇదే పరస్థితి నెలకొందని కావున గొట్లూరులోనే బ్యాంకు ఏర్పాటుచేసి రైతులకు న్యాయంచేయాలని వారు విన్నవించారు. వీరివెంట నాయకులు మారుతి, చంద్రాయుడలు ఉన్నారు.



అధికారికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ముగిసిన రాఘువేంద్ర ఆరాధన మహోత్సవాలు

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీ మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దేవాలయంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఆరాధన మహోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగానే చివరిరోజు స్వామివారిని విశేషంగా అలంకరించి పూజలు చేశారు. అర్చకులు అష్టోత్తర పారాయణం, పంచామృతాభిషేకం, పాదపూజ, కనక మహాపూజను వేదమంత్రాల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం తులసీ అర్చన, అష్టోదకం, స్వస్తివాచనం, శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని రథోత్సవం ద్వారా ఊరేగింపు నిర్వహించారు.



రక్షక తడులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

వెంకటగారిపల్లిలో రక్షకతడులు ప్రారంభం

బత్తలపల్లి: మండలంలోని వెంకటగారిపల్లి గ్రామంలో గురువారం రక్షకతడులను ప్రారంభించారు. వెంకటగారిపల్లికి చెందిన లక్ష్మీనారాయణ 10 ఎకరాల్లో వేరుశనగను సాగు చేశారు. సాగు చేసి రెండునెలలు అయింది. వర్షాలు సక్రమంగా రాక పంట పూర్తిగా ఎండుదశకు చేరడంతో, పంట సంజీవని ద్వారా రక్షకతడులు అందించడానికి వ్యవసాయాధికారులు రైతు లక్ష్మీనారాయణకు స్ప్రింక్లర్‌సెట్‌లు అందించి రక్షకతడులు వేయించారు. ఈ రక్షకతడులను గురువారం ప్రారంభించారు. ఏఓ పెన్నయ్య ప్రక్రియను పరిశీలించారు. మండలంలో ఏదైనా నీటి సౌకర్యం ఉండి రక్షకతడులు వేసుకునే వారికి స్ప్రింక్లర్ సెంట్లు, రెయిన్‌గన్లు అందిస్తామని, వీటి ద్వారా వేరుశనగ పంటను కాపాడుకోవచ్చని ఏఓ తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎల్‌ఐసీ పాలసీలు చేయించుకోండి

ధర్మవరంఅర్బన్: ఎల్‌ఐసీ పాలసీలే జీవిత గమనానికి మూలమని, వృద్ధాప్య దశలో ఈ పాలసీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎల్‌ఐసీ బ్రాంచి మేనేజర్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...ఎల్‌ఐసీలో బీమా డైమండ్, జీవన అక్షయ్ తదితర పాలసీలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పాలసీలను నేరుగా కానీ, ఎల్‌ఐసీ ఏజెంట్ల ద్వారా కానీ పొందవచ్చన్నారు. జీవన అక్షయ్‌లో వయసును బట్టి 6.8 శాతం నుంచి 7.3 శాతం వరకు ఆదాయం ఉంటుందన్నారు. పాలసీదారుల పెట్టుబడికి సురక్షితమైన భవిష్యత్తు ఉందన్నారు.

ప్రత్యేక అలంకరణలో షిర్డీ సాయినాథుడు

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆలయాల్లో సాయినాథుడికి గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రధానంగా సాయినగర్ షిర్డీసాయి ఆలయంలో, కొత్తపేట, సిద్ధయ్యగుట్ట సాయిబాబా ఆలయాల్లో అర్చకులు సాయినాథుడిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయినాథుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అనాథ పిల్లల చదువుకు చేయూత

అనంతపురం సప్తగిరిసర్కిల్: కళ్యాణదుర్గం మండలానికి చెందిన గందుడి అజయ్, శైలజాల కుమారుడు గందుడి తారక్ మొదటి జన్మదినాన్ని పురస్కరించుకొని ముగ్గురు అనాథ పిల్లల చదువుకు చేయూతనదించారు. గురువారం నగరంలో సంజీవనీ సంస్థ నిర్వాహకులు రమాణరెడ్డి ఆద్వర్యంలో అనాధ చిన్నారులు రచన, ఉదయశ్రీ, తరుణ్‌ల చదువుకు రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంజీవని సంస్థ సభ్యులు రీజర్వ్ ఆర్‌ఐ ఆనంద్ రెడ్డి, మహేష్, సూర్యశేఖర్, రామాంజినేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీలూ ముఖ్యమే

యువజనోత్సవాల్లో విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ పిలుపు

ధర్మవరంఅర్బన్: విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు కూడా ముఖ్యమని మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. పట్టణంలోని తారకరామాపురం వద్ద గల కెహెచ్ డిగ్రీ కళాశాలలో గురువారం డివిజన్ స్థాయి యువజన సాంస్కృతిక పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్మన్ బీరేగోపాలకృష్ణ, జిల్లా సంక్షేమశాఖ కార్య నిర్వాహక కార్యదర్శి వెంకటేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక పోటీల్లో కూడా రాణించాలన్నారు. అనంతరం జరిగిన పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి వివిద అంశాలలో కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జడ్జీలుగా సురేశ్, రమణ సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో శాస్త్రీయ సంగీతంలో సాయిచరణ్(పుట్టపర్తి), రామలాలిత్య(ధర్మవరం), శాస్త్రీయనృత్యంలో రామలాస్యత భరతనాట్యం, మానస కూచిపూడిలో, జానపద గీతాలలో ఆర్డీటీ గ్రూప్(బత్తలపల్లి), రాణిగ్రూప్(ధర్మవరం), జానపతనృత్యాలులో తిప్పయ్య ఆర్డీటీగ్రూప్, సురేశ్‌గ్రూప్ (ధర్మవరం), వకృత్వం ఇంగ్లీష్, హిందీలలో ధర్మవరం శ్రీసాయి డిగ్రీ కాలేజ్ నూరి జబానీ, నవీన జ్యోతి(వివేకానంద డిగ్రీకాలేజ్), ఓన్ ఆక్ట్ ప్లేలో కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల టీం, వివేకానంద డిగ్రీ కళాశాల టీం,వాయిద్య పరికరాలులో తబలాలో రంగస్వామి (కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల), హార్మోనియంలో చరణ్‌తేజ్(ఎస్వీజూనియర్ కాలేజ్), గిటార్‌లో చరణ్‌కుమార్ విజేతలుగా నిలిచారు. మొదటి బహుమతులు పొందిన వారు సెప్టెంబర్ 1న కళామందిరంలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సురేశ్, వైస్‌ప్రిన్సిపల్ చాంద్‌బాషా, కోఆర్డినేటర్ క్రిష్ణయ్య, అధ్యాపకులుపాల్గొన్నారు.

శాస్త్రీయ నృత్యం చేస్తున్న డిగ్రీ విద్యార్థిని →



ఒకే వ్యాక్సిన్‌తో రెండు వ్యాధుల నివారణ

ఎంఆర్ టీకాలు తప్పనిసరిగా వేయించాలి : డిప్యూటీ డీఎంహెచ్‌ఓ





ధర్మవరంలో వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న డీఐఓ పురుషోత్తం - గొట్లూరులో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ధర్మవరంఅర్బన్: ఎంఆర్ వ్యాక్సిన్‌తో రెండు ప్రాణాంతక జబ్బులను నివారించవచ్చని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్ పేర్కొన్నారు. పట్టణంలోని మోడల్ స్కూల్, కొత్తపేట, మారుతినగర్ తదితర ప్రాంతాలలో జరుగుతున్న మీజిల్స్-రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాలను డిప్యూటీ డిఎంహెచ్‌ఓతో పాటు జిల్లా ఇమునైజేషన్ అధికారి పురుషోత్తం గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం సెప్టెంబర్ 8వతేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించి వ్యాక్సిన్‌ను పిల్లలకు వేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ టీకా వేయించడం వల్ల ప్రాణాంతక జబ్బులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వరి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరంరూరల్: మండలంలోని గొట్లూరు గ్రామంలో గురువారం వైద్యాధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా డిపూటి డీఎంహెచ్‌ఓ యుగంధర్, వైద్యాధికారి చెన్నారెడ్డిల ఆద్వర్యంలో వైద్యబృందం ఇంటింటికి వెళ్లి ఎంఆర్ వ్యాక్సిన్‌కు సంబంధించిన వివరాలను సేకరించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేకపోతే రోగాల బారిన పడతారన్నారు. అనంతరం మలేరియాసబ్ యూనిట్ అధికారి జయరాంనాయక్ మిలాథిన్ పౌడర్‌ను స్ప్రేయింగ్ చేయించారు.

ముదిగుబ్బ: ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరమవుతాయని ఎంపీహెచ్‌ఈఓ ఆంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా నివారణ ఎంఆర్ టీకా వేశారు. కచ్చితంగా ప్రతి ఒక్కరు ఈ టీకా వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామలింగారెడ్డి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు



గ్రామసభను నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

బత్తలపల్లి: రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకుంటున్నారని, వారి కోసమే ప్రత్యేకంగా రైతుసేవలో రెవెన్యూశాఖ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తహసీల్దార్ సురేశ్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని ముష్టూరు గ్రామంలో గురువారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా రైతుల నుంచి నాలుగు అర్జీలు వచ్చాయి. తహసీల్దార్ సురేశ్‌బాబు మాట్లాడుతూ రైతులకు మెరుగైన పాలన అందించడానికి సీఎం చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కావున రైతులు ఈ గ్రామసభల్లో పాల్గొని సమస్యలు విన్నవించి పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సురేశ్, ఆర్ఐ అనూరాధ, వీఆర్‌ఓ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

15లోగా నిత్యవసరాల పంపిణీ జరగాలి : తహసీల్దార్

బత్తలపల్లి: ఈనెల 15వ తేదీలోపు చౌకదాన్యపుడిపో డీలర్లు, లబ్దిదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని తహసీల్దార్ సురేశ్‌బాబు తెలిపారు. మండలంలో సరుకులు తీసుకోని లబ్దిదారులు, 15వ తేదీలోపు తమ డిపోల వద్దకెళ్లి సరుకులు పొందాలన్నారు. ఈ తేదీ వరకు డీలర్లు లబ్దిదారులకు అందుబాటులో ఉండి పంపిణీ చేయాలని సూచించారు.

వృద్ధులకు అన్నదానం

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని సంజయ్ నగర్‌కు చెందిన తలమర్ల చంద్రశేఖర్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు మండలంలోని గొట్లూరు అనాథాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సుమతి, సురేశ్, మానస, హేమంత్ తదితరులు పాల్గొన్నారు. దాతలకు ఆశ్రమ నిర్వాహకులు ఎల్‌పీ చంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు.

లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు



రికార్డులను పరిశీలిస్తున్న సీఐ

ధర్మవరంరూరల్: ద్విచక్రవాహన దారులు రికార్డులు, లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని రూరల్‌సీఐ శివరాముడు హెచ్చరించారు. స్థానిక రూరల్ స్టేషన్ సమీపంలో గురువారం సీఐ వాహనాలను తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...లైసెన్స్, రికార్డులు లేకుండా ద్విచక్రవాహనాలను నడుతున్న వారిపై జరిమానాలు విధించారు. అంతేకాకుండ మద్యం సేవించి వాహనాన్ని నడపరాదన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు.

13న ఉచిత యోగా శిక్షణ

ధర్మవరంఅర్బన్: శ్రీసత్యసాయి ధ్యాన మండలి వారి శ్రీశ్రీ బిక్షమయ్య గురూజీ ఆశీస్సులతో వెంకటేశ్వర గురూజీ పట్టణంలోని సాంస్కృతిక మండలిలో ఈనెల 13న ఉచిత యోగా, ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను గురువారం నిర్వాహకులు సాంస్కృతిక మండలిలో విడుదల చేశారు. ఈ శిక్షణలో యోగా,ధ్యానంపై తరగతులు ఇవ్వడంతోపాటు మందులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా తరగతులు ఈనెల 13వతేదీ నుంచి 22వతేదీ వరకుఉదయం, సాయంత్రం జరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న నిర్వాహకులు

రిటైల్ మర్చెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

గుంతకల్లుటౌన్: పట్టణంలోని ఇల్లూరు లక్ష్మీనారాయణ సమావేశం భవనంలో గురువారం ది గుంతకల్లు రిటైల్ మర్చెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌవర అధ్యక్షుడిగా గోపా జగదీష్, అధ్యక్షుడిగా పరచూరు సత్య రంగయ్య, ఉపాధ్యక్షులుగా వేముల సురేంద్ర, చిత్రాల వేణు, కార్యదర్శిగా దారా నాగరంగయ్య, సహాయ కార్యదర్శులుగా సత్రాసాల మనోహర్, జూటూరు విశ్వనాథ్, కోశాధికారిగా ఇల్లూరి లక్ష్మీనారాయణతో పాటు సభ్యులుగా 9 మందిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు మాట్లాడుతూ జీఎస్టీ అమలు అవుతున్నందున వ్యాపారులు చట్టం మీద అవగాహన కల్పించుకుని వ్యాపారాలు చేయాలన్నారు.

ఆశ చావక..



వేరుశన విత్తుతున్న రైతులు

అదును దాటినా వేరుశనగ సాగు చేస్తున్న రైతులు
దిగుబడి రాదంటున్న వ్యవసాయాధికారులు

గుత్తిరూరల్: వేరుశనగ సాగు చేయడానికి ఆగస్టు ఒకటికి అదును ముగిసింది. ఆ తరువాత వేరుశనగ సాగు చేసిన దిగుబడి లభించదని వ్యవసాయ అధికారులు తేల్చిచెప్పారు. అయినా వేరుశనగ సాగుపై ఉన్న మక్కువతో ఇంటిలో సిద్ధం చేసి ఉంచుకున్న వేరుశనగ విత్తనాలు రైతులను పంట సాగు వైపు అడుగులు వేయిస్తున్నాయి. ఈ కార్తెలో వేరుశనగ సాగు చేస్తే చెట్టుకు ఒకటి, రెండు కాయలు వచ్చి గ్రాసమైనా రాకపోతుందా అనే ఆశతో రైతులు వేరుశనగ విత్తుతున్నారు. మండలంలోని ధర్మాపురం, కొజ్జేపల్లి, కొత్తపల్లి, ఇసురాళ్లపల్లి, బ్రాహ్మణపల్లి, రజాపురం, తదితర గ్రామాల్లో వేరుశనగ పంటను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో పంట సాగు తగ్గింది. రైతులు విత్తనాలు సిద్ధం చేసుకుని పంట పొలాలను దుక్కిదున్నారు. ఆగస్టు వచ్చినా వాన జాడ లేదు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు పంట పొలాలు పదునయ్యాయి. దీంతో అదును చూడకుండా వేరుశనగను సాగు చేస్తున్నారు.

గ్రాసం కోసమే...



ప్రస్తుతం కురిసిన వర్షానికి 15 ఎకరాల్లో వేరుశనగ సాగు చేస్తున్నా. ఈ కార్తెలో వేరుశనగ సాగు చేస్తే చెట్టుకు ఒకటి, రెండు కాయలు గట్టిగా ఉంటాయి. పంట పూర్తిగా పండకపోయినా పశుగ్రాసమైన వస్తుందని వేరుశనగ సాగు చేస్తున్నా.

- శ్రీనివాసచౌదరి, రైతు, ధర్మాపురం.

వేరుశనగ వద్దు



అదును దాటిపోయింది రైతులు వేరుశనగ సాగుచేయవద్దు. ప్రస్తుతం వేరుశనగ సాగుచేస్తే దిగుబడి రాదు. ప్రత్యామ్నాయ పంటలు కొర్ర , జొన్న, ఉలువ, పెసర, అలసంద, సద్దా వంటి విత్తనాలు 90 శాతం రాయితీతో మూడు రోజుల్లో రైతులకు అందజేస్తాం. వాటిని విత్తుకోవాలి.

- వెంకటరాముడు, ఏఓ.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ ఎన్నికల ప్రచారం కోసం నంద్యాలకు వెళ్లారు. శుక్రవారం కార్యకర్తలు, ప్రజలకు అందబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 40, మిరప రూ. 40, బీరకాయ రూ. 40, ఉర్లగడ్డ రూ. 25, వంకాయ రూ. 40, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు

వాసవి : నేనే రాజు నేనే మంత్రి
చైతన్య : లై
కేపీఎస్ : ఫిదా

గుత్తి

అమృత్: లై
కేపీఎస్ : జయ జానకి నాయక

పామిడి

మంజు: ఫిదా
హనుమాన్ : నక్షత్రం

విద్యార్థుల అపూర్వ కలయిక



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

గుత్తి: పట్టణంలోని ఎంఎస్ ఉన్నత పాఠశాలలో 1969వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనం గురువారం జరిగింది. ఉపాధ్యాయులు ప్రసాద్, వందనం, ఇబ్రహీం, లారెన్స్, కృష్ణమూర్తి, ఆంజనేయులు, శిఖామణిలకు పూర్వ విద్యార్థులు పూలమాల లు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు మాట్లాడుతూ తమ వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నా తమను పిలిపించి సన్మానించడం గర్వంగా ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులు ఒకరికొకరు పరిచయం చేసుకుని ఆనందంగా విందు చేశారు. కార్యక్రమంలో క్రిష్టప్ప, సాయి ప్రసాద్, శ్యాం, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మత సంఘం నిధులపై విచారణ జరిపించాలి

గుంతకల్లుటౌన్: పట్టణంలోని తబ్లిక్ సంస్థకు వస్తున్న నిధులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఎస్పీ శ్రీధర్‌రావుకు బీజేపీ నాయకులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి మాట్లాడుతూ హనుమేష్‌నగర్‌లో మున్సిపాలిటీ అనుమతి లేకుండా మసీదును నిర్మిస్తుండగా మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారులు బుధవారం నిర్మాణాన్ని కూల్చివేశారన్నారు. డన్లప్ బాషా అనే సాధారణ వ్యక్తి రూ. 80 లక్షలతో స్థలం కొని కోట్లాది రూపాయల వ్యయంతో హనుమేష్ నగర్‌లో మసీదు నిర్మాణాన్ని చేపట్టాడన్నారు. ఈ నిర్మాణం కోసం విదేశాల నుంచి నిధులు సమకూరుతున్నాయన్నారు. దక్షిణ భారతదేశంలో గుంతకల్లు కేంద్రంగా ఈ సంస్థ తమ పనిని విస్తరించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ సంస్థకు వస్తున్న నిధులపై సమగ్ర విచారణ జరిపించాలని డీఎస్పీని కోరారు. కార్యక్రమంలో బీజేసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురంధర్, కార్యదర్శి విజయలక్ష్మి, అసెంబ్లీ కన్వీనరు కే శేకన్న, పట్టణాధ్యక్షుడు పట్నం రామాంజనేయులు, దళిత మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనా మందిరం గోడ కూల్చివేతపై ఆగ్రహం

గుంతకల్లు: పట్టణంలోని హనుమేశ్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ ప్రార్థనా మందిరం గోడను మున్సిపల్ అధికారులు కూల్చివేయడంపై ఓ మత సంఘం నాయకులు పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చి ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమేశ్‌న గర్‌లో నిర్మాణంలో ఉన్న ప్రార్థనా మందిరానికి పురపాలక సంఘం నుంచి అనుమతులు లేవంటూ బుధవారం మధ్యాహ్నం గోడను కూ ల్చివేశారు. దీనిపై ఆగ్రహించిన ఓ మత సంఘం నాయకులు గురువారం ఉదయం పెద్ద సంఖ్యలో స్థానిక మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. కమిషనరు సత్యనారాయణను చుట్టు ముట్టి ముందస్తు సమాచారం లేకుండా గోడను ఎలా కూలగొడతారని ప్రశ్నించారు. అర్బన్ సీఐ రాజా, టూటౌన్ ఎస్ఐ ఉజాల వలిబాషు, టీడీపీ నాయకుడు కోడెల చంద్రశేఖర్ అక్కడికి చేరుకుని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. భవన నిర్మాణానికి ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తుకు మరో రెండు రోజుల్లో అనుమతులు లభిస్తాయని, ఆ తర్వాత నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ అధికారులు మత సంఘం నాయకులకు సూచించారు. అంతవరకూ ఆ స్థలంలో ప్రార్థనా కార్యక్రమాలు కొనసాగించుకోవచ్చని తెలియజేశారు. దీంతో మత సంఘం నాయకులు శాంతించి వెళ్లిపోయారు. కార్యక్రమంలో ఎస్ జాఫర్, డన్లప్ బాషా, నిసార్ అహ్మద్, ఎన్ అస్లాంబాషా, ఎస్ మహబూబ్ సాబ్, జిలాన్, రిజ్వాన్, మహమ్మద్ బిలాల్, ఎస్ ఉస్మాన్, హుమయూన్, అక్రం, నబీరసూల్ పాల్గొన్నారు.

జిప్సం పంపిణీ

గుత్తిరూరల్: మండలంలోని యంగన్నపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయ అధికారి వెంకటరాముడు, సర్పంచు సుధాకర్ నాయుడు రైతులకు ఉచితంగా జిప్సం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఉచితంగా జిప్సంను అందజేస్తోందన్నారు. పట్టాదారు పాసు పుస్తకానికి మూడు బస్తాలను బయోమెట్రిక్ ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓలు, రైతులు పాల్గొన్నారు.

రైతు వద్దకే రెవెన్యూ అధికారులు



రైతులతో మాట్లాడుతున్న వీఆర్వో ఓబులేసు

పామిడి : మండలంలోని రైతుల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకే ప్రభుత్వం రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహిస్తోందని ఆర్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని రామరాజుపల్లి గ్రామంలో రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు రైతులు తమ భూములకు సంబంధించి అడంగల్ ఆన్‌లైన్ నమోదుకు వినతులు అందజేసినట్లు వీఆర్వో నిరంజన్‌రెడ్డి తెలిపారు. రైతుల నుండి తమ ఆధార్, బ్యాంకు, ఫోన్ నంబర్లను సేకరించారు. శుక్రవారం ఎదురూరు, అక్కాజంపల్లి గ్రామాల్లో గ్రామ సభ ఉంటుందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్మట్టి నుంచి 50 టీఎంసీలు విడుదల చేయాలి

గుంతకల్లుటౌన్: ఆల్మట్టి డ్యాం నుంచి 50 టీఎంసీల కృష్ణజలాలు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ మాజీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు టీసీ నారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్ణాటక ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు ఆల్మట్టిడ్యాం పూర్తిగా నిండిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయపరంగా రావలసిన కృష్ణ జలాలు సాధించుకోవాలని కోరారు.

ఖాళీ స్థలాలను పరిశీలించిన తహసీల్దారు

గుంతకల్లురూరల్: పట్టణంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్ట ని ప్రభుత్వం కేటాయించిన ఖాళీ స్థలాలను తహసీల్దారు హరిప్రసాద్ గురువారం పరిశీలించారు. పట్టణంలోని కసాపురం రోడ్డులోని మైనార్టీ కాలనీ, గుత్తి రోడ్డులోని భీమరెడ్డి కాలనీ, ఆర్డీటీ కాలనీలను ఆ యన తనిఖీ చేశారు. ఇందులో 60 ఖాళీ స్థలాలున్నట్లు గుర్తించామ ని తహసీల్దారు పేర్కొన్నారు. వారం రోజుల్లో ఇంటి పట్టాలున్న లబ్ధిదారులు జిరాక్సులను తహసీల్దారు కార్యాలయంలో అందజేసి వి నతి పత్రాలు అందజేయకపోతే ఇంటి పట్టాలను రద్దు చేస్తామన్నారు.

దేవాలయాల వద్ద దహన సంస్కారాలు తగవు

మున్సిపల్ కమిషనర్‌కు వినతి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పామిడి: పట్టణంలోని భోగేశ్వరస్వామి, పాండురంగ స్వామి దేవాలయాల సమీపాన మృతదేహాల దహన సంస్కారాలు నిర్వహించడం తగదని 7వ వార్డు కౌన్సిలర్ వైయూ రామాంజనేయులు పేర్కొన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో గురువారం పలువురితో కలిసి మున్సిపల్ కమిషనర్ నాసీర్‌హుసేన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని రెండు కులాల వారు ఆలయాలకు అతిదగ్గరలోనే దహన సంస్కారాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం భక్తులు, ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందన్నారు. ఆలయాల్లో వివాహాలు, ఎన్నో శుభకార్యాలు జరుగుతుంటాయన్నారు. అంతేకాకుండా శివ, అయ్యప్ప, గోవింద, భవానీ మాలాధారుల దీక్షకు ఎంతో ఆటంకం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు బొమ్మా మోహన్‌కృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, నాయకులు కుమార్, తిమ్మప్ప, షేక్షావలి, నరసింగ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



పరీక్షలు చేస్తున్న కంటి వైద్య నిపుణులు

గుత్తి: పట్టణంలోని ఇలాహి ఫంక్షన్ హాల్‌లో పైలా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా నరసింహయ్య ఆధ్వర్యం లో గురవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గురువారం బెంగళూరుకు చెందిన కంటి ఆస్పత్రి వైద్యులు వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. కంటి వైద్య నిపుణులు సయ్యద్, శ్రావణిలు రోగులకు కంటి పరీక్షలు చేపట్టారు. 120 మంది రోగులకు వైద్య పరీక్ష చేసి, 40 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వీరిని బెంగళూరుకు తరలిస్తామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగరాజు, బాలచంద్ర, సుధాకర్, రాముడు, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఖాదర్‌వలి ఉరుసు ఉత్సవాలు

గుంతకల్లురూరల్: మండలంలోని వైటీ చెరువు గ్రామంలో వెలసిన హజరత్‌షా మహమ్మద్ షా ఖాదర్‌వలి ఉరుసు ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. అందులో భాగంగానే ప్రత్యేకంగా పూలతో అందంగా అలంకరణ చేసిన అశ్వంపై ఖాదర్‌వలి షంషీర్‌ను కొలువు దీర్చి బుధవారం అర్ధరాత్రి నుంచి ఉదయం గురువారం ఉదయం 7 గంటల వరకూ గ్రామంలో ఊరేగించారు. యువతీయువకులు బిందెలతో నీళ్లను అశ్వం కాళ్లపై పోసి మొక్కులు తీర్చుకున్నారు. మూడు రోజులుగా జరిగిన ఉత్సవాలు గురువారం రాత్రి ముగిశాయి. కార్యక్రమంలో ముజావర్లు సయ్యద్ ఇబ్రహీం, సయ్యద్ సలీం,గ్రామస్థులు పాల్గొన్నారు.

చేనేత రంగాన్ని జీఎస్టీ నుంచి మినహాయించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

గుంతకల్లుటౌన్: చేనేత రంగాన్ని జీఎస్టీ నుంచి మినహాయించాలని ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఎం మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు వీరభద్ర స్వామి పేర్కొన్నారు. స్థానిక బీటీ పక్కీరప్ప భవనంలో గురువారం ఏఐటీయూసీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడు తూ చేనేత కార్మికులకు బ్యాంకులో రుణాలు తక్షణమే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌పోర్టురంగంపై కేంద్రం ప్రభుత్వం విడుదల చేసిన 894 జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. హమాలీలకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 13, 14, 15వ తేదీల్లో అనంతపురంలో నిర్వహించనున్న రాయలసీమ కార్మిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఓబులేశు, కత్తి శ్రీనివాసులు పాల్గొన్నారు.

త్యాగాల ఫలితమే స్వాతంత్య్రం : బీజేపీ

గుంతకల్లుటౌన్: ఎన్నో త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్య్రం వచ్చిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్ రెడ్డి పేర్కొన్నారు. క్విట్ ఇండియా ప్రారంభమై 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరంగ యాత్రలో భాగంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు పట్నం రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న సమర యోధుల అడుగు జాడల్లో నేటి యువత నడవాలని తెలియజేశారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురంధర్, కార్యదర్శి విజయలక్ష్మీ, నియోజకవర్గ కన్వీనర్ కొలిమి శేఖన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రిష్ణమూర్తి, దళిత మోర్చ నాయకులు ఎం రామాంజనేయులు, బీజేవైఎం నాయకులు కొలిమి రామాంజనేయులు, సీనియర్ నాయకులు గోవిందరాజులు పాల్గొన్నారు.

ఎమ్మార్ వ్యాక్సిన్ కోసం పిల్లలతో కిక్కిరిసిన ఆసుపత్రి


వ్యాక్సిన్ కోసం వచ్చిన పిల్లలు, తల్లిదండ్రులు

గుంతకల్లుటౌన్: ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించుకోవడానికి గురువారం ఆసుపత్రికి పిల్లలు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గురువారం పాఠశాలలు బంద్ ఉండటంతో పిల్లలను తీసుకుని తల్లిదండ్రులు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. ఇక్కడ ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు మాత్రమే వ్యాక్సిన్ వేస్తామని ఆసుపత్రి సూపరింటెండెంట్ కమలమ్మ తెలిపారు. ఐదు సంవత్సరాలకు పైబడిన పిల్లలకు పాఠశాలల్లోనే వ్యాక్సిన్ వేస్తారని తల్లిదండ్రులకు చెప్పి పంపారు. సెప్టెంబర్ 8వ తేదీ వరకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తామని తెలిపారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

గంతకల్లుటౌన్: విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ గురువారం విజయవంతమైంది. పట్టణంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయించారు. అనంతరం పొట్టి శ్రీరాములు సర్కిల్‌లో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలు, వసతి గృహాల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐ ఎస్‌ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్ యాదవ్, మురళీకృష్ణ, శ్రీకాంత్, అరీఫ్, ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్షుడు పరమేశ్, నాయకులు శ్రీనివాసులు, కైలాష్, తిక్కస్వామి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతం గా ముగిసింది. ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలను మూసివేయించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నాగరాజు, మణి , తిరుపాల్, మహేశ్, ఆన్వర్, దాదా పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలను గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మూసివేయించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐజిల్లా సహాయ కార్యదర్శి తిరుపాల్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పాఠశాలలను బంద్ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు జగదీష్, వెంకటేశ్, చిన్నా, రాజేశ్‌లు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయండి

వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ రామారెడ్డి, డాక్టర్ సీతారామశర్మ


పత్తిపొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు

పామిడి : వేరుశనగ పంటను విత్తుకోవడానికి ఇది సరైన సమయం కాదని, ప్రత్యామ్నాయ పంటలను సాగుచేయాలని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రామారెడ్డి, కీటక శాస్త్రవేత్త డాక్టర్ సీతారామశర్మ పేర్కొన్నారు. మండలంలోని గజరాంపల్లి, పొగరూరు పొలాలలో సాగు చేసిన పత్తి, వేరుశనగ పంటలను వ్యవసాయాధికారులతో కలిసి వారు గురువారం పరిశీలించారు. ప్ర స్తుతం వర్షాలు సమృద్ధిగా కురిశాయని రై తులు జొన్న, సజ్జ, అలసంద, ఉలవ, పెసర, మినుము పంటలను విత్తుకోవచ్చునన్నారు. వేరుశనగ పంట పూతదశలో ఉన్నందున బోరుబావుల కింద పైర్లకు ఎకరాకు 200 కి లోల జిప్సంను వేసుకోవాలన్నారు. వర్షాధారం పైర్లకు ఊడలు దిగే దశలో జిప్సం వేసుకోవాలన్నారు. జిప్సం వేసుకోవడం వల్ల గింజ పరిమాణంతో పాటు నూనెశాతం ఎక్కువగా వస్తుందన్నారు. అలాగే పత్తిపంట పుష్పించే దశలో ఉందన్నారు. పత్తి పంటకు గులాబీరంగు పురుగు ఆశించిందన్నారు. ఎకరానికి 4 లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పొలంలోని గుడ్డిపూలను, రాలిపోయిన కాయలను కాల్చివేయాలన్నారు. వేపనూనెను నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య, పవన్ కుమార్ రెడ్డి, గుత్తి ఏడీఏ వెంకటసుబ్బారెడ్డి, ఏఈఓ సునీత పాల్గొన్నారు.

తరగతి గదుల్లో దేశాభివృద్ధి నిర్మించబడుతుంది : ఎస్‌ఐ

గుంతకల్లురూరల్: దేశాభివృద్ధి పాఠశాల తరగతి గదుల్లో నిర్మించ బడుతుందని రూరల్ ఎస్‌ఐ బాబాజాన్ పేర్కొన్నారు. దోనిముక్కల రోడ్డులోని కేజీబీవీలో విద్యార్థినులకు 'విద్యా విలువలు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రూరల్ ఎస్‌ఐ బాబాజాన్, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్, రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షుడు పంపయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల తరగతులు ఐఏఎస్, ఐపీఎస్, శాస్త్రవేత్తలు, డాక్టర్లగా మలిచే కర్మాగారాలన్నారు. ఎస్‌ఓ మహమ్మదాబేగం, ఉపాధ్యాయినులు జుగ్నూభాను, రాఘవేంద్రమ్మ, జేవీవీ నాయకులు రంగస్వామి పాల్గొన్నారు.

మట్కాబీటర్ల బైండోవర్

గుత్తి: పట్టణంలో వివిధ కాలనీల్లో మట్కా నిర్వహిస్తున్న 11 మంది బీటర్లను అరెస్ట్ చేసి తహసీల్దారు విజయకుమారి ఎదుట గురువారం బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పట్టణానికి చెందిన రఘు, మహబుబ్‌బాషా, శివశంకర్, షాజహాన్‌తో పాటు మరో ఏడుగురిని బైండోవర్ చేసి రూ.50 వేల పూచీకతుపై విడుదల చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఇళ్లు లేని అర్హుల జాబితాపై గ్రామసభ

కూడేరు: ఇళ్లులేని అర్హుల జాబితాపై మండలకేంద్రంలో గ్రామసభలు నిర్వహించారు. గురువారం కూడేరు పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సభలో పల్స్‌సర్వేలో గుర్తించిన ఇళ్లులేని లబ్ధి దారుల జాబితాను బహిర్గతం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓబుళపతి, తహసీలార్ వసంతలత, హౌసింగ్ ఏఈ రామమూర్తి, ఆర్‌ఐ మురళీ, వీఆర్వో రవికాంత్‌రెడ్డిల స్కూల్ కమిటీ చైర్మన్ కుమ్మర గోవిందు, హౌసింగ్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ వర్క్‌షాపును జయప్రదం చేయండి

ఉరవకొండ: సీమ శ్రామిక జనమేధోమథనంలో భాగంగా ఈ నెల 13, 14, 15వ తేదీల్లో అనంతపురంలో జరిగే రాయలసీమ వర్క్‌షాపును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపప్రధాన కార్యదర్శి మల్లికార్జున పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే రాయలసీమ ప్రాంతీయ శిక్షణా తరగతుల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సీపీఐ మండల కార్యదర్శి వన్నూర్‌సాబ్, సీపీఐ నాయకులు మల్లికార్జున, ఎర్రిస్వామి, పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం


కల్యాణోత్సవంలో దేవేరులతో వేంకటేశ్వరస్వామి

గుంతకల్లుటౌన్: పట్టణంలోని ఆలూరు రోడ్డులో వెలసిన రాఘవేంద్రస్వామి ఆలయంలో గురువారం శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలలో భాగంగా ఉదయం స్వామి వారికి అభిషేకం నిర్వహించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అవరణలో లక్ష్మీ,భూదేవి, వెంకటేశ్వర స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను కొలువుదీ ర్చారు. అర్చకులు వేద మంత్రోచ్చారణ నడుమ కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

విడపనకల్లు: మండలంలోని పెద్దకొట్టాలపల్లి, హావళిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ హావళిగి గ్రామంలో 15 మంది, పెద్దకొట్టాలపల్లి గ్రామంలో 8 మంది ఉపాధ్యాయుల బదిలీపై వెళ్లారన్నారు. బదిలీపై వెళ్తున్న పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో చోరీ

బెళుగుప్ప : మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన వన్నూరుస్వామి ఇంట్లో చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బీరువాను పగులగొట్టి రూ. 10వేలు విలువ చేసే బంగారు కమ్మలను ఎత్తుకెళ్లారు. బాధితుడు ఉపాధి కోసం బెంగళూరుకు నెల క్రితం వలస వెళ్లాడు. గురువారం వచ్చి తలుపులు తీసి చూడగా బీరువా పగులగొట్టినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ నాగస్వామి, హెచ్‌సీ సూర్యనారాయణ గ్రామానికి వెళ్లి విచారించారు. ఈ చోరీ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బాలికల హాస్టల్లో దుప్పట్ల పంపిణీ

కూడేరు : స్థానిక బాలికల హాస్టల్లో దుప్పట్లు పంపిణీ చేశారు. గురువారం హాస్టల్‌లో వార్డెన్ రాధ, సిబ్బంది విద్యార్థులకు అవసరమైన దుప్పట్లు, కార్పేట్‌లు పంపిణీ చేసి అనంతరం మొక్కలు నాటారు.

ఆంధ్రజ్యోతి
మీరు ఆంధ్రజ్యోతిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనల ఇవ్వదలచుకుంటే సంప్రదించండి.
గమనిక : ప్రతి ప్రకటనపై GST 5% అదనం
నాగరాజు
9985921393

నేడు మహారాష్ట్ర అదనపు డీజీపీ రాక

హిందూపురం టౌన్: మహారాష్ట్ర అదనపు డీజీపీ, మాజీ సీబీఐ డైరెక్టర్ లక్ష్మీనారాయణ శుక్రవారం హిందూపురానికి విచ్చేయనున్నారు. శ్రీకంఠపురం వద్ద వివేకానంద మిలినీయం పాఠశాల ప్రారంభోత్సవానికి ఆయన విచ్చేయనున్నట్లు పాఠశాల ఛైర్మన్ బైసానీ రాంప్రసాద్ తెలిపారు. లక్ష్మీనారాయణతో పాటు ఎస్కే యూనివర్శిటీ వీసీ రాజగోపాల్, డీఈఓ లక్ష్మీనారాయణ, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

హిందూపురం టౌన్: విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. గురువారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ చేయించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రైవేటు, ప్రభుత్వ, కార్పొరేట్ విద్యాసంస్థలను మూసివేయించారు. అనంతరం విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, బాబావలీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. వసతి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని, నిత్యావసర ధరలకు అనుకూలంగా మెస్, కాస్మోటిక్, స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ పెంచాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజునియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. హిందూపురంలో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని నిర్మించాలని, ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిసంఘాల నాయకులు పురుషోత్తం, ఈశ్వర్, మహేష్, జగన్నాథ్, హేమంత్, జయచంద్ర, వెంకటేష్, బన్నీ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం చిలమత్తురులో బంద్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలు మూసివేశారు. కార్యక్రమంలో నాయకులు గిరిష్, కార్యదర్శి ప్రకాష్ గణేష్, గంగరాజు సుధాకర్ పాల్గొన్నారు.




హిందూపురం, చిలమత్తూరులో బంద్ నిర్వహిస్తున్న విద్యార్థులు

చిన్నారుల ఆరోగ్యానికి రక్ష.. ఎంఆర్ వ్యాక్సిన్

లేపాక్షి: ఎంఆర్ వ్యాక్సిన్ చిన్నారుల ఆరోగ్యానికి రక్ష అని ప్రభుత్వ వైద్యాధికారి శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం చోళసముద్రం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. పాఠశాలల్లో 353 మంది విద్యార్థులకు టీకాలు వేసినట్లు ఆమె తెలిపారు. ఒకే టీకాతో రెండువ్యాధులను నిర్మూలించవచ్చని, ప్రతి విద్యార్థికి టీకాను తప్పకుండా వేసుకునే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల సహకారంతో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. పాఠశాలకు రాని విద్యార్థులకు రెండవ విడతలో ఇంటి వద్దనే విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది గజేంద్రరెడ్డి, మల్లప్ప, శారద, సౌభాగ్యమ్మ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

విద్యార్థుల అపూర్వ కలయిక

గుత్తి: పట్టణంలోని ఎంఎస్ ఉన్నత పాఠశాలలో 1969వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనం గురువారం జరిగింది. ఉపాధ్యాయులు ప్రసాద్, వందనం, ఇబ్రహీం, లారెన్స్, కృష్ణమూర్తి, ఆంజనేయులు, శిఖామణిలకు పూర్వ విద్యార్థులు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నా తమను పిలిపించి సన్మానించడం గర్వంగా ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులు ఒకరికొకరు పరిచయం చేసుకుని ఆనందంగా విందు చేశారు. కార్యక్రమంలో క్రిష్టప్ప, సాయి ప్రసాద్, శ్యాం, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

జిప్సం పంపిణీ

గుత్తిరూరల్: మండలంలోని యంగన్నపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయ అధికారి వెంకటరాముడు, సర్పంచు సుధాకర్ నాయుడు రైతులకు ఉచితంగా జిప్సం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఉచితంగా జిప్సంను అందజేస్తోందన్నారు.

రైతు సేవలో రెవెన్యూ శాఖ

హిందూపురం రూరల్: మండల పరిధిలోని సంతేబిదనూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం మండల రెవెన్యూ సిబ్బంది రైతుసేవలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు డిప్యూటీ తహసీల్దార్ షైనుద్దీన్ హాజరై మాట్లాడారు. ఇక మీదట రైతులు భూముల పట్టాదారు పాసుపుస్తకాలకు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, రోజుల తరబడి వేచి చూడక గ్రామసభల్లో దరఖాస్తు చేసుకుంటే వెంటనే స్పందించి ఈ పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేసేలా ప్రభుత్వం సదుపాయం కల్పిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో 15మంది రైతులు కొత్త పాసుపుస్తకాల కోసం దరఖాస్తు చేసుకోగా వెంటనే డీటీ స్పందించి ఐదుగురు రైతులకు ఈ పట్టాపాసుపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహప్ప, ఆర్ఐ రామాంజినేయులు, వీఆర్వోలు సిద్దేశ్వర్, మద్దిలేటి, అశ్వర్థప్ప, శ్రీనివాసులు, నాగమణి, ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: రైతుసేవల రెవెన్యూ శాఖల కార్యక్రమంలో భాగంగా మండలంలోని సోమఘట్టలో గురువారం రెవెన్యూ సిబ్బంది గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అడంగల్‌లో మార్పులు, కొత్త పట్టాదారు పాసు పుస్తకాల కోసం రైతులు వినపతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇబ్రహీంసాబ్ ఆర్ఐ బిలాల్, వీఆర్ఓ రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

లేపాక్షి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు సేవల రెవెన్యూ కార్యక్రమం కల్లూరు గ్రామంలో తహసీల్దార్ ఆనంద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల సమస్యలు తీర్చేందుకు ఈ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అర్జీల రూపంలో సమర్పించుకోవాలని సూచించారు. పట్టాదార్ పాసుపుస్తకాల కోసం 8, మార్పిడికోసం 2, ఆధార్ అనుసంధానం కోసం 6, భూ సర్వేకోసం 6 ఫిర్యాదులందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మురళి, ఇన్‌చార్జి వీఆర్ఓ రవీంద్రరెడ్డి, వెలుగు సర్వేయర్ రాము, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

గుత్తి: పట్టణంలోని ఇలాహి ఫంక్షన్ హాల్‌లో పైలా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, మాజీ జడ్పీ టీసీ సభ్యుడు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో గురవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గురువారం బెంగళూరుకు చెందిన కంటి ఆస్పత్రి వైద్యులు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు సయ్యద్, శ్రావణిలు రోగులకు కంటి పరీక్షలు చేపట్టారు. 120 మంది రోగులకు వైద్య పరీక్ష చేసి, 40 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు.

చెరుకు ఆక్రమణలకు వర్తించని ఇళ్ల క్రమబద్ధీకరణ పథకం

హిందూపురం టౌన్ : ప్రభుత్వం ఇటీవల పట్టణాల్లో నిరుపేదలెవరైనా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని ఇల్లు నిర్మించుకుంటే అలాంటి వాటికి క్రమబద్ధీకరణ చేయాలని జీఓ విడుదల చేసింది. అయితే హిందూపురంలో ఇది ప్రయోజనం ఇవ్వలేదని ఇటు అధికారులు, అటు ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్నవారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2014 జనవరి1 లోపు స్థలాన్ని ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకుని ఉంటే అలాంటి వాటికి వంద గజాల లోపు అక్కడున్న మార్కెట్ విలువలో ఏడున్నర శాతం చెల్లించి క్రమబద్ధీకరణ చేయించుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా 300 గజం లోపైతే 15శాతం ఆపైన 500 గజాల వరకు 30శాతం వసూలు చేసి క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం ఈ యేడాది రెవెన్యూ శాఖ జీఓ 135ని జారీచేసింది. ఈ పథకం కింద ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని ఇల్లు నిర్మించుకుని ఉంటే అలాంటి వారికి ఎంతగానో ప్రయోజనమని చెప్పవచ్చు. కానీ హిందూపురం పట్టణ పరిధిలో ఆక్రమించుకుని ఇల్లు నిర్మించుకున్న స్థలాలన్నీ ఇరిగేషన్‌కు సంబంధించినవే. ముఖ్యంగా సూరప్పకుంట, కొట్నూరు చెరువు, మరువవద్ద ఆక్రమించుని ఇల్లు నిర్మించుకున్నారు. వీరికి ఈ పథకం వర్తించదని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కూడా తెలియజేస్తున్నారు.

పట్టణంలో మున్సిపాలిటీ, రెవెన్యూ స్థలాలు ఎక్కడా ఆక్రమించుకోలేదని, ఇప్పటికే దీనిపై గూగుల్‌మ్యాప్ ద్వారా పరిశీలిస్తున్నారు. అయితే ఎక్కడైనా అలాంటివి ఉంటే నవంబర్ 23లోపు దరఖాస్తులు అందజేయాల్సి ఉంటుంది. కానీ హిందూపురంలో 600ఇళ్ల వరకు ఆక్రమణలు ఉన్నా అవన్నీ చెరువు స్థలాలు కావడంతో ఈ పథకం వర్తించదని అధికారులు చెబుతున్నారు. దీంతో ప్రభుత్వం ప్రత్యేకంగా జీఓ జారీచేసి ఇల్లు క్రమబద్ధీకరణ తీసుకొచ్చినా కానీ హిందూపురం పట్టణానికి ఇది ఏమాత్రం ప్రయోజనం లేదని తెలుస్తుంది.

రెవెన్యూ, మున్సిపల్ స్థలాల ఆక్రమణలు లేవు
- విశ్వనాథ్, తహసీల్దార్

ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఇల్లు క్రమబద్ధీకరణ పథకంలో హిందూపురానికి ప్రయోజనం లేదని తెలుస్తోంది. ముఖ్యంగా ఇక్కడున్న రెవెన్యూ, మున్సిపల్ స్థలాల్లో ఎవరూ ఆక్రమించుకుని ఇల్లు నిర్మించుకోలేదు. 590 ఇళ్ల వరకు చెరువులకు సంబంధించి స్థలాల్లో ఇళ్లను నిర్మించుకున్నారు. అయితే ఈ పథకం కిందకు ఆ ఇళ్లు వర్తించవు.


లోకల్ గైడ్

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బటాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.220.00, (బైవోల్టీన్) 320.00,గరిష్ఠం(సీబీ)370.00,(బైవోల్టీన్) 475.00, సగటు (సీబీ) 302.00, (బైవోల్టీన్) 388.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నక్షత్రం -2, **విష్ణు** - ఫిదా, **గురునాథ్**- గౌతమ్‌నంద, **అమృత్** - దండుపాళ్యం
లక్ష్మి - దువ్వాడ జగన్నాథం, **బాలాజీ** - స్పైడర్‌మెన్

జూదరుల అరెస్ట్

చిలమత్తూరు: మండలంలోని పాతచామాలపల్లిలో 10 మంది పేకాట జూదరులను అరెస్టు చేసినట్లు చిలమత్తూరు ఎస్ఐ జమాల్ భాష తెలిపారు. వారి వద్ద నుంచి రూ.8800 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

చిలమత్తూరులో 18.6 మిల్లీమీటర్ల వర్షం

చిలమత్తూరు: మండలంలో బుధవారం రాత్రి తేలికపాటి వర్షం కురిసింది. చిలమత్తూరులో 18.6 మి.మీటర్లు నమోదైనట్లు తహసీల్దార్ ఇబ్రహీం తెలిపారు. ఈ వర్షం వల్ల మండలంలో ఎండిపోతున్న వేరుశనగ, మొక్కజొన్న పంటలకు తాత్కాలికంగా మేలు జరిగింది.

నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా చిరంజీవి



నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా చిరంజీవిని ఎంపిక చేసినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటా సత్యం తెలిపారు. గురువారం హిందూపురంలో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ అధ్యక్షురాలిగా రాధ, పట్టణమైనార్టీ మహిళ అధ్యక్షురాలిగా షేక్ ఫరిదాను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలను అందజేశారు. అదే విధంగా ఏబీవీపీ ఎస్కే యూనివర్సిటీ అధ్యక్షుడు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రకీబ్ అనుచరులతో కలిసి ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

కుట్టుమిషన్ల పంపిణీ

హిందూపురం టౌన్: రోటరీక్లబ్ ఆధ్వర్యంలో స్థానికంగా పేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. గురువారం రోటరీక్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రెండు కుట్టుమిషన్లు అందజేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్, ఇన్నర్‌వీల్ అధ్యక్షురాలు ఏలిజబెత్, నాగరాజరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కుట్టుమిషన్లు అందజేస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

బీజేవైఎం ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు

హిందూపురం టౌన్: భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని 18,19,20 వార్డుల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భవతులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, గర్భవతులు, బాలింతలకు అందిస్తున్న పథకాలపై తెలియజేశారు. అయితే అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో మహిళా యువ మోర్చా రాష్ట్ర కోశాధికారి గీతాంజలి, భాగ్యలక్ష్మీ, నాగేంద్రమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కుంటుబడిన కుటుంబ నియంత్రణ

శస్త్ర చికిత్సల కోసం 160 మంది నిరీక్షణ - అనుభవం లేని వైద్యులు లేకపోవడమే కారణమా?

హిందూపురం అర్బన్: పురం ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ కుంటుపడింది. ఆపరేషన్లు జరుగకపోవడంతో బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. హిందూపురంలో దాదాపు 160 మంది వరకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌కోసం నిరీక్షిస్తున్నారు. గతంలో ప్రతి రోజు 5 పుంచి 8 దాక హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో కు.ని ఆపరేషన్‌లు ఇంతకు ముందు జరిగేవి. అయితే ప్రస్తుతం కు.ని ఆపరేషన్‌లు చేసేందుకు శస్త్రచికిత్సలు నిర్వహించే వైద్యులు లేకపోవడంతోనే నిలిచిపోయినట్లు తెలుస్తోంది. కు.ని ఆపరేషన్ చేయించుకునే వారు ముందుగానే హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పేరు నమోదు చేసుకోవాల్సి ఉంది. దీని ప్రకారం వైద్యులు ముందుగానే ఏ రోజు కు.ని ఆపరేషన్‌కు రవాలో తెలియజేస్తారు. అయితే నెల రోజులుగా పురంలో కు.ని వైద్యసేవలు నిలిచిపోయాయి. అయితే ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న వైద్యులు కు.ని ఆపరేషన్‌చేయడంలో అనుభవం లేకపోవడమో, లేక ఆపరేషన్‌లు చేయాలంటే భయమో తెలియదు కానీ ఆపరేషన్‌లు మాత్రం కుంటుబడ్డాయి. కు.ని ఆపరేషన్‌లపై ఇటీవల అనంతపురం వైద్య కళాశాలలో 15 రోటుల పాటు శిక్షణ తీసుకున్నారు. సాధారణంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ఫెయిల్ అయితే దేశవ్యాప్తంగా సమస్య తలెత్తుతుందని భావించి వైద్యులు ఆపరేషన్‌లు చేయడానికి వెనుకాడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆలస్యం అవుతున్నట్లు ఆసుపత్రి వర్గాలే చర్చించుకుంటున్నారు. దీంతో బాలింతలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆపరేషన్‌చేయించుకోవాలంటే రూ. 15వేలదాక ఖర్చు అవుతుంది. అదే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకుంటే ప్రభుత్వమే ఉచితంగా చేయించి రూ. వేయి పారితోషికం అందిస్తుంది. ఆసుపత్రి కు.ని నిలిచిపోయిన అంశంపై అభివృద్ధి కమిటీ చైర్మెన్ జెఇ వెంకటస్వామి మాట్లాడుతూ కు.ని నిలిచిపోయిన మాట వాస్తవమేనని ఈ విషయంపై కలెక్టర్, డిఎంహెచ్ఓకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



కుటుంబ నియంత్రణ వార్డు ఇదే

చర్యలు తీసుకుంటాం

హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో కు.ని ఆపరేషన్‌లు జరిగే విధంగా సూపరింటెండెంట్‌తో చర్చించి చర్యలు తీసుకుంటాం. వైద్యులందరికీ ఆపరేషన్‌లపై శిక్షణ ఇచ్చాం. అనుభవం ఉన్న వారిని డిప్యుటేషన్ వేయడానికి ప్రయత్నిస్తాం.

- వెంకటరమణ, డీఎంఅండ్‌హెచ్‌ఓ

ఈ స్థలం మున్సిపాలిటీదే

హిందూపురం అర్బన్: పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో మున్సిపాలిటీ స్థలాల్లో కొంత మంది దర్జాగా కబ్జాలు చేస్తున్నారు. దీంతో ఈ నెల 9 ఆంధ్రజ్యోతి దినపత్రికలో కబ్జాలు... అక్రమ నిర్మాణాలు అనే శీర్షిక వెలువడిన విషయం విదితమే. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ మున్సిపల్ స్థలాలను గుర్తించి ఎక్కడైనా ఆక్రమణలు జరిగి ఉంటే వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని అక్కడ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్థానిక శ్రీకంఠపురం మారెమ్మ దేవస్థానం వద్ద ఆక్రమణ చేసుకోవాలని ప్రయత్నించడంతో విషయం తెలుసుకున్న కమిషనర్ ఆ స్థలంలో వెంటనే ఈ స్థలం మున్సి పాలిటీది అన్న బోర్డును ఏర్పాటు చేశారు. అదే విధంగా మున్సిపల్ స్థలాలు ఎవరైనా ఆక్రమించాలని చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అంగన్‌వాడీ నూతన భవనం ప్రారంభం

లేపాక్షి: మండల పరిధిలోని బిసలమానేపల్లి పంచాయితి రాజీవ్ కాలనీలో గురువారం సీడీపీఓ అధ్యక్షతన నూతన అంగనవాడి భవనం ప్రారంభానికి ఎంపీపీ హనూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడిల ద్వారా కేంద్రాలకు వచ్చే పిల్లలకు పౌష్టికాహారంతో పాటు మంచి చదువును అందించాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాలక్క, గ్రామస్తులు పాల్గొన్నారు.


చిన్నారులతో మాట్లాడుతున్న ఎంపీపీ

విద్యుత్ శాఖ అధికారుల స్పెషల్‌డ్రైవ్

చిలమత్తూరు: విద్యుత్‌చౌర్యం నియంత్రణ చేయడంలో భాగంగా హిందూపురం విద్యుత్ శాఖ డిఈ శేషగిరిరావు ఆధ్వర్యంలో గురువారం చిలమత్తూరు మండలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్‌డ్రైవ్‌లో ఏడిఈలు రామకృష్ణ, చంద్రశేఖర్ రవిప్రసాద్, విజయ్‌రాజులతోపాటు 60 మందిసిబ్బంది పాల్గొన్నారు. బృందాలుగా విడిపోయి మండల వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో డిఈ విలేఖరులతో మాట్లాడారు. విద్యుత్ చోరీ అక్రమంగా విద్యుత్ వాడకానికి సంబంధించి మండలంలో 550 కేసులు నమోదు చేశామన్నారు. మండల వ్యాప్తంగా రూ.3.6 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న డీఈ

సూపరింటెండెంట్‌ను సన్మానించిన రోటరీక్లబ్ సభ్యులు

హిందూపురం టౌన్: తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలను విజయవంతంగా ముగించిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, చిన్న పిల్లల వైద్యులు కేశవులను రోటరీక్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ సభ్యులు మాట్లాడుతూ చిన్నపిల్లలకు వైద్యం అందించడం తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించడంపై కేశవులను అభినందించారు. ఆయన చేస్తున్న సేవలు అమోఘమన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు రాజశేఖర్, రమేష్, వరదరాజులు, ఆదినారాయణ, క్రిష్ణమోహన్, అశ్వర్థరెడ్డి, వెంకటరమణ, రామచంద్రారెడ్డి, ఓబులకొండయ్య, వెంకటేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


కేశవులను సన్మానిస్తున్న దృశ్యం

ఊరికి వెళ్లే యజమానుల ఇళ్లకు సీసీ కెమెరాలు : డీఎస్పీ

హిందూపురం టౌన్: పట్టణవాసులు ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో పోలీసులకు సమాచారం అందిస్తే వారి ఇళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని డీఎస్పీ కరీముల్లాషరీఫ్ తెలిపారు. గురువారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ హిందూపుర పట్టణంలో లాక్ట్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్) యాప్ ఏర్పాటు చేయడం జరిగిందని దీన్ని పట్టణప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణాల్లో జరుగుతున్న చోరీలకు అడ్డుకట్ట వేయడానికి ఈ యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. పట్టణంలోని ప్రజలు గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళితే ఎల్‌హెచ్ ఎంఎస్ యాప్ వస్తుందని దానిని డౌన్‌లోడ్ చేసుకుంటే పోలీసుయాప్ వస్తుందన్నారు. అందులో ఈ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అలాంటి వారు ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో మూడు గంటలు ముందుగా ఈ యాప్‌లో నమోదు చేస్తే పోలీసులు మీ ఇంటి వద్దకు వచ్చి సీసీ కెమరాను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా మీ వస్తువులకు భద్రత ఉంటుందన్నారు. సీసీ కెమరాకు వైఫై కనెక్షన్ ఉంటుందన్నారు. అనంతపురంలో దీనిని ఏర్పాటు చేయడం జరిగిందని తరువాత హిందూపురంలో దీనిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా దొంగలు ఇంటిలోకి ప్రవేశిస్తే టూటౌన్‌పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంకు సమాచారం వస్తుందన్నారు. హిందూపురంకు ఏడు కెమరాలు కేటాయించారని ఎవరైనా ఉన్నత కుటుంబాలకు చెందిన వారు ఇలాంటి సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకుంటే మిగిలిన వారికి కూడా ఉపయోడపడతాయన్నారు. దీనిని పట్టణప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీని ద్వారా నేరాల అదుపునకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో సీఐలు మధుభూషన్, ఇదుర్‌బాషాలు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న డీఎస్పీ కరీముల్లా షరీఫ్

సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి : చైర్‌పర్సన్

హిందూపురం టౌన్: అధికారుల దృష్టికొచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అధికారులకు సూచించారు. గురువారం డైయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమంలో భాగంగా పలు సమస్యలను పట్టణ ప్రజలు ఫోన్ ద్వారా ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని సమస్యలను క్షేత్ర సాయికి వెళ్ళి అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారుల పాల్గొన్నారు.

అహ్మద్ పటేల్ విజయంపై హర్షం

హిందూపురం అర్బన్: అహ్మద్‌పటేల్ విజయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటా సత్యం మాట్లాడుతూ గురురాత్‌లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా అహ్మద్ పటేల్ విజయం బీజేపీకి గుణపాఠమన్నారు. ప్రస్తుతం కేంద్రంలో జరుగుతున్న పరిణామాలు దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరుపై ప్రజలు విసుగెత్తారని ఈ విజయం రుజువు చేసింది. రాబోవు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖ్యామని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా నంద్యాల ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరుపున ప్రచారం చేయడానికి దాదాపు 50 మంది నాయకులు, కార్యకర్తలు పురం నుంచి భయలు దేరుతున్నారన్నారు. కార్యక్రమంలో పురం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బాలాజీ మనోహర్, పట్టణాధ్యక్షుడు నాగరాజు, పిసిసి కార్యదర్శులు ఇందాద్, ఆదిమూర్తి, నాయకులు శైవలీరాజశేఖర్, చంద్రశేఖర్, జబీ, రహమత్, మహబూబ్‌భాష, క్రిష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మల్బరీ సాగు చేసే రైతులకు రాయితీలు

చిలమత్తూరు: మల్బరి సాగు చేసి పట్టు పురుగులను పెంచే రైతులకు ప్రభుత్వం పలు ప్రోత్సాహక రాయితీలు అందిస్తోందని పట్టు పరిశ్రమ సహాయ సంచాలకులు నాగ రంగయ్య పేర్కొన్నారు. చిలమత్తూరు మండలంలోని ఆరుమాకులపల్లి, తుమ్మలకుంటపట్టి, కాపుచెన్నంపల్లి, చిలమత్తూరు, చేనేపల్లి, గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. మల్బరి సాగు క్షేత్రాలను పట్టు పురుగుల పెంపకం షెడ్లను పరిశీలించారు. రైతులతో పట్టుపురుగుల పెంపకంలో పాటించాల్సిన మెలుకువలు గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే రాయితీలను పట్టురైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మల్బరీ ఆసగుకోసం రూ. 10500 రాయితీ అందిస్తుందన్నారు. ట్రీ ప్లాంట్ పద్ధతిలో మల్బరీ సాగు చేసే రైతులకు ఎకరాకు రూ. 25 వేలు అందిస్తుందన్నారు. రేరింగ్ షెడ్ల నిర్మాణం కోసం సైజును బట్టి రూ.1.75 లక్షల నుంచి రూ. 2.75 వేల వరకు రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పట్టపరిశ్రమ అధికారి వెంకటరమణ, హనుమరెడ్డిలు టెక్నికల్ అధికారి రమణరెడ్డి పాల్గొన్నారు.


మల్బరీ పంటను పరిశీలిస్తున్న ఏడీ నాగరంగయ్య

ఆంధ్రజ్యోతి
మీరు ఆంధ్రజ్యోతిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనల ఇవ్వదలచుకుంటే సంప్రదించండి.
గమనిక : ప్రతి ప్రకటనపై GST 5% అదనం
రమేష్
9703618698

పాలపాటిదిన్నెకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

కదిరి అర్బన్ : శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శనివారం నల్లచెరువు మండలం పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దర్శనం కోసం వెళ్ళే భక్తుల కోసం కదిరి డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డీఎం సూర్యనారాయణ తెలిపారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని పది ప్రత్యేక బస్సులతో ప్రతి 15 నిమిషాలకు ఒక సర్వీసు నడుపుతున్నట్లు తెలిపారు. 50 మంది ప్రయాణికులు ఉంటే ఫోన్ నెం. 9959225892కు సంప్రదిస్తే ప్రత్యేక బస్సు కేటాయిస్తామన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం


తనకల్లులో ఎస్ఎఫ్ఐ ర్యాలీ, ఏఐఎస్ఎఫ్ బైఠాయింపు, నంబులపూలకుంటలో మానవహారం

కదిరి అర్బన్ : విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు గురువారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. స్థానిక కాలేజీ సర్కిల్‌లో విద్యార్థులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలన్నారు. జీవో నెంబర్ 14ను రద్దు చేసి మాతృభాషలోనే విద్యాబోధన కొనసాగించాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు రాజేంద్రయాదవ్, కుమార్‌నాయుడు, మహేష్‌నాయుడు, బాబ్‌జాన్, కమ్మగిరి మంజునాథ్ ప్రవీణ్, చరణ్, రేవంత్, శివ, దినేష్, నాగేష్, ప్రశాంత్, ప్రసాద్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లులో.. స్థానికంగా గురువారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు తరగతులు బహిష్కరించి బంద్ పాటించారు. విద్యా సమస్యల పరిష్కారానికి బంద్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు నిజాంబాషా, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్‌కుమార్, బాబాఫక్రోద్దీన్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని, అన్ని విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కదిరి డివిజన్ కార్యదర్శి మస్తాన్‌వలి, తనకల్లు మండల ఉప కార్యదర్శి మునాఫ్, కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, బాలికల అధ్యక్షురాలు సాజిదాబాను, సుమలత, కదిరి డివిజన్ ప్రెసిడెంట్ అశోక్‌కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, మస్తాన్, అంజి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువులో.. స్థానికంగా గురువారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తరగతులు బహిష్కరించి స్వచ్ఛందంగా బంద్ పాటించారు. అన్ని విద్యా సంస్థలు బంద్ పాటించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని, అందుకోసం సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు అశోక్, అంజాద్, అంజి, నవీన్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే బాబాఫక్రోద్దీన్, నాగరాజు, నిస్సార్ పాల్గొన్నారు.

నంబులపూలకుంట : విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు బంద్ చేయించారు. మూడురోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తాలుకా కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ గ్రామాల్లో మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను పునఃప్రారంభించాలని, హాస్టళ్లను కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను మంజూరు చేయాలన్నారు. జూనియర్ కాలేజీల్లో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రామాంజులు, అంజి, హరి, సూరి, వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
localguide

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.25, టమోటా 35, బెండ 42, బీరకాయ 35, కాకరకాయ 45, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 80, ముల్లంగి 40, పచ్చిమిర్చి 50, ఉర్లగడ్డ 25, కోసుగడ్డ 30, మునగ 50, క్యాప్సికమ్ 60, ఉల్లిపాయలు 40

కదిరి సినిమాలు

సంగం - లై, రాధిక - నేనే రాజు నేనే మంత్రి
వేమల - పిదా , మౌనిక - జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా శుక్రవారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.


అడపాలవీధిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

చోరీలు, కిడ్నాప్‌లపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

కదిరి టౌన్ : పట్టణ ప్రజలు చోరీలు, కిడ్నాప్‌లపై అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్ఐ సహదేవరెడ్డి పేర్కొన్నారు. గురువారం అడపాలవీధిలో ప్రజలకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వార్డుల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పిల్లలను ఒక్కరినే పాఠశాలలకు పంపకుండా తల్లిదండ్రులు వదిలి, సాయంత్రం మళ్లీ తీసుకెళ్లాలన్నారు. ఊర్లకు వెళితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

డ్రైనేజీల్లో పూడిక తొలగింపు


మురుగు కాల్వల్లో పూడిక తొలగించిన దృశ్యం

నల్లచెరువు : స్థానికంగా పలు కాలనీల్లో డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను అధికారులు గురువారం శుభ్రం చేయించారు. చిన్నపాటి వర్షం వస్తే రోడ్డంతా మడుగులా తయారయ్యేది. యేళ్ల తరబడి అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో.. వర్షాకాలంలో ప్రయాణికులతో పాటు స్థానికులు, వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గురువారం ఆంధ్రజ్యోతిలో 'బురద స్టాండ్' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎంపీడీఓ మక్బుల్‌బాషా, ఆర్‌అండ్‌బీ ఏఈ మధుసూదన్ స్పందించారు. నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేశారు. దీంతో నిల్వ ఉన్న నీరు సాఫీగా పోవడానికి మార్గం సుగుమమైంది. దీంతో బస్టాండ్ కూడలిలో ప్రజలు, ప్రయాణికులు, వ్యాపారులు ఊపిరిపీల్చుకున్నారు.

రోడ్డు తవ్వి వదిలేశారు..

తనకల్లు : స్థానికంగా జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కాంట్రాక్టర్ రోడ్డు తవ్వేశాడు. కంకర పరచి రెండు నెలలు కావస్తున్నా ఇంత వరకు పనులు చేపట్టలేదు. దీంతో చినుకు రాలిందంటే బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్‌లో నీళ్లు నిలిచి చిత్తడిగా మారిపోతోంది. రోడ్డు దాటి అవతలివైపున ఉన్న దుకాణాల్లోకి వెళ్లాలంటే జనం సర్కస్ ఫీట్లు చేయక తప్పదు. కొనుగోలు దారులు ఎవరూ రావడం లేదని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. అంబేద్కర్ సర్కిల్‌లో ప్రయాణికులు నీళ్లలోనే బస్సు దిగాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు పూర్తి చేయించాల్సిన కోరుతున్నారు.


అంబేద్కర్ సర్కిల్‌లో నిలిచిన బురదనీరు

పక్కా గృహాల కోసం దరఖాస్తులు

తలుపుల : స్థానికంగా గురువారం నిర్వహించిన గ్రామసభలో ప్రజలు పక్కా గృహాల కోసం అధిక సంఖ్యలో సుమారు 410 దరఖాస్తులు అందజేశారు. తలుపుల, పులిగుండ్లపల్లి గ్రామ సచివాలయాల్లో సర్పంచులు ఫయాజ్ అహ్మద్, పీరమ్మల అధ్యక్షతన అధికారులు పక్కా గృహాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు నిర్వహించారు. తలుపులలో ప్రజాసాధికార సర్వే ప్రకారం 884 గృహాలు ఉన్నాయి. అదనంగా 410 మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పులిగుండ్లపల్లిలో 151 పక్కా గృహాలు ఉండగా.. 55 మంది అర్హులను ఎంపిక చేసినట్లు చెప్పారు. కేవలం 8 మంది దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి, హౌసింగ్ ఏఈ కులచంద్రారెడ్డి, ఈశ్వరయ్య, చంద్రానాయక్ పాల్గొన్నారు.

చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరం : సీడీపీఓ

కదిరిఅర్బన్ : చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలే శ్రేయస్కరమని ఐసీడీఎస్ కదిరి పడమర ప్రాజెక్టు సీడీపీఓ ఫర్జానా పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని గాంధీనగర్, అమీన్‌నగర్ -1 అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి తల్లిపాలే ముఖ్యమన్నారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు సూచనలు, సలహాలిచ్చారు. ముర్రుపాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. ఏఎన్ఎం శాంతి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రులలోనే పురుడు పోసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ, కార్యకర్తలు భాగ్య, ఆదెమ్మ, శాంతి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న సీడీపీఓ, అంగన్‌వాడీలు

కొనసాగుతున్న రెవెన్యూ గ్రామసభలు


నంబులపూలకుంట గ్రామసభకు హాజరైన అధికారులు, రైతులు

నంబులపూలకుంట : మండలంలోని తిమ్మమ్మ మర్రిమాను గ్రామంలో మండల అధికారులు రైతుసేవలో రెవెన్యూ గ్రామసభలను గురువారం నిర్వహించారు. భూములకు సంబంధించి 1 బీ, అడంగల్, పాసుపుస్తకాల కోసం గ్రామసభలో దరఖాస్తు చేసుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఎదురుదొన గ్రామ రైతుల నుంచి నాలుగు వినతులు వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఓ జయరాములు, ఆర్ఐ మురళీనాయక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండలంలోని కదిరిపూలకుంట గ్రామంలో రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని గురువారం తహసీల్దార్ ఏ కళావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. భూ సమస్యలు, 1బీ, అడంగల్, స్కెచ్, పాసుపుస్తకం మార్పులు, చేర్పులు తదితర సమస్యలపై రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐలు సూరన్న, దివ్య, వీఆర్ఓ మల్లికార్జున, సర్వేయర్ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉచిత యోగా శిక్షణ తరగతులు

కదిరి అర్బన్ : పట్టణంలో శనివారం నుంచి పది రోజుల పాటు శ్రీ సత్యసాయి ధ్యానమందిర్ ఆధ్వర్యంలో పది రోజుల పాటు ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు గురూజీ బ్రహ్మనాయుడు తెలిపారు. అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు రేడియేషన్ టెక్నాలజీ ద్వారా తయారు చేసిన మందులు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. 14 నుంచి 80 సంవత్సరాల వయసున్న స్త్రీ, పురుషులు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. పట్టణంలోని అడపాలవీధిలో షిర్డిసాయిస్కూల్, రౌండ్‌బిల్డింగ్ ఎదురుగా ఉన్న రీఫ్రెష్ యోగాసెంటర్, కోనేరు దగ్గర ఉన్న సాయి బ్రహ్మ హైస్కూల్‌లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు యోగా శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. వివరాలకు 9502540536, 9492857525 సెల్ నెంబర్లకు సంప్రదించాలని గురూజీ కోరారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వాహనాల తనిఖీ

కదిరి రూరల్ : కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి ప్రధాన రహదారిలో గురువారం రూరల్ ఎస్ఐ వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఆర్సీ, రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తున్న 12 మందికి జరిమానా వేసినట్లు తెలిపారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సురేంద్ర, కానిస్టేబుల్ రాజేంద్ర, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్

ప్రతిభకు పేదరికం అడ్డుకాదు

- ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్

కదిరి రూరల్ : ప్రతిభకు పేదరికం అడ్డుకాదని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించడం ఖాయమని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఏనుగుల చైతన్యమురళి పేర్కొన్నారు. గురువారం కదిరి రూరల్ మండలం కాళసముద్రం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సదస్సులో ఆయనతో పాటు ఏపీ స్టడీ సర్కిల్ మాజీ డైరెక్టర్, డాక్టర్ ఎన్ శిద్దోజీరావు, కదిరి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఎస్ఐ క్రిష్ణమూర్తి, ప్రిన్సిపాల్ కృపాకరన్, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది హాజరయ్యారు. తాము కూడా సంక్షేమ పాఠశాలల్లో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగామని చెప్పారు. కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులు, గురువులతో పాటు పాఠశాలకు కూడా మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్


ఉబ్బరవాండ్లపల్లిలో వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

తలుపుల : మండలంలోని బండ్లపల్లి, నూతనకాలువ పంచాయతీ పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో గురువారం ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీరామ్ పర్యవేక్షించారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ తప్పని సరిగా 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు బాల, బాలికలకు వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ జోసఫ్, వైద్య సిబ్బంది రాజేశ్వరి, విజయ, రామచంద్ర, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాపాగ్ని మడుగులకు వేసిన ఆయిల్ ఇంజన్లు తొలగించాలి


తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

తనకల్లు : మండలంలోని కొర్తికోట గ్రామానికి చెందిన పలువురు రైతులు గురువారం టీడీపీ నాయకుడు మంజునాథ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. పాపాగ్ని నదిలోని మడుగు నీటిని ఆయిల్ ఇంజన్లతో అక్రమంగా తోడుకోవడాన్ని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ సమీపంలోని పాపాగ్ని నది మడుగు నీటిలో రజకులతో పాటు స్థానికులు బట్టలు ఉతుక్కోవడానికి ఉపయోగిస్తున్నారు. దీంతో పాటు కొర్తికోట, కొండవెనుకపల్లి, మంగదిన్నెపల్లి గ్రామాలకు చెందినపశువులు నీళ్ళు తాగడానికి కూడా మడుగు ఉపయోగపడుతోందని చెప్పారు. ఇటీవల చిత్తూరు జిల్లా మొలకలచెరువు మండలం, కాలవపల్లికి చెందిన ఖాజాపీర్ అనే రైతు అక్రమంగా మడుగుకు ఆయిల్ ఇంజన్ బిగించి 500 మీటర్ల పైపులైన్ ఏర్పాటు చేసుకుని నీటిని తోడేస్తున్నాడన్నారు. దీంతో పశువులకు నీళ్ల కరువయ్యాయన్నారు. మరోవైపు బట్టలు ఉతుక్కోవడానికి నీళ్ళు దొరక్క ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే ఆయిల్ ఇంజన్ తొలగించాలని కోరారు. రైతు ఫిర్యాదుతో తనకల్లు పోలీసులు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోకుండా గ్రామస్థులపై కేసులు నమోదు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఎంపీడీఓ రమేష్‌బాబు, ఈఓఆర్డీ ఆదినారాయణ సంబంధిత తహసీల్దార్ లక్ష్మేనాయక్‌తో చర్చించారు. మైనర్ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పాపాగ్ని నదిలో ఏ ఒక్కరూ కూడా ఆయిల్ ఇంజన్లు కాని, విద్యుత్ మోటార్లు కానీ ఏర్పాటు చేయడానికి వీలు లేదని, వెంటనే వాటిని తొలగించాలని ఏఎస్ఐ బాలరాజుకు ఆదేశాలు జారీ చేశారు. విషయం తెలుసుకున్న మైనర్ ఇరిగేషన్ చెన్నకేశవరెడ్డి తమ సిబ్బందిని పంపించి పాపాగ్నిలో అక్రమంగా బిగించిన ఆయిల్ ఇంజన్‌లను తొలగించడానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. దీంతో కొర్తికోట గ్రామస్తులు వెనుతిరిగి వెళ్లిపోయారు. ఈ విషయంలో న్యాయం జరగకపోతే కలెక్టర్‌ను సంప్రదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కొర్తికోట గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థినుల ఆత్మరక్షణ కోసం కరాటే : హెచ్ఎం


కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

కదిరి టౌన్ : విద్యార్థులు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతమ్మ పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో విద్యార్థినులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. కరాటే నేర్చుకుంటే శారీరక దృఢత్వంతో పాటు ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా విద్యార్థినీ విద్యార్థులకు కరాటే నేర్పిస్తామన్నారు. నల్లచెరువు, కదిరి, తనకల్లు, ఓడీసీ, నల్లమాడ, ముదిగుబ్బ పాఠశాలల్లో విద్యార్థులకు కరాటే నేర్పుతున్నట్లు కరాటే మాస్టర్‌లు షేక్షావలి, షాకీర్ తెలిపారు. కథాస్, నాన్‌చాక్, స్టిక్స్‌లాంటి కరాటే శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దాదాపు 250 మంది విద్యార్థినులు కరాటే శిక్షణ పొందుతున్నట్లు వారు తెలిపారు. కథాస్ నేర్చుకున్న వారికి జిల్లా కరాటే అధ్యక్షుడు ఏ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు అందజేస్తున్నట్లు కరాటే మాస్టర్ తెలిపారు.


రాఘవేంద్రస్వామి రథం ఊరేగింపు, హాజరైన మహిళలు



వైభవంగా రాఘవేంద్ర స్వామి రథం ఊరేగింపు

కదిరి టౌన్ : కదిరి పట్టణంలోని రాఘవేంద్రస్వామి ఆలయంలో మఠం సిబ్బంది రాఘవేంద్రస్వామి 346 వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం స్వామివారికి నిర్మాల్య విసర్జన, పంచామృతాభిషేకం, పాదపూజ, తులసి అర్చన, హస్తోదకం పూజలు నిర్వహించారు. మంత్రాలయంలో స్వామివారికి ఆరాధనోత్సవాల్లో భాగంగా కదిరి ఆలయంలో కూడా ఆరాధనోత్సవాలు నిర్వహించారు. పట్టణంలోని పురవీధుల్లో రాఘవేంద్రస్వామి రథం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రాఘవేంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు, మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డొక్కు బస్సులతో విద్యార్థులకు తప్పని తిప్పలు

గుమ్మఘట్ట : రాయదుర్గం ఆర్టీసీ డిపోలో కాలం చెల్లిన డొక్కు బస్సులను గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులను తరలించేందుకు నడుపుతుండటంతో వారంలో రెండు రోజులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. గ్రామాలకు ప్రయాణికుల కోసం ఆర్టీసీ బస్సులు నడపకపోయినా కేవలం ఆర్టీసీ బస్సు పాస్‌ను పొందిన విద్యార్థులను తరలించేందుకు బస్సులు గ్రామాలకు నడుస్తున్నాయి. వీటిలో ప్రయాణించే వందలాది మంది విద్యార్థులు అరచేతిలో ప్రాణం పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. రెండు రోజుల క్రితం జే వెంకటాంపల్లి, కలుగోడు మీదుగా విద్యార్థుల కోసం నడుపుతున్న ఆర్టీసీ బస్సు బ్రేక్‌ఫెయిల్ కావడంతో డ్రైవర్ చాకచక్యంగా బస్సును అదుపుచేసి మధ్యదారిలోనే ఆపివేశారు.

లాక్ హౌస్ మానటరింగ్ సిస్టంను డౌన్‌లోడ్ చేసుకోండి : డీఎస్పీ

కదిరిటౌన్ : లాక్ హౌస్ మానటరింగ్ సిస్టం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని దొంగల నుంచి మీ ఇంటిని కాపాడుకోవాలని కదిరి ఇన్‌చార్జి డీఎస్పీ వెంకటరమణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దొంగతనాలు జరగకుండా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడానికి ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేస్తామన్నారు. పేరు, వీధి, ఆధార్, చిరునామాలు తెలియజేస్తే డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. పట్టణంలో తీర్థయాత్రలు, ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఆ ఇళ్లకు ఆన్‌డ్రైవ్‌డ్ ఫోన్ కెమెరా ఫిట్ చేస్తామన్నారు. కెమెరాలు ఉచితంగా అమర్చుతామన్నారు. పట్టణంలో ప్రతి ఒక్కరూ ఈ లాక్ హౌస్ మానటరింగ్ సిస్టంను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. దొంగల బారి నుంచి ఇళ్లను రక్షించుకోవచ్చన్నారు.

దొంగలను సులభంగా గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్నారు. మొట్టమొదటి సారిగా అనంతపురంలో ఎస్పీ రాజశేఖర్‌బాబు అమలు చేశారని, నూతనంగా వచ్చిన ఎస్పీ అశోక్‌కుమార్ దానిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని, ఎక్కడా కూడా దొంగతనాలు జరగకుండా నియంత్రించడానికి ఈ లాక్‌హౌస్ మానటరింగ్ సిస్టం యాప్‌ను అందరికి అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఎన్ని కెమెరాలు అయినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సీఐ శ్రీధర్, ఎస్ఐలు గోపాలుడు, వెంకటప్రసాద్, సహదేవరెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఎస్పీ, సీఐ

ఆంధ్రజ్యోతి
మీరు ఆంధ్రజ్యోతిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనల ఇవ్వదలచుకుంటే సంప్రదించండి.
గమనిక : ప్రతి ప్రకటనపై GST 5% అదనం
చంద్రకాంత్ రెడ్డి
99854 03271

నేడు ప్రధానోపాధ్యాయుల సమావేశం

మడకశిర టౌన్: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఎం.నరసింహరాజు తెలిపారు. సమావేశానికి కొత్తగా బదిలీలో విధులకు చేరిన ఉపాధ్యాయుల జాయనింగ్ రిపోర్టులు తీసుకురావాలన్నారు. శాలసిద్ధి ఆన్‌లైన్ చేయని వారు వెంటనే ఆన్‌లైన్ చేయాలని, రెమిడియల్ మెటీరియల్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గ్రంథాలయ పుస్తకాలు, హెల్త్‌కార్డులు, బడిరుణం తీర్చుకుందాం చార్జీలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు: ఏఓ



పంట పొలాలను పరిశీలిస్తున్న ఏఓ

మడకశిర రూరల్: శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయశాఖ ఏఓ ముస్తాక్‌అహ్మద్ తెలిపారు. గురువారం ఆర్.అనంతపురం, ఛత్రం, బుళ్లసముద్రం గ్రామాలలో వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఏఓ రైతులతో మాట్లాడుతూ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అందించే పథకాలను, రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

అమరాపురం: మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలో గురువారం ఏఎస్ఐ ఈరన్న ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాక్టర్ల డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపకూడదన్నారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్‌లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు: సీఐ

రొళ్ల: గ్రామాలలో బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ వాసుదేవచౌదరి తెలిపారు. గురువారం మండలంలోని కొత్తపాళ్యం, కల్లురొప్పం, కేపీతండా గ్రామాలకు చెందిన పలువురు బెల్టుషాపు నిర్వాహకులను తహసీల్దార్ లక్ష్మానాయక్ ముందు బైండోవర్ చేశారు. అనంతరం లక్షరూపాయల సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ అజంతుల్లా, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసేవారికే గుర్తింపు

మడకశిర రూరల్: అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ప్రధానోపాధ్యాయురాలు సునీతమ్మ తెలిపారు. గురువారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు హేమ, నాగమణి, సురేష్‌కుమార్, పవిత్రజ్యోతి, నరసింహారెడ్డికి ఘనంగా సన్మానం చేశారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

మడకశిర టౌన్: ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని మడకశిర పట్టణంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని యూటీఎఫ్ సంఘం నాయకులతో పాటు పలువురు ఉపాధ్యాయులు ఈకార్యక్రమంలో పాల్గొని యూటీఎఫ్ సంఘం ఆవిర్భావించినప్పటి నుంచి చేపట్టిన కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డీ.నరసింహప్ప, నాయకులు పాల్గొన్నారు.

'డబ్బులు ఇస్తేనే పరీక్షలు రాయిస్తాం'

పావగడ: రూ.4వేలు డబ్బులు ఇస్తే నీకు పరీక్షల్లో కాపీ కొట్టించి మంచి మార్కులు ఇస్తామని, లేని పక్షంలో పరీక్ష రాయవద్దని హాల్‌టిక్కెట్ లాక్కుని చేతన్ అనే విద్యార్థిని పరీక్షాకేంద్రం నుంచి బయటకు పంపిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానిక విశ్వేశ్వరయ్య ఐటీఐ కళాశాలలో చేతన్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం పరీక్షకు హాల్‌టిక్కెట్‌తో హాజరు కాగా ప్రిన్సిపాల్ విజయ్ చేతన్‌తో ఈ విషయాన్ని వెల్లడించాడు. అయితే తన వద్ద అంతడబ్బులేదని ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో ఖర్చుచేశానని చెప్పడంతో పరీక్షా కేంద్రం నుంచి హాల్ టిక్కెట్‌లాక్కుని బయటకు పంపాడు. వెంటనే విద్యార్థి తన తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో వారు వచ్చి ప్రిన్సిపాల్‌తో చర్చించే సమయానికి పరీక్షా సమయం ముగిసిపోయింది. దీంతో తన కొడుకు భవిష్యత్తు నాశనం చేశారని విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

సిద్దరబెట్టి పీఠాధిపతి వీరభద్రశివచార్య స్వామీజీ



పూర్ణకుంభంతో ఊరేగింపుగా వెళుతున్న గ్రామస్థులు

అమరాపురం: ప్రతి ఒక్కరు దైవ చింతనను అలవరచుకోవాలని, దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత సాధ్యమని తుమకూరు జిల్లా సిద్దరబెట్టి పీఠాధిపతి శ్రీశ్రీ వీరభద్రశివచార్య స్వామీజీ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చిట్నడుకు గ్రామంలోని ఈశ్వరదేవాలయంలో వీరశైవ సంఘం ఆధ్వర్యంలో వర్షం కోసం చేపట్టిన మహా కుంభాభిషేక కార్యక్రమంలో స్వామీజీ పాల్గొన్నారు. ఉదయం 8 గంటలకు మహిళలు పూర్ణకుంభంతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శివాలయం వద్దకు వెళ్లి 101 బిందెల నీటితో శివలింగానికి జలాభిషేకం చేశారు. అనంతరం ఈశ్వరునికి ప్రత్యేక అలంకరణచేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణంలో నిర్వహించిన వీరగాస్యనృత్యం ఎంతగానో ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రికార్డులు సక్రమంగా ఉంటే

గంటలోపే పట్టాదార్ పాసుపుస్తకం

మడకశిర అర్బన్: భూముల రికార్డులు సక్రమంగా ఉంటే గంటలోపే పట్టాదారుపాసుపుస్తకం, టైటిల్ డీడ్ అందించనున్నట్లు తహసీల్దార్ హరిలాల్‌నాయక్ గురువారం తెలిపారు. రైతు ఆధార్ కార్డు, రెండు ఫోటోలు, ఫోన్‌నెంబరు, భూమి వివరాలతో పాటు రూ.25లు చెల్లిస్తే గంటలోపే మీ సేవా ద్వారా పట్టాదారుపాసుపుస్తకం తీసుకోవచ్చని తెలిపారు. చీపులేటి గ్రామానికి చెందిన రైతు చిక్కన్నపై వివరాలతో మీ సేవలో దరఖాస్తు చేసుకోగా గంటలోపే పట్టాదారు పాసుపుస్తకం అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డీటీ శ్యామలమ్మ, వీఆర్‌ఓ శివారెడ్డి తదితరులు ఉన్నారు.

మడకశిర రూరల్: రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో రైతుల వద్దకే రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ హరిలాల్‌నాయక్ తెలిపారు. పట్టాదారుపాసుపుస్తకాలలో తప్పులు ఉన్న రైతులు ఈ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలలోని పొరపాట్లను, కొత్త పాసుపుస్తకాలకు దరఖాస్తులు వంటివి రైతుల నుంచి స్వీకరించనున్నట్లు తెలిపారు. సత్వరమే పరిష్కరించేందుకు రైతులు తప్పని సరిగా ఆధార్, ఫోన్ నెంబర్లు తప్పని సరిగా ఇవ్వాలన్నారు. శుక్రవారం కరేసంకనహళ్లి, వైబీహళ్లి, జాడ్రహళ్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఉంటాయన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామసభలో తహసీల్దార్

అగళి: రైతులు గ్రామాలలో నిర్వహించే రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ హనుమంతరాయప్ప తెలిపారు. హెచ్‌డీహళ్లి గ్రామంలో గురువారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌డీహళ్లి గ్రామ పంచాయతీలో రైతుల సమస్యలు ఉన్నా సమావేశంలో తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ రామకృష్ణ, సర్పంచు చలపతి తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారుపాసుపుస్తకాలను మీ సేవలోనే తీసుకోండి: రైతులు పట్టాదారుపాసుపుస్తకాలను మీ సేవలోనే తీసుకోవచ్చని తహసీల్దార్ హనుమంతరాయప్ప తెలిపారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

మడకశిర టౌన్: ఐక్యవిద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జీఓ నంబర్ 16ను రద్దుచేయాలని, హాస్టల్ విద్యార్థులకు ధరలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, వైఎస్ఆర్ ఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు విద్యా సంస్థల బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ డిమాండ్లను పరిష్కరించాలని లేకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు ఉమేష్‌నాయక్, టీ.శంకర్, ఈరేష్ వాసు, నాగరాజు, మధు, చక్రి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: ప్రభుత్వవిద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీచేయాలని ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి టీ.శంకర్ పేర్కొన్నారు. గురువారం విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన బంద్ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల మూసివేతను వెంటనే ఆపేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భరత్‌కుమార్, మూర్తి, రాము, శాంత, దొడ్డయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

రొళ్ల: ప్రభుత్వం పండ్లతోటల రైతుల కోసం ఉద్యానవనశాఖ ద్వారా సబ్సిడీతో అందిస్తున్న పథకాలనుసద్వినియోగం చేసుకోవాలని ఉద్యానశాఖ అధికారిణి అనిత పేర్కొన్నారు. గురువారం మండలంలోని బీజీహళ్లి, జీరిగేపల్లి, మల్లినమడుగు, రొళ్ల, ఎం.రాయాపురం తదితర గ్రామాలలో రైతులు సాగిచేసిన దానిమ్మ, మామిడి తోటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దానిమ్మ, మామిడి తోటలుసాగుచేసి ఐదు సంవత్సరాలు పైబడిన రైతులకు ఉద్యానశాఖ ద్వారా పండ్లతోటల పునరుద్ధరణ పథకం ద్వారా సబ్సిడీ అందిస్తుందన్నారు. రైతులు తమ వంతు రూ.3100లు బ్యాంకులో డీడీ తీసి ఉద్యానశాఖ వారికి దరఖాస్తు చేసుకుంటే వారికి ఖాతాకు రూ.6వేల నగదును జమచేయనున్నట్లు తెలిపారు. అర్హులైన వారు పట్టాదారుపాసుపుస్తకం, ఆధార్, ఖాతా జిరాక్స్ కాపీలతో పాటు వన్‌బీ, చెక్‌బందీ, ఫీల్డ్ స్కెచ్‌తో దరఖాస్తులుచేసుకోవాలని కోరారు. రైతులకు కత్తెరలు, రంపాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఫార్మీమెటనైజేషన్ పథకం కింద తైవాన్‌స్ప్రేయర్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు రూ.1116లు డీడీ చెల్లించాలన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

అమరాపురం: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ రామారావు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించారు. త్వరితగతిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలన్నారు. మరుగు దొడ్లకు సత్వరమే బిల్లులు అందించనున్నట్లు తెలిపారు. గ్రామానికి దాదాపు 70 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. ఎంపీడీఓ వెంట సర్పంచు పాండురంగప్ప, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, ఎంపీటీసీ మంజునాథ్, ఏపీఓ ఉన్నారు.

రొళ్ల: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టాలని తహసీల్దార్ లక్ష్మానాయక్, ఎంపీడీఓ సరస్వతీ, ఈఓఆర్‌డీ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం మండలంలోని గిడ్డబొమ్మనహళ్లి గ్రామంలో లబ్దిదారులు నిర్మించుకుంటున్న వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. నిర్మాణాలు వేగవంతంగా చేపట్టాలని, సత్వరమే బిల్లులు చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

120 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాకిన్లు

మడకశిర అర్బన్: మున్సిపాల్టీ పరిధిలోని బేగార్లపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరోగ్య సిబ్బంది 120 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేశారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లల్లో మీజిల్స్, రుబెల్లా వంటి వ్యాధులను అరికట్టాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేసే కార్యక్రమం చేపట్టిందని ఆరోగ్య కార్యకర్త శ్రీదేవి పేర్కొన్నారు.

గుడిబండ: మండలంలోని పీసీగిరి ఉన్నత పాఠశాలలో చదువుతున్న 140 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేసినట్లు డాక్టర్ ఉష, ఎంపీహెచ్‌ఈఓ ఉమాపతి గురువారం తెలిపారు. ప్రతి ఒక్కరు ఎంఆర్‌వ్యాక్సిన్లను వేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి కోసం పోరాటం కొనసాగిస్తాం

పావగడ: సమగ్ర తాగునీరు భద్రనది నుంచి పావగడకు తరలించేంత వరకు తాము ధర్నాలు, పోరాటాలు కొనసాగిస్తామని రైతు సంఘం నాయకులు గురువారం గోమాతకు పూజలు చేసి తాలూకా కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. దశాబ్దాల కాలం నుంచి పావగడకు తాగునీరందించాలని ఎన్నో పోరాటాలు, ధర్నాలు, పాదయాత్రలు చేపట్టినప్పటికీ ప్రభుత్వాలు కరుణించలేదని, రైతు సంఘం అధ్యక్షుడు నరసింహరెడ్డి, పూజారప్ప ఆందోళన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రైతు సంఘం నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొని ధర్నాకు మద్దతు తెలిపారు.

'విలువలతో కూడిన విద్యనందించండి'

అమరాపురం: విద్యార్థులకు నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించాలని ఎంఈఓ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించి విద్యాప్రమాణాలను పెంపొందించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు సోమందేపల్లి యువకుడి ఎంపిక

సోమందేపల్లి : జాతీయస్థాయిలో జరిగే రగ్బీ పోటీలకు సోమందేపల్లికి చెందిన శంకర్ అనే యువకుడు ఎంపికైయ్యాడు. గ్రామంలోని చేనేత కుటుంబానికి చెందిన రాము, శాంతమ్మ కుమారుడు శంకర్ ఇటీవలే హిందూపురం ఎస్‌డీజీఎస్ కళాశాలలో డిగ్రీపూర్తి చేశాడు. సైన్యంలో చేరేందుకు గోరంట్లలోని మదని డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. అక్కడ రగ్బీ క్రీడను నేర్చుకున్నాడు. అనతికాలంలోనే అతి కష్టమైన క్రీడలో మంచి ప్రతిభతో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపికైయ్యాడు. ప్రస్తుతం జాతీయస్థాయిలో పాట్నాలో జరుగుతున్న పోటీలలో రాష్ట్ర తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

ముగిసిన రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు



పురవీధులలో ఊరేగుతున్న రాఘవేంద్రుడు

పెనుకొండ: స్థానిక శ్రీ మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠంలో మూడు రోజుల పాటు జరిగిన ఆరా ధోత్సవాలు గురువారం ముగిశాయి. ఆరాధనోత్సవా ల్లో భాగంగా ఆఖరి రోజు ఉత్తరారాధన కార్యక్రమం లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజ లు, హోమాలు నిర్వహించారు. బ్రాహ్మణ అన్నసంతర్పణ గావించారు. స్వా మివారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధులలో ఊరేగించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

పందిపర్తికి తారురోడ్డు నిర్మాణం పూర్తి

సోమందేపల్లి: దశాబ్దాల కాలంగా తారురోడ్డు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామప్రజలకు ఎట్టకేలకు ఇబ్బందులు తప్పాయి. హిందూపురం - అనంతపురం రహదారి నుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న పందిపర్తి గ్రామానికి రోడ్డు సరిగ్గా లేకపోవడంతో నానా ఇబ్బందులు పడేవారు. వర్షాకాలం వచ్చిందంటే కనీసం ఈ రోడ్డులో నడవ డం కూడా సాధ్యమైయేది కాదు. ఈ విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే పార్థసారథి రోడ్డు నిర్మాణం కోసం రూ. కోటి నిధులను మంజూరు చేయించారు. రెండేళ్ల క్రితం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గ్రామానికి వచ్చి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. అతి తక్కువ కాలంలోనే తారురోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో గ్రామస్థులకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

బీజేపీలోకి పలువురు యువకుల చేరిక



శేఖర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న యువకులు

గోరంట్ల రూరల్: మండలంలోని మలసముద్రం, కమలవాండ్లపల్లి, కసిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన పలువురు యువకులు రాష్ట్ర బీజేపీ సభ్యుడు జీఎం శేఖర్ ఆధ్వర్యంలో గురువారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కార్యక్రమంల్లో పాల్గొనేందుకు గోరంట్లకు రావడంతో మలసముద్రం గ్రామానికి చెందిన శ్రీనివాసులు, రంగప్ప, రవి, తదితరులు కమలవాండ్లపల్లి ఎస్సీ కాలనీకి చెందిన అంజినప్ప, గంగాధర్, గణేష్, రామాంజనేయులు, కసిరెడ్డిపల్లి ఎస్సీకాలనీకి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరారు. శేఖర్ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగరాజయాదవ్, మధుసూదన్ రెడ్డి, శంకర్‌రెడ్డి, డిష్‌నాగరాజు, మారుతి, శీనా, రంగయ్య, ముంతాజమ్మ, రామాంజినమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

కొత్త రైల్వేలైన్ మాట మరచిన ఎంపీ

డీసీసీ అధ్యక్షుడు కోటా సత్యం

గోరంట్ల రూరల్: పుట్టపర్తి నుంచి చిక్కబళ్లాపురం మీదుగా బెంగుళూరుకు రైల్వేలైన్ ఏర్పాటు చేస్తామని ఎంపీ నిమ్మల క్రిష్టప్ప హామీ ఇచ్చి మాట మరిచారని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కోటా సత్యం తెలిపారు. గోరంట్ల పర్యటన సందర్భంగా గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పుట్టపర్తి రైల్వేస్టేషన్ ప్రారంభం సమయంలో కొత్తలైన్ ఏర్పాటు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారని అయితే కేవలం సర్వేతోనే ఆగి పోయిందన్నారు. తొమ్మిదేళ్ల మంత్రిగా రెండు సార్లు ఎంపీగా ఉన్న ఆయన పట్టుదలతో పనిచేసి ఉంటే రైల్వేలైన్ వచ్చి ఉంటేది. తాను కూడా చైర్మన్‌గా ఉన్నప్పుడు రైల్వే మంత్రి లాలుప్రసాద్‌యాదవ్ ద్వారా తిరుపతి నుంచి కదిరి, పుట్టపర్తి, బెంగుళూరు మీదుగా చెన్నైకి రైలు మార్గం ఏర్పాటు చేయడానికి రూ. 6కోట్లతో సర్వే పనులు పూర్తి అయ్యాయన్నారు. ఈ మార్గం పూర్తి అయ్యి ఉంటే 120 కి.మీ దూరం తగ్గిఉండేదన్నారు. నియోజకవర్గం ప్రజల సౌకర్యార్థం రెండు రైల్వేలైన్లు వేయాల్సి ఉంది. జిల్లాలో 13మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు ఉన్న సమయంలో పూర్తి అధికారంతో పనులు సాధించాలని కోరారు. జిల్లాకు 19 సార్లు ముఖ్యమంత్రి పర్యటించినప్పటికి ప్రజలకు ఒరిగింది ఏమి లేదంటూ రేషన్ షాపుల్లో కిరోసిన్, చక్కెర కట్ చేసారని తొమ్మిది రకాల వస్తువులను పరపార చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు నరసింహులు, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోటా సత్యం

హైఓల్టేజీతో దెబ్బతిన్న కేబుల్ పరికరాలు

పెనుకొండ టౌన్: పట్టణంలో బుదవారం రాత్రి హైఓల్టేజ్ కారణంగా కేబుల్ టీవీ ప్రసారాలకు సంబంధించి కంట్రోల్ రూంలో ఉన్న వస్తువు సామాగ్రి కాలి పోగా లక్ష ఆస్తినష్టం వాటిల్లిందని కేబుల్ ఆపరేటర్లు తెలిపారు. బుదవారం సాయంత్రం నుంచి మేఘాలు ఆవరించి చినుకులు మొదలయ్యాయి. ఈ దశలో పలుమార్లు విద్యుత్ రాకపోకలకు అంతరాయం నెలకొంది. ఈ క్రమంలో ఒక్కసారిగా హైఓల్టేజ్ ప్రసరించడంతో కంట్రోల్ రూంలోని ఈడీఏఫ్, యూపీఏస్ సిస్టం, ట్రాన్స్‌మీటర్లు తదితర వస్తువులు, సమీపంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు సాయి డ్రిప్ ఇరిగేషన్ కార్యాలయంలో టీవీ, ఫ్యాను, విద్యుత్ పరికరాలు ధ్వంసమయ్యాయి.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

అమరాపురం: మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలో గురువారం ఏఎస్ఐ ఈరన్న ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాక్టర్ల డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపకూడదన్నారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్‌లైసెన్స్ కలి గి ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు.

31 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

రొద్దం: కల్లుకుంట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలు వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు 31 మంది విద్యార్థులకు టీకాలు వేశారు.

ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లికార్జున, తేజ, ఆరోగ్యసిబ్బంది రాణి, వన్నూరప్ప, సరస్వతి, అంగన్‌వాడీ కార్యకర్త అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

డబ్బులిస్తే భూమి ఇచ్చేస్తారా..?

- రెవెన్యూ అధికారులతో టీడీపీ నాయకుల వాగ్వాదం

రొద్దం: డబ్బులిస్తే ఎటువంటి భూమికైనా ఎవ్వరికైనా పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేస్తారని డబ్బులు పుచ్చుకుని అన్నదమ్ముల ఆస్తులు సైతం ఒ క్కరి పేరున పాసు పుస్తకాలు ఇస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు రెవెన్యూ అధికారులతో వాదన కు దిగిన సంఘటన గురువారం రెవెన్యూ కార్యాలయం లో చోటు చేసుకుంది. ఒత్తూరు గ్రామానికి చెందిన వడ్డి గంగప్పకు ముత్యాలప్ప, ముత్యాలమ్మ, హనుమప్ప, అంజినప్ప, చిన్నముత్యాలప్ప అనే 5 గురు సంతానం. ఆస్తిలో వాటా అందరికీ సమాన భాగాలు రావాల్సి ఉండగా రెవెన్యూ అధికారులు లంచం తీసుకుని అంజిన ప్ప పేరున రెండున్నర ఎకర పొలమున్నట్టు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేశారని ప్రజలు, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో రెరెన్యూ అధికారులను నాయకు లు నిలదీశారు. అంతేకాకుండా తన వద్ద రూ.4500 తీ సుకుని 4 నెలలుగా తన భర్త పేరు మీద ఉన్న ఆస్తిని తన పేరున రాసేందుకు తిప్పుకుంటున్నారని ముత్యాలమ్మ ఆరోపించింది. ప్రజల సమక్షంలో రెవెన్యూ అధికారులపై కార్యాలయంలో అవినీతి చోటు చేసుకుందని ధ్వజమెత్తారు. పద్ధతి మార్చుకోవాలని నాయకులు హె చ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కులప్ప, మూలప్ప, టైలర్ ఆంజనేయులు, ఎంఆర్‌పీఎస్ నాయకులు నాగరాజు తదితరులు ఉన్నారు.



రెవెన్యూ అధికారులతో వాగ్వాదానికి దిగిన టీడీపీ నాయకులు

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంపీడీఓ పలువురు టీచర్ల డుమ్మా

గోరంట్ల రూరల్: మండలంలోని దాసిరెడ్డిపల్లి తండా, ఎగువగంగంపల్లి గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను గురువారం ఎంపీడీఓ ఆజాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాసిరెడ్డిపల్లి తండాలోని పాఠశాలలో ఉదయం 9 గంటలైనా ఉపాధ్యాయుడు హాజరు కాకపోవడంతో పాఠశాలకు తాళం వేసిఉన్నట్లు గుర్తించారు. అనంతరం ఎగువ గంగంపల్లి గ్రామంలో 9.30 గంటలకు తనిఖీ చేయగా 5 మం ది ఉపాధ్యాయులకు గాను ఒక టీచరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. 9.40 గంటలకు మరో టీచర్ ఆలస్యంగా వచ్చాడు. మిగిలిన ముగ్గురు టీచర్లు ఎలాంటి సెలవు తీసుకోలేదు. అంతేకాకుండా ప్రధానోపాధ్యాయుడు స్టాఫ్ ఆ ర్డర్‌లేకుండానే వెళ్లినట్లు ఎంపీడీఓ పరిశీలనలో తేలింది. ఈ విషయమై చర్యల నిమిత్తం ఎంఈఓ కలీముల్లాను ఆదేశిస్తున్నట్లు తెలిపారు.

జక్కలచెరువులో గ్రామసభ

రొద్దం: జక్కలచెరువు గ్రామంలో గురువారం రైతుసేవలో రెవెన్యూ శాఖ గ్రామసభ నిర్వహించారు. రైతుల భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించారు. పట్టాదారు పాసుపుస్తకాల్లోని అవకతవకలపై అర్జీలు తీసుకున్నారు. అంతేకాకుండా ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేసేందుకు ఇళ్లులేని నిరుపేదలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ రామక్రిష్ణ, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

దళిత విద్యార్థికి ఆర్థికసాయం

రొద్దం: దొడగట్ట గ్రామానికి చెందిన వేణు అనే దళిత విద్యార్థికి పెనుకొండ టీడీపీ నాయకురాలు సవిత గురువారం ఆర్థికసాయం అందజేశారు. డిప్లొమా ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థి ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేక ఇబ్బందిపడ్డాడని ఉన్నాడు. దీంతో ఫీజు కట్టడానికి రూ. 5వేలు నగదు అందజేసినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు నల్లూరు నాగరాజు తెలిపారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనసన్మానం

రొద్దం: స్థానిక ఉన్నత పాఠశాలలో ఒకేసారి 14 మంది ఉపాధ్యాయులు బదిలీ కావడంతో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి నూతన హెచ్‌ఎం గోపాల్ అధ్యక్షత వహించగా ఎంఈఓ శ్రీరాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

పెనుకొండ: విద్యారంగ సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. గురువారం ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు చిరంజీవి, శివకుమార్, మంజునాథ్, శ్రీకాంత్, చిన్నా, నరేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు జెండాలు పట్టుకుని పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను మూయించారు.

పెరటి కోళ్ల పెంపకానికి దరఖాస్తు చేసుకోండి

పెనుకొండ రూరల్: ప్రభుత్వం రాయితీతో అందజేస్తున్న పెరటి కోళ్ల పెంపకంకు దరఖాస్తు చేసుకోవాలని పశుసంవర్థక శాఖ సంచాలకులు, ఏడీ శుభదాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆసక్తి గల రైతులు రూ. 810, జాయింట్ డైరెక్టర్, పశుసంవర్థకశాఖ పేరున డీడీ చెల్లిస్తే రూ. 4560 విలువ చేసే 45 గిరిరాజ కోడిపిల్లలను ప్రభుత్వం అందించే రాయితీతో ప్రజలకు అందజేస్తామన్నారు. అలాగే పెరటికోళ్ల పెంపకం కోసం రూ. 1500 విలువ చేసే సామగ్రి అందజేస్తామన్నారు. ఆసక్తి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడీ కోరారు.

హెచ్‌ఎం సేవలు అభినందనీయం

పెనుకొండ: పెనుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్‌రెడ్డి సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. హెచ్‌ఎం వేణుగోపాల్‌రెడ్డి తనకల్లుకు బదిలీ అయిన సందర్భంగా స్థానిక పాఠశాలలో ఘనంగా ఆత్మీయ అభినందనసభ ఏర్పాటు చేశారు. ఆయనకు పూలమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సత్కరించి సేవలను కొనియాడారు.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

ఓబుళదేవరచెరువు: అర్హులైన నిరుపేదలకు పక్కా గృహాలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన గృహ లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలను గురువారం తుమ్మలకుంట్లపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కావలినాగరాజు మాట్లాడుతూ స్మార్ట్ సర్వే ద్వారా గుర్తించిన లబ్ధిదారుల వివరాలు గ్రామసభలో వెల్లడించి అందులో అర్హులైన వారికి పక్కా గృహాల మంజూరు కోసం సిఫార్సులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభల్లో ఎంపీటీసీ శంకర్‌నాయుడు, వర్క్ఇన్స్‌పెక్టర్ గంగాధర్, వీఆర్ఓ, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడామైదానం పనుల ప్రారంభం



క్రీడామైదానం పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

ఓబుళదేవరచెరువు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఖోఖో, వాలీబాల్ క్రీడా మైదానం పనులు గురువారం ప్రారంభించారు. స్థానిక ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ అవినాష్‌రెడ్డి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు లక్ష్మీకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 2,09,810లతో ఖోఖో, వాలీబాల్ క్రీడామైదానం పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శంకర్ నాయక్, సీనియర్‌మేట్‌ల అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి, క్షేత్ర సహాయకులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి ఎంఆర్ టీకా వేయించండి

పుట్టపర్తిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్యమే ధ్యేయంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెంగళమ్మచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ నివేదిత పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కర్ణాటకనాగేపల్లి సాయికృప ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇందులో భాగంగా 224 మంది చిన్నారులకు టీకాలు వేసినట్టు ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ పర్వీన్‌భాను, పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బుక్కపట్నంలో...ప్రతిఒక్క విద్యార్థికి ఎంఆర్ టీకాలను తప్పనిసరిగా వేయించాలని డాక్టర్ సునిల్ తెలిపారు. గురువారం స్థానిక తేరుబజారు, ఎస్సీ కాలనీ పాఠశాలల్లోని విద్యార్థులకు సునిల్ ఆధ్వర్యంలో ఎంఆర్ టీకాల పంపిణీ జరిగింది. ఆయన మాట్లాడుతూ...బడిలో, బడిబయటి పిల్లలందరికీ తప్పనిసరిగా ఎంఆర్ టీకాలను వేయించాలని, దానివల్ల మీజిల్స్, రుబెల్లా వ్యాధులను దూరం చేయవచ్చన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఎంలు అనసూయమ్మ, కవిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు డ్యాన్స్ శిక్షణ



నృత్య శిక్షణలో విద్యార్థినులు

పుట్టపర్తి: శరీర సౌష్టవానికి, ఉల్లాసానికి విద్యతో పాటు డ్యాన్స్, యోగా అవసరమని డ్యాన్స్ మాస్టర్ సంతోశ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత డ్యాన్స్ శిక్షణ ఇచ్చారు. యోగా మానసిక ఉల్లాసాన్ని పెంచినట్టే డ్యాన్స్ వల్ల కూడా చాలా ఉపయోగాలున్నాయని పేర్కొన్నారు. వారంలో ఒకరోజు డ్యాన్స్‌కు కొంత సమయం కేటాయించాలని సూచించారు. తరచూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉచిత డ్యాన్స్ ప్రోగ్రాంలు నిర్వహిస్తామని కళాశాల చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు.

పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యుడు ఆర్‌జే రత్నాకర్

పుట్టపర్తి: పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యుడు ఆర్‌జే.రత్నాకర్ పేర్కొన్నారు. గురువారం నగర పంచాయతీ పరిధిలోని కోవెలగుట్టపల్లిలో 300 కొబ్బరిమొక్కలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెట్లు లేకపోవడంతో వర్షాలు పడవని, దీంతో తాగునీటికి సైతం కొరత ఏర్పడుతుందన్నారు.

పచ్చదనం వల్ల ఆరోగ్యంగా ఉండటమే కాక నీటి, ఆహార కొరత ఉండదని, దీనిని దృష్టిలో ఉంచుకుని విరివిగా మొక్కలు పెంచి పచ్చదనం కోసం కృషి చేయాలన్నారు. మొత్తం నగరపంచాయతీ పరిధిలో 4,500 మొక్కలను పంపిణీ చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పూర్వపు విద్యార్థి శ్రీనివాసులు, స్థానిక కౌన్సిలర్ కళావతి తదితరులు పాల్గొన్నారు.



కొబ్బరి మొక్కలను పంపిణీ చేస్తున్న ఆర్‌జే రత్నాకర్

పట్టుదలతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్

నల్లమాడ: పట్టుదల, క్రమశిక్షణతో చదివిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటి కమిషనర్ డాక్టర్ ఏనుగుల చైతన్యమురళి పేర్కొన్నారు. గురువారం నల్లమాడ మండలం రామాపురం గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినీలకు ఆయన వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ స్టడీ సర్కిల్ మాజీ డైరెక్టర్, డాక్టర్ ఎన్ శిద్దోజీరావు, కదిరిఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ సునీత హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తాము కూడా సంక్షేమ పాఠశాలల్లో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగామని, తమ పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రతిభా వంతులు బయటకు వస్తారని హితవు పలికారు. అనంతరం విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను అందించారు. సమావేశంలో ఉపాధ్యాయురాళ్ళు రమాబాయి, ప్రశాంతి, ఆరోగ్య కార్యకర్త పద్మజలక్ష్మి, వి ద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటి కమిషనర్ చైతన్యమురళి

రోగులకు మెరుగైన వైద్యసేవలు

అదనపు వైద్యాధికారి డాక్టర్ పద్మావతి





గ్రామస్థులతో మాట్లాడుతున్న అడిషనల్ డీఎంఅండ్ హెచ్ఓ, రక్తనమూనాలు సేకరిస్తున్న దృశ్యం

ఓబుళదేవరచెరువు: జ్వరాలతో , నొపుపలతో బాధపడుతున్న కమ్మవారిపల్లి, సల్లావాండ్లపల్లి వాసులకు సరైన వైద్యం అందడం లేదని ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలు రావడంతో వైద్యశాఖ స్పందించింది. గురువారం అడిషనల్ డీఎంఅండ్‌హెచ్ఓ పద్మావతితో పాటు వైద్య బృందాలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా నొప్పులు, జ్వరాలతో బాధపడుతున్న వారి నుండి రక్తనమూనాలు సేకరించారు. పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రధానంగా పారిశుధ్యం లోపించిందని బృందాలు పేర్కొన్నాయి. అనంతరం అడిషనల్ డీఎంఅండ్‌హెచ్ఓ స్వయంగా రోగుల ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తామని ఆందోళన పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. రోగుల నుంచి సేకరించిన రక్తనమూనాలు ల్యాబ్‌కు పంపించి రిపోర్టులు వచ్చిన తర్వాత తగిన వైద్య చికిత్సలు అందిస్తామన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించిందని అందుకు తమ సహకారం అందించాలని ఎంపీడీఓ కావలి నాగరాజుతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. రోగులు పడుతున్న ఇబ్బందులను మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ బోయపాటి రామప్పనాయుడు అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ వేణుగోపాల్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నాగార్జునరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న మాజీ మంత్రి గీతారెడ్డి

పుట్టపర్తి:మాజీమంత్రి గీతారెడ్డి సత్యసాయి మహాసమాధిని గురువారం దర్శించుకున్నారు. బుధవారం రాత్రి మాజీమంత్రి హైదరాబాద్‌లో కాచిగూడ రైలుకు బయళుదేరి గురువారం ఉదయం పుట్టపర్తికి చేరుకున్నారు. మొదట శాంతిభవన్‌లో విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం 10 గంటలకు సాయికుల్వంత్ మందిరానికి వెళ్లి సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్‌కు వెళ్లారు.

తహసీల్దార్ ఎదుట ముగ్గురి బైండోవర్

ఓబుళదేవరచెరువు: గతంలో బెల్టుషాపులు నిర్వహిస్తున్న ముగ్గురిని ముందు జాగ్రత్తగా గురువారం తహసీల్దార్ ఎల్ రెడ్డి ముందు బైండోవర్ చేసినట్లు తనకల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హరిక్రిష్ణ , సబ్ఇన్స్‌పెక్టర్ సాధిక్‌హుస్సేన్‌లు తెలిపారు. తంగేడుకుంటకు చెందిన వీరిని తహసీల్దార్ ముందు బైండోవర్ చేసి, సొంత పూచీకత్తు పై విడుదల చేశారు. గ్రామాల్లో ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తే అలాంటి వారి పై చర్యలు తప్పవన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

కొత్తచెరువు:స్థానిక బుక్కపట్నం రహదారి వద్ద నివాసముంటున్న మహబూబ్‌బాషాతో పాటు మరో కుటుంబానికి, దాత శివప్రసాద్ గురువారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పేదరికంతో ఇబ్బంది పడుతున్న రెండు కుటుంబాలకు 30 కిలోల బియ్యం, బ్యాళ్లు, ఇతర వంటసామగ్రిని పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఇమ్రాన్, సాహెల్, నదీం, అబూబకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

కురబలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలి

బుక్కపట్నం: రాష్ట్రంలో ఉన్న కురుబ కులస్థులను ఎస్టీల్లోకి చేర్చాలని పుట్టపర్తి నియోజకవర్గ కురుబసంఘం నాయకులు సామకోటి ఆదినారాయణ, ఈశ్వరయ్య, శ్రీనివాసులు తెలిపారు. గురువారం బుక్కపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం నాయకులు మాట్లాడారు. ఈనెల 13న పుట్టపర్తి సత్యం రిజిష్టర్స్‌లో జరిగే కురుబ సంఘం సమావేశానికి పెద్దఎత్తున కురుబలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. తెలంగాణాలో కురుబలకు సబ్సిడీపై గొర్రెలను అందజేస్తున్నట్టుగానే ఆంధ్రప్రదేశ్‌లో కూడా గొర్రెలను అందజేయాలన్నారు. అంతే కాకుండా కురుబలను ఎస్టీల్లోకి చేర్చాలని తెలిపారు. కురుబలు ఐకమత్యంగా ఉన్నప్పుడే రాజకీయంగా ఎదుగుదల ఉంటుందన్నారు. ఈనెల 13న జరిగే నియోజకవర్గస్థాయి సమావేశానికి పెద్దఎత్తున కురుబలు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు రవీంద్ర, అంజి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

కొత్తచెరువు: ప్రభుత్వం సరఫరా చేసిన ఏకరూప దుస్తులను ఎంఈఓ భాస్కర్‌రెడ్డి గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలల్లో 1-8వ తరగతుల్లోని 2,353 మంది విద్యార్థులకు, ఒక్కొక్కరికి రెండుజతల చొప్పున యూనిఫాంలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈనేపథ్యంలో ఎంఈఓ, హెచ్ ఎం వెంకటరమణ, ఉపాధ్యాయుడు మనోహర తదితరులు విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో హెచ్ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వండి

మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి

పుట్టపర్తి: అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన పట్టణంలో పలువీధుల్లో కలియతిరిగి పారిశుధ్య పనులను పరిశీలించారు. అండర్ డ్రైనేజిలో మురుగునీటిని స్వయంగా ఎత్తివేశారు. అనంతరం తాగునీటి కోసం ఏర్పాటు చేస్తున్న బోరుబావి మోటారును పరిశీలించారు. సత్యసాయి మహాసమాధి దర్శనానికి దేశవిదేశాల నుంచి నిత్యం భక్తులు వస్తుంటారని, పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని, ఎక్కడా మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా వర్షాల సీజన్‌లో మురుగునీటి గుంటలు ఏర్పడితే ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు. ఈకార్యక్రమంలో రమణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఓటరు నమోదుకు 6120 మంది దరఖాస్తు

రాప్తాడు: ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో 6120 మం ది అభ్యర్థులు ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఎన్నికల డి ప్యూటీ తహశీల్దార్ భాస్కర్ తెలిపారు. నియోజకవర్గంలోని రా ప్తాడు, కనగానపల్లి, ఆత్మకూరు, రామగిరి, చెన్నేకొత్తపల్లి, అనంతపురం రూరల్ మండలాల్లో 18,19,20 సంవత్సరాలు వయస్సు కలిగిన వారు 4274 మంది, 20 సంవత్సరాలు పైబడిన వారు 1846 మంది మొత్తం 6120 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారందరికి ఓటు హక్కు కల్పిస్తామని తెలిపారు.

మూడో రోజు కొనసాగిన రిలే దీక్షలు

ఆత్మకూరు: ఇంటి పట్టాలు మంజూరు చేయాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు చేపట్టిన రిలే దీక్షలు గురువారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఇంటిపట్టాలు మంజూరు చేసే వరకు రిలే దీక్షలు విరమించబోమని నాయకులు పేర్కొన్నారు. ఇంటిపట్టాలు మంజూరు చేయాలని పలుసార్లు దరఖాస్తులు చేసుకున్నా పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఓబులేసు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

చెన్నేకొత్తపల్లి: మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంతో పాటు నాగసముద్రం గేటు ప్రధాన కూడలిలో పోలీసులు గురువారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రధానంగా బాలికల విద్యాలయం కావడంతో ముందు జాగ్రత్త చర్యగా అక్కడ రెండు సీసీ కెమరాలను ఏర్పాటు చేశామని ఎస్ఐ మహ్మద్‌రఫీ తెలిపారు. ఎన్ఎస్ గేటు ప్రధాన కూడలి, రామగిరికి వెళ్లే కూడలి, ధర్మవరం కూడలిలో ఏర్పాటు చేశామన్నారు.

పక్కా గృహాలు నిర్మించుకోండి

ఆత్మకూరు: పక్కా గృహాలు నిర్మించుకోవాలని మండల పరిధిలోని సనప, తోపుదుర్తి గ్రామాల్లో హౌసింగ్ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఇంటి నిర్మాణం కోసం ఎంపిక చేసిన లబ్ధిదారులు ప్రతిఒక్కరూ పక్కా గృహాలు నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఎన్టీఆర్ స్వగృహం పేరుతో ఆ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ బాషా, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఎంపీపీ, జడ్పీటీసీకి గాయాలు

హైదరాబాద్ నుంచి వస్తుండగా శంషాబాద్ వద్ద ఘటన.. నిమ్స్‌కు తరలింపు

చెన్నేకొత్తపల్లి: హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ వద్ద జాతీయరహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సీకే పల్లి ఎంపీపీ అమరేంద్ర, జడ్పీటీసీ సభ్యుడు వెంకటరామిరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. మరో ఐదుగురు టీడీపీ నాయకులు కూడా స్వల్పంగా గాయపడినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. శంషాబాద్ సమీపంలోని పెద్దషాపూరు వద్దకు రాగానే, గొర్రెల లోడుతో వెళ్తున్న లారీ ఉన్నఫలంగా అ డ్డం రావడంతో వీరి కారు ఆ లారీని ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఎంపీపీ అంకే అమరేంద్రకు కాలు, చేయి విరగగా, జడ్పీటీసీ సభ్యుడు వెంకటరామిరెడ్డి భుజానికి గాయమయింది. అదేవిధంగా మరో ముగ్గురు కూడా స్వల్పంగా గాయపడినట్టు నాయకులు తెలిపారు. గాయపడిన వారిని వెంటనే అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కాగా అదే సమయంలో అనంతపురం వైపు వస్తున్న జడ్పీ చైర్మన్ చమన్‌సాబ్ సంఘటనా స్థలం వద్ద ఆపి గాయపడ్డ వారిని పరామర్శించి విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు ఎల్.నారాయణచౌదరి నిమ్స్‌కు చేరుకుని నాయకులను పరామర్శించడంతోపాటు మెరుగైన వైద్య సౌకర్యాలు అందేలా ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడారు. రోడ్డు ప్రమాద సమయంలో హైదరాబాద్‌లోనే ఉన్న టీడీపీ మండల నాయకులు రామకృష్ణారెడ్డి, విజయ్, శ్రీరాములు, యజ్ఞేశంకర్‌తో పాటు పలువురు నాయకులు నిమ్స్‌కు వెళ్లి గాయపడ్డ వారిని పరామర్శించారు. వీరు హైదరాబాద్‌లో జరిగిన శ్రీరామ్ నిశ్చితార్థానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.



ప్రమాదంలో దెబ్బతిన్న కారు, గాయపడ్డ ఎంపీపీ, నాయకులు, పరామర్శిస్తున్న జడ్పీ చైర్మన్ చమన్

పేద విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం టౌన్ : ఆర్థికంగా వెనుకబడి, విద్యలో రాణిస్తున్న పలువురు విద్యార్థులకు సాయిమాధురి ట్రస్టు నిర్వాహకులు ఉపకార వేతనాలు అందజేశారు. పదోతరగతి, బీటెక్ విద్యార్థులు 9 మందికి గురువారం వేమన టెలిఫోన్ భవన్ ఎదురుగా వున్న షిర్డి సాయి మందిరంలో ట్రస్టు అధ్యక్షురాలు వైజయంతిమాల, కన్వీనర్ రాజేశ్వరి, కోశాధికారి రాజేశ్వరి, లక్ష్మీనారాయణ, విశ్రాంత డీయస్పీ శ్యామ సందర్ చేతులమీదుగా ఈ చెక్కులను వితరణ చేశారు. కార్యక్రమంలో ట్రస్టుసభ్యులు మారుతిప్రసాద్, అనంతకృష్ణ, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

రామగిరి: మండలంలోని శ్రీహరిపురం గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని నసనకోట గ్రామానికి చెందిన మంజునాథ్, వెంకటేశులు ద్విచక్ర వాహనంలో వస్తూ అదుపుతప్పి చెట్టును ఢీకొన్నారు. దీంతో మంజునాథ్ తీవ్రంగా గా యపడ్డాడు. వెంటనే ఇతన్ని ధర్మవరం ఆ స్పత్రికి తరలించారు. వెంకటేశు కూడా స్వల్పంగా గాయపడ్డాడు.

ఎంసీ పల్లిలో రెవెన్యూ సదస్సు

రామగిరి: మండలంలోని ఎంసీ పల్లిలో గురువారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ ఆదినారాయణ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 10 మంది రైతులు అర్జీలిచ్చారు. పాసుపుస్తకాల్లో మార్పులు, కొత్తవాటి కోసం అర్జీలు వచ్చాయి. ప్రతి గురువారం ఒక్కో రెవెన్యూ గ్రామంలో గ్రామసభ నిర్వహించి రైతుల భూసమస్యలను పరిష్కరిస్తామని, సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రభంజన్‌రెడ్డి, వీఆర్ఓ కేశవ పాల్గొన్నారు.

'ఆటోడ్రైవర్లు నిబంధనలు పాటించాలి'



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న పోలీసు సిబ్బంది

రాప్తాడు: ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని కానిస్టేబుళ్లు సూచించారు. గురువారం రాప్తాడు బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో మాట్లాడారు. డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీలను కలిగి ఉండాలన్నారు. ఎక్కువ మంది ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించరాదన్నారు. నిర్దేశించిన వేగంలోనే ఆటోలు నడపాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు కిష్టా, గౌస్, రంగా పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో మెరుగైన సదుపాయాలు : కమిషనర్

అనంతపురం కార్పొరేషన్ : నగరంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని కమిషనర్ మూర్తి అధికారులను ఆదేశించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ వసతులు కల్పించాలన్నారు. గురువారం ఆయన నగరంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు, శానిటేషన్‌ను పరిశీలించారు. నవోదయ కాలనీ, సాయినగర్, హౌసింగ్ బోర్డు తదితర ప్రాంతాల్లో కాలువల పూడిక తీతకు పెట్టిన పనులను పరిశీలించారు. చిన్న కాలువ పనులకు కూడా టెండర్లు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని ఏఈ మహదేవప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్లపై ఆయన పెదవి విరిచారు. డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, శానిటరీ సూపర్ వైజర్ గంగిరెడ్డితో కలసి పనులను పునఃపరిశీలించాలని ఆదేశించారు. అనంతరం కోర్టు రోడ్డులోని నూతనంగా సాగుతున్న ఫుట్‌పాత్ నిర్మాణ పనులను పరిశీలించారు. అదేవిధంగా నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై పడిన గుంతలపై బీటీ ప్యాచ్ వర్కులు చేయించారు. కార్యక్రమంలో డీఈ కిష్టప్ప, ఏఈ మహదేవప్రసాద్ పాల్గొన్నారు.



బీటీ ప్యాచ్ పనులను పరిశీలిస్తున్న కమిషనర్

పారిశుధ్య పనుల పరిశీలన



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డివిజినల్ పంచాయతీ అధికారి బాషా

రాప్తాడు: ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని డివిజనల్ పంచాయతీ అధికారి బాషా తెలిపారు. గురువారం రాప్తాడులో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి ముందు, పరిసర ప్రాంతాల్లో చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మురుగు నీరు వెళ్లే కాలువల్లోకి వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ కవర్లు వేయరాదన్నారు. చెత్తను చెత్త బుట్టల్లో మాత్రమే వేయాలన్నారు. ఇంటి పన్ను, కొళాయి పన్నులు సకాలంలో చెల్లించాలన్నారు. తాగునీరు వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సుమలత, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి పాల్గొన్నారు.

10లోగా రేషన్ సరుకులు అందించాలి

శింగనమల : చౌకధాన్యపు డిపోల్లో లబ్ధిదారులకు ప్రతి నెలా 10లోపు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని అసిస్టెంట్ సివిల్ సప్లైస్ అధికారి ప్రేమ్‌కుమార్ డీలర్లను ఆదేశించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని డిపోల్లో పంపిణీ విధానంపై ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతినెలా 1 నుంచి ఈపోస్ పనిచేస్తుందని, 10లోపు వందశాతం పూర్తి చేయాలన్నారు. డీలర్ల సంఘం అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, నాగేంద్ర మాట్లాడుతూ స్టాక్ పాయింట్‌లో తక్కువ తూకాలు రావడం వల్ల కొందరికి రేషన్ ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగేంద్ర, సీఎస్‌డీటీ ఆదిమూర్తి, అమర్‌నాథ్‌రెడ్డి, నాగేంద్ర పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

శింగనమల : గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, బిల్లులు వెంటనే ఖాతాలోకి జమవుతాయని ఎంపీడీఓ జయరాములు తెలిపారు. మండలంలోని తరిమెల, చక్రరాయపేట, పెరవలి, నారాయణవారిపల్లి, నిడదనవాడ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలపై గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం బిల్లులు సక్రమంగా రావనే అపోహ ఉందని, నిర్మాణాలు పూర్తయితే వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీలత, ఏపీఓ ఓబన్న, ఉపాధి, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడేతత్వం అలవర్చుకోవాలి

శింగనమల : విద్యార్థులు ఇప్పటి నుంచే కష్టపడేతత్వం అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవడం ఖాయమని ఎస్‌ఐ హమీద్ ఖాన్ తెలిపారు. గురువారం సోదనపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు 200 మందికి నోట్‌పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు జింక్ సల్ఫేట్ పంపిణీ

శింగనమల : మండలంలో రైతులకు జింక్ సల్ఫేట్ పంపిణీ చేస్తున్నట్లు ఏఓ సత్యనారాయణ తెలిపారు. బుధవారం నుంచి జింక్ సల్ఫేట్ పంపిణీ చేస్తున్నామన్నారు. పట్టాదారు పుస్తకానికి 20 కేజీలు చొప్పున ఉచితంగా ఇస్తున్నామన్నారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వర్షం కోసం పెద్దమ్మ దేవతకు జలాభిషేకం

నార్పల : మండలంలోని చాములూరు గ్రామంలో గురువారం వర్షం కురవాలని పెద్దమ్మ అమ్మవారికి జలాభిషేకం చేశారు. ఉదయాన్నే అమ్మవారికి 101 బిందెలతో నీళ్లు పోసి, ప్రత్యేక పూజలు చేశారు. కేశేపల్లి, నిలువురాయి గ్రామాల్లో ఉన్న అమ్మవారి ఆలయాల్లో ఆకుపూజ, కుంకుమార్చన తదితర పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా కందూరోత్సవం

నార్పల : మండలంలోని గూగూడు కుళ్లాయిస్వామికి గురువారం కందూరోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారికి చక్కెర చదివింపులు చేసి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం జంతుబలులు ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ పూజారి హుసేనప్ప, భక్తులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటలకు రక్షకతడులు

నార్పల : మండలంలోని నడిమిదొడ్డి, కూరగానిపల్లి గ్రామాల్లో గురువారం ఎండిపోతున్న వేరుశనగ పంటలకు వ్యవసాయాధికారులు రక్షక తడులు అందించారు. వారు మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా వేరుశనగ పంట ఎండిపోతుంటే వెంటనే తమను సంప్రదించాలన్నారు. అలాగే పైపులు, స్ప్రింక్లర్లు కావాలంటే ఆధార్, పాసుపుస్తకం జిరాక్స్ తీసుకుని వ్యవసాయ కార్యాలయానికి రావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓలు వీరాంజి, మస్తాన్, రామకృష్ణ, రాజేష్ పాల్గొన్నారు.

హౌసింగ్ ఏఈతో ఫిర్యాదుదారుల వాగ్వాదం

పుట్లూరు : మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన హౌసింగ్ గ్రామసభ రసాభాసగా మారింది. అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ఇళ్లలేని పేదలు హౌసింగ్ ఏఈ గౌస్‌తో వాగ్వాదానికి దిగారు. మా అర్జీలు ఎందుకు తీసుకోరంటూ సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిలదీశారు. ఇళ్లలేని నిరుపేదలం కావున అర్జీలు ఇస్తున్నా రాజకీయం చేస్తారా అంటూ మండిపడ్డారు. దీనికి ఏఈ సమాధానమిస్తూ టీవీలు, ఫ్రిజ్‌లు ఉన్నవారికి ఇళ్ల మంజూరు కావన్నారు. మాకు వచ్చిన జాబితాను బట్టి ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. దీంతో హౌసింగ్ ఏఈతో అర్జీదారులు వాగ్వాదం చేశారు. ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. దీంతో కొద్దిసేపటికే గ్రామసభ ముగిసింది.

సీపీఎం మహాసభలకు తరలిన నాయకులు

పుట్లూరు : జిల్లాకేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాసభలకు గురువారం మండలం నుంచి నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. మూడురోజుల పాటు నిర్వహించే సభలకు వందమంది దాకా నాయకులు, కార్యకర్తలు పలు వాహనాల్లో వెళ్లారు. పార్టీ మండల కార్యదర్శి రామాంజి, సీఐటీయూ నాయకులు సూరి మాట్లాడుతూ కరువు సమస్యలపై మహాసభలు నిర్వహిస్తున్నారన్నారు.

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోండి



రైతుల వివరాలను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

గార్లదిన్నె: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గోపాల్‌రెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని బూదేడు గ్రామంలో సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో భూముల వివరాలు లేని రైతులు ఈ కార్యక్రమం ద్వారా నమోదు చేయించుకోవచ్చన్నారు. కొందరు రైతులు అర్జీలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ కిరణ్మయి, వీఆర్‌ఓ, సిబ్బంది పాల్గొన్నారు.

యల్లనూరులో : రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మండలంలో గురువారం కాచర్లకుంట గ్రామంలో గ్రామసభ ఏర్పాటుచేసినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. గ్రామసభకు పాతపల్లి, జంగంపల్లి గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారన్నారు. ఇందులో ఒక అర్జీ అడంగళ్ మార్పుకోసం వచ్చిందన్నారు. శుక్రవారం రెవెన్యూ సభ యల్లనూరులో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

శింగనమల : విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడానికి ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని సర్పంచ్ సుబ్బమ్మ, టీడీపీ సీనియర్ నాయకుడు మారుతి నాయుడు అన్నారు. గురువారం పెరవలి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏడుగురు ఉపాధ్యాయులు బదిలీ కావడంతో సర్పంచ్, గ్రామపెద్దలు ఉపాధ్యాయులు వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నార్పలలో : మండలంలోని మూగేత్మపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి బదిలీ అయిన సందర్భంగా గ్రామస్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామపెద్దలు, ఎంఈఓ కృష్ణయ్య మాట్లాడుతూ భాస్కర్‌రెడ్డి ప్రజలతో సన్నిహితంగా ఉంటూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రకాంతమ్మ, గ్రామపెద్దలు చంద్రాయుడు, చిన్న కుళ్లాయప్ప, చిన్నరాజా పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

గార్లదిన్నె: మండలంలో 15 సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధి రితేష్‌బజాజ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గార్లదిన్నె, తిమ్మంపేట, సిరివరం, కనుంపల్లి, గుడ్డాలపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు మీజిల్స్, రుబెల్లా వ్యాధులు సోకుతాయని, వాటి నుంచి రక్షించేందుకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరాజు, ధనుంజయ పాల్గొన్నారు.



చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న రితేష్‌బజాజ్

యల్లనూరులో : మండలంలోని వెన్నపూసపల్లి గ్రామంలో ఎంఆర్ వ్యాక్సిన్లను పిల్లలకు వేసినట్లు డాక్టర్ సురేష్‌కుమార్ తెలిపారు. అంగన్వాడీ సెంటర్‌తో పాటు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో వందమంది పిల్లలకు వ్యాక్సిన్ వేశామన్నారు.

మడుగుపల్లిలో పోలీసుల తనిఖీలు

పుట్లూరు : మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన మడుగుపల్లి గ్రామంలో గురువారం ఎస్‌ఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. ఇరువర్గాలతో ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణం రావాలంటే అందరూ సహకరించాలన్నారు. ప్రతిచిన్న విషయాన్ని రాద్ధాంతం చేసి పెద్దగా చేస్తున్నారన్నారు. చిన్న సమస్యలకు గొడవలకు దిగితే రౌడీషీట్ తెరుస్తామని హెచ్చరించారు. ఇరువర్గాలకు చెందిన ఇళ్లు, గడ్డివాముల్లో సోదాలు నిర్వహించారు. ఎస్ఐతో పాటు హెడ్‌కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

యల్లనూరులో : మండలంలోని వెన్నపూసపల్లి గ్రామంలో గురువారం తెల్లవారుజామున రూరల్ సీఐ సురేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాకాబందీ నిర్వహించారు. రౌడీషీటర్లు, మట్కాబీటర్లు, బెల్టుషాపుల నిర్వాహకుల ఇళ్లను సోదాచేశారు. గ్రామంలోని చావిడి వద్ద గ్రామస్థులతో సమావేశం ఏర్పాటుచేసి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా తమకు ఫోన్ ద్వారా తెలియచేయాలని ప్రజలను కోరారు. సోదాల్లో ఎస్‌ఐ శ్రీనివాసులు, ఏఎస్‌ఐ కృష్ణమూర్తి, హెడ్‌కానిస్టేబుల్ నారాయణరెడ్డి, స్పెషల్‌పార్టీ పోలీసులు పాల్గొన్నారు.



ఇంటిలో సోదాలు చేస్తున్న పోలీసులు

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయండి

బుక్కరాయసముద్రం : జిల్లాలో ప్రస్తుతం కురిసిన వర్షాలకు వేరుశనగ కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త లక్ష్మిరెడ్డి రైతులకు సూచించారు. రెండు రోజులుగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసినట్లు ఆయన తెలిపారు. తేమ ఉన్నప్పుడు ఈ పంటలను సాగు చేయడానికి సమాయత్తం కావాలన్నారు. వేరుశనగ, కంది పంటలను సాగు చేసిన రైతులు ప్రస్తుతం ఎలాంటి ఎరువులు వేయవద్దన్నారు. పొలం గట్లపై పెరుగుతున్న వయ్యారి భామల మొక్కలను తొలగిస్తే మొవ్వకుళ్లును నివారించవచ్చన్నారు. ఆముదం పంట సాగుచేసిన రైతులకు నత్రజని అవసరమన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

గార్లదిన్నె: స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని అనంతపురానికి చెందిన ఓ భక్తుడు స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. వివిధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అభిషేకం, ఆకుపూజ కార్యక్రమాలు చేపట్టారు. కల్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సుబ్రహ్మణ్యం, భక్తులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు వేగవంతం చేయండి

పుట్లూరు : మండలంలో ఉపాధిహామీ పనులను వేగవంతం చేయాలని ఏపీడీ లావణ్యకుమారి సిబ్బందికి సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఉపాధిసిబ్బందితో సమావేశమయ్యారు. గ్రామాల్లో స్వచ్ఛభారత్ కింద మంజూరైన మరుగుదొడ్లను వెంటనే పూర్తిచేయాలన్నారు. ప్రతి గ్రామంలో వందశాతం పూర్తి కావాలన్నారు. వర్మీకంపోస్టులు, నీటికుంటల పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఎంపీడీఓ నెహమ్య, ఏపీఓ గంగరాజు, టెక్నికల్, ఫీల్డుఅసిస్టెంట్లు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

గార్లదిన్నె: వినాయక చవితిని పురస్కరించుకుని వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేవారు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ సూచించారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు చేసేవారు 22వ తేదీలోపు పోలీస్‌స్టేషన్‌లో అనుమతులు పొందాలన్నారు. ఐదుగురు కమిటీలుగా ఏర్పడి వారి పేర్లను స్టేషన్‌లో ఇవ్వాలన్నారు. విగ్రహం నిమజ్జనం రోజు ఎలాంటి జెండాలు, ఊరేగింపులు, కర్రలు, టపాసులు వాడరాదన్నారు.

గ్రామాల్లో పేరుకుపోయిన అపరిశుభ్రత



గ్రామంలో సంచరిస్తున్న పందులు

నార్పల : మండలంలోని గ్రామాల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. మండలంలో 36 గ్రామాలున్నాయి. కేవలం ఐదుగురు పంచాయతీ కార్యదర్శులున్నారు. దీంతో గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ మురుగు నీరు నిలిచి దోమలకు ఆవాసాలుగా మారాయి. నడిమిదొడ్డి, బీ పప్పూరు, దుగ్గం, సిద్దరాచర్ల తదితర గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపైనే ప్రవహిస్తోంది. పందులు కూడా గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. గ్రామస్థులు విషజ్వరాలు బారినపడి మంచాలకే పరిమితమవుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు అపరిశుభ్రతపై పట్టించుకున్న దాఖలాలు లేవు. పేద దిబ్బలు అయితే రెండు ఇళ్లకు ఒకటి చొప్పున ఉన్నాయి. వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అసలే సీజనల్ వ్యాధులు ఒకవైపు విజృంభిస్తుంటే అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చిన్నపాటి వర్షం వచ్చినా చెరువులను తలపిస్తున్నాయి. దోమల నివారణకు ఫాగింగ్ కూడా చేయడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లోని అపరిశుభ్రత తొలగించి, పందులను ఇతర ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరం ప్రారంభం

తాడిపత్రిటౌన్ : స్థానిక రోటరీక్లబ్ కార్యాలయంలో గురువారం మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. క్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్, సభ్యుడు మద్దిలేటయ్య మాట్లాడుతూ శిక్షణ ఐదునెలల పాటు ఉంటుందని, మహిళలు బాగా నేర్చుకొని నైపుణ్యం పెంచుకోవాలన్నారు. తద్వారా స్వయం ఉపాధి పొంది సొంత కాళ్లమీద నిలబడి ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. మంచి నైపుణ్యం కనబరిచిన ముగ్గురికి ఉచితంగా కుట్టుమిషన్‌ను పంపిణీ చేయడంతో పాటు, మిగతావారందరికీ బహుమతులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో బాలసుబ్రమణ్యం, ఇస్మాయిల్, బాబు, రామసుబ్బారెడ్డి, రాము, సంజన్న, బాబు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్



మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

తాడిపత్రిటౌన్ : ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ల మూసివేతకు నిరసనగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో విద్యాసంస్థలను బంద్ చేయించారు. పట్టణంలో నినాదాలు చేస్తూ వారు ర్యాలీ చేశారు. చల్లాసుబ్బరాయుడు సర్కిల్ వద్ద మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలను మూసివేయించారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీఓనెం.14ను రద్దుచేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్ల మూసివేతను ఆపాలన్నారు. మెస్, కాస్మటిక్ చార్జీలు పెంచాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బషీర్, సాయి, మహేంద్ర, సురేష్, ధన పాల్గొన్నారు.

ఈక్రాప్ బుకింగ్ ప్రారంభం



పంటలను నమోదు చేస్తున్న వీఆర్వోలు

తాడిపత్రిరూరల్ : మండలవ్యాప్తంగా రైతులు వేసిన వేరుశనగతో పాటు మిగతా పంటల ఈక్రాప్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. గురువారం జంబులపాడులో వీఆర్వోలు రామేశ్వరరెడ్డి, గంగన్న, శీనప్ప, క్రిష్ణవేణి పంటనమోదు కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమాలకు రైతులు సహకరించాల్సిందిగా వారు కోరారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

పెద్దవడుగూరు : మండలంలోని బుర్నాకుంట ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చితంబరయ్యను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామసర్పంచ్ పెద్దక్క గురువారం ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించారని, అలాంటి ఉపాధ్యాయుడు పాఠశాల నుంచి బదిలీపై వెళ్లడం విచారమన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న గ్రామస్థులు

సస్యరక్షణ చర్యలతోనే గులాబీ పురుగు నివారణ

పెద్దవడుగూరు : పత్తి పంటపొలాల్లో సస్యరక్షణ చర్యలు చేపడితే గులాబీ రంగు పురుగు ఉధృతిని తగ్గించవచ్చని ప్రధాన శాస్త్రవేత్త రామారెడ్డి, కీటక శాస్త్రవేత్త సీతారాంశర్మ రైతులకు సూచించారు. గురువారం దిమ్మగుడి, కొట్టాలపల్లి గ్రామాల్లో రైతులు సాగుచేసిన పత్తిపంటలను పరిశీలించారు. ప్రస్తుతం పత్తిపంట 20 రోజుల నుంచి 70 రోజుల వయస్సులో పుష్పించే దశలో ఉందన్నారు. వీటికి గులాబీ పురుగు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. దీని నివారణకు ఎకరాకు నాలుగు లింగాకర్షక బుట్టలను ఏర్పాటుచేయడం, పొలంలో గుడ్డిపూలను గుర్తించడం, పురుగు ఆశించిన కాయలు కిందపడినవాటిని వేరుచేసి తగులబెట్టడం చేయాలన్నారు. గులాబీ రంగు కాయతొలుచు పురుగు గుడ్లను గమనించడం కష్టమని, ప్రతిమొక్కలపై గులాబిపురుగు గుడ్లు పొదగకుండా ఒక లీటరు నీటిలో 5 మి.లీ. వేపనూనె లేక వేపగింజన కషాయాన్ని పిచికారి చేస్తే కొంతమేరకు నివారించవచ్చన్నారు. పురుగు ఉధృతిగా ఉంటే ఒక లీటరు నీటిలో ఫినాల్ పాస్ 2మి.లీ. లేదా క్లోరోఫైరిపాస్ 2.5మి.లీ. లేదా ప్రొఫినోపాస్ 2మి.లీ.ల చొప్పున పంటపై పిచికారి చేయాలన్నారు. ఏడు నుంచి పదిరోజుల వ్యవధిలో పురుగు ఉధృతి తగ్గేవరకు రెండు లేదా మూడు పర్యాయాలు మొక్కలు తడిచేలా పిచికారి చేస్తే పురుగు ఉధృతి తగ్గుతుందన్నారు. లింగాకర్షక బుట్టలు ఒక్కొక్కటి రూ.10ల చొప్పున మండలంలో ఉన్న రసాయన ఎరువుల దుకాణంలో లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త రామసుబ్బయ్య, డాక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి, ఏడీఏ వెంకటసుబ్బారెడ్డి, ఏఓ రూపస్‌రొనాల్డ్, రైతులు పాల్గొన్నారు.



తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శస్త్రవేత్తలు

విద్యుత్ అక్రమ వాడకంపై విజిలెన్స్ అధికారుల దాడులు

యాడికి : మండలంలోని కమలపాడు, చింతలాయపల్లి, వీరారెడ్డిపల్లి, తిప్పారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో గురువారం విజిలెన్స్ అధికారులు విద్యుత్ అక్రమంగా వినియోగిస్తున్నవారిపై దాడులు చేశారు. విద్యుత్ చోరీకి పాల్పడుతున్నవారికి, హీటర్లు, కరెంటు పొయ్యిలు వాడుతున్న 60మందిపై కేసులు నమోదు చేశారు. వీరికి త్వరలో అపరాధరుసుం విధించనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఉమామహేశ్వరరావు తెలిపారు.

హజ్ యాత్రికుల కోసం నిధుల కేటాయింపు

తాడిపత్రి : హజ్ యాత్రికుల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు కేటాయిస్తోందని మున్సిపల్ వైస్‌చైర్మన్ జిలాన్‌బాషా తెలిపారు. స్థానిక షాదీఖానాలో గురువారం హజ్ యాత్రకు వెళుతున్న గోల్డ్‌స్మిత్ వలి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ముస్లింలపై ఉన్న ప్రేమతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏ ప్రభుత్వం కేటాయించని విధంగా నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు అనేక సౌకర్యాలు కల్పించడంతోపాటు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన టీడీపీ రాష్ట్రకార్యనిర్వాహక మాజీ కార్యదర్శి ఫయాజ్‌బాషా గోల్డ్‌స్మిత్ వలిని శాలువాతో సన్మానించి పూలమాల వేశారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్రనాయకుడు అంబటి రామక్రిష్ణారెడ్డి, వక్ఫ్‌బోర్డు మాజీ అధ్యక్షుడు సలాం, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్‌మోదీన్, రైల్వేస్టేషన్ మాస్టర్ నౌషాద్ హాజరయ్యారు.



వలిని సన్మానిస్తున్న ఫయాజ్‌బాషా

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

తాడిపత్రిరూరల్ : మండలంలోని బొందలదిన్నె గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై స్పెషలాఫీసర్ సుబ్బారావు, ఇన్‌చార్జ్ ఏడీఏ రవీంద్ర రైతులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి, రసాయనిక వ్యవసాయానికి తేడాలను వివరించారు. అనంతరం జామ, వరి, వేరుశనగ పంటలను పరిశీలించి రైతులకు తగిన సూచనలిచ్చారు. వీటితో పాటు రైతులు చేపట్టిన ఘన, ద్రవ, జీవామృతాలను ఉపయోగించిన పొలాలను పరిశీలించారు. జడ్‌బీఎన్ఎఫ్ పథకం కింద 2017-18సంవత్సరానికి మండలంలోని బొందలదిన్నె క్లస్టర్ కింద బొందలదిన్నె, బోడాయిపల్లి, సజ్జలదిన్నె, చిన్నపొలమడ, కొనగుంటపల్లి, దిగువపల్లి గ్రామాలను ఎంపిక చేశారన్నారు. అనంతరం పట్టణంలోని ఎన్‌పీఎం షాపును పరిశీలించారు. క్లస్టర్ హియరింగ్ సెంటర్‌ను ఏర్పాటుచేయమని షాపు యజమానులకు సూచించారు. కార్యక్రమంలో రవీంద్ర, ఎంపీఈఓ పవన్‌కుమార్, సీఆర్పీ నాగేష్, రైతులు పాల్గొన్నారు.



జీవామృతం తయారీ విధానాన్ని వివరిస్తున్న వ్యవసాయాధికారులు

లోకల్ గైడ్

localguide



తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోట-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-40, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-30, మొటిక్కాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : డీజే (సెల్ ఫోన్ :085582227 72), లక్ష్మీనారాయణ : జయ జానకీ నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: దర్శకుడు (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్షి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: గౌతమ్ నందా (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: నక్షత్రం

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.140, స్కిన్‌లెస్ చికెన్ : 160, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 345 హెచ్‌పీ గ్యాస్ : 325

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

చంద్రన్నబీమా కింద ఆర్థికసాయం



బాధితురాలికి నగదును అందజేస్తున్న కౌన్సిలర్

తాడిపత్రి : పట్టణంలోని సీపీఐ కాలనీలో గురువారం చంద్రన్నబీమా పథకం కింద సరళకు 12వ వార్డు కౌన్సిలర్, టీడీపీ నాయకులు చల్లా రఘునాథ్ ఆర్థికసాయం అందచేశారు. కొన్నిరోజుల క్రితం సరళ భర్త శివశంకర్ అనారోగ్యంతో చనిపోయాడు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా పథకం కింద రూ.5వేలు ఆర్థికసాయం అందచేశామని ఆయన తెలిపారు.

టీడీపీ నాయకుడికి పలువురి నివాళి

యాడికి : మండలంలోని రాయలచెరువు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు వెంకటనారప్ప మృతికి పలువురు టీడీపీ నాయకులు గురువారం నివాళులర్పించారు. పదిరోజుల క్రితం వెంకటనారప్ప అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రంగయ్య, మండల కన్వీనర్ అనిల్‌కుమార్, టీడీపీ నాయకులు చవ్వాగోపాల్‌రెడ్డి, వెంకటచౌదరి, కంబగిరిరాముడు, శ్యాం పాల్గొన్నారు.

హౌసింగ్ లబ్ధిదారులు డీడీలు తీయండి

తాడిపత్రిటౌన్ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన హౌసింగ్ ఫర్ ఆల్ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులు డీడీలు, చెక్కులు అందచేయాలని మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణ కోరారు. 300 చదరపు అడుగుల ఇంటికి రూ.500, 350 చదరపు అడుగుల ఇంటికి మొదటి వాయిదా కింద రూ.12,500, 430చదరపు అడుగుల ఇంటికి మొదటి వాయిదా రూ.25వేలు డీడీ లేదా చెక్కు రూపంలో మున్సిపల్ కమిషనర్, తాడిపత్రి పేరు మీద జమ చేయాలన్నారు.

ఆరుబయట మలవిసర్జన అనాగరికం

పెద్దవడుగూరు : ప్రజలు ఆరుబయట మలవిసర్జన చేయడం అనాగరికమని, వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఎంపీడీవో వెంకటాచలపతి, ఏపీఓ రామక్రిష్ణారెడ్డి ప్రజలకు వివరించారు. చిట్టూరు, పెద్దవడుగూరు, విరుపాపురం, వీరన్నపల్లి గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారిని గుర్తించి నిర్మించుకునేలా అవగాహన కల్పించారు. ఇందుకోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. త్వరితగతిన నిర్మించుకుంటే బిల్లులు ఖాతాలో జమయ్యేలా చేస్తామన్నారు.

నూతన ఉపాధ్యాయుల నియామకం

పెద్దవడుగూరు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా 47 మంది ఉపాధ్యాయులు నియామకమైనట్లు ఎం ఈఓ రాముడు తెలిపారు. మొత్తం 142 మంది ఉపాధ్యాయులు ఉండగా 41మంది ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లడంతో గురువారం నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో విధులకు హాజరయ్యారన్నారు.

బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయినులకు సన్మానం



ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న దృశ్యం

యాడికి : మండలంలోని పెద్దపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులుగా పనిచేసి బదిలీపై వెళుతున్న భారతి, లక్ష్మిలకు గ్రామపెద్దలు, తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. వార్డు సభ్యురాలు బదిలీపై వెళుతున్నవారికి శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు రుద్రమనాయుడు, రమణప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, సీఆర్పీ రవి పాల్గొన్నారు.

రమేష్‌రెడ్డిని కలిసిన అనంత వెంకట్రామిరెడ్డి



రమేష్‌రెడ్డితో చర్చిస్తున్న మాజీ ఎంపీ అనంత

తాడిపత్రిటౌన్ : వైసీపీ రాష్ట్ర నాయకుడు రమేష్‌రెడ్డిని గురువారం మాజీ ఎంపీ అనంత వెంకట్రామిరెడ్డి కలిశారు. అనంతపురం నుంచి నంద్యాలకు వెళ్తూ మార్గమధ్యలో స్థానిక నివాసంలో రమేష్‌రెడ్డిని కలిశారు. పలు విషయాలపై వారు చర్చించారు. అనంతరం ఆయన నంద్యాలకు వెళ్లారు. ఆయనతోపాటు గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎల్ఎం మోహన్‌రెడ్డి ఉన్నారు.

గిరిజన విద్యార్థులపై వివక్ష తగదు

అనంతపురం సెంట్రల్: గిరిజన విద్యార్థులపై వివక్ష తగదని గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సంక్షేమశాఖ కార్యాలయం ముందు గిరిజన విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జుననాయక్ మాట్లాడుతూ బీఏఎస్(బెస్ట్ అవెలబుల్ స్కూల్) పథకం కింద జిల్లా కేంద్రంలోని ప్రముఖ ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో గిరిజన విద్యార్థులకు ప్రవేశం లేకుండా చేయడం తగదన్నారు. జాబితాలో ఉన్నప్పటికీ పాఠశాల యాజమాన్యం విద్యార్థులను చేర్చుకోవడానికి సుముఖంగా లేదన్నారు. గిరిజన విద్యార్థులను ప్రోత్సహించేలా ప్రముఖ పాఠశాలల్లో ప్రవేశాలు ఇచ్చేలా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు ఇచ్చే గిరిపుత్రిక పథకం అర్హులైన వారందరికి అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సమాఖ్య నాయకులు భాస్కర్ నాయక్, రమేష్ నాయక్, గంగాధర్, చిరంజీవి, శివయ్య, రాజునాయక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ చిదానందరెడ్డి

చెడు వ్యసనాలకు బానిసలుకాకండి : డీఎస్పీ

యాడికి : చెడు వ్యసనాలకు బానిసలవకండని విద్యార్థులకు డీఎస్పీ చిదానందరెడ్డి, సీఐ నరేంద్రరెడ్డి సూచించారు. గురువారం స్థానిక చౌడేశ్వరి కళ్యాణమండపంలో వాగ్దేవి డీఎడ్, వెంకటేశ్వర డిగ్రీ కళాశాల, జేసీ దివాకర్‌రెడ్డి జూనియర్ కళాశాలల విద్యార్థులకు యవ్వనాన్ని నిర్వీర్యం చేయకండి అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. యువత క్రికెట్ బెట్టింగ్‌లకు, తాగుడుకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. కొంతమంది ప్రేమ మత్తులో పడి చదువును నిర్లక్ష్యం చేసి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇలా యువత పెడదారి పట్టకుండా ఉండేందుకు ఈ అవగాహన సదస్సు నిర్వహించినట్లు వారు తెలిపారు. అనంతరం విద్యార్థులచే చెడు వ్యసనాలకు బానిసలం కామని, తల్లిదండ్రులు, గురువులు చెప్పినట్లు నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ కత్తిశ్రీనివాసులు, సామాజిక వక్త భరత్, జేసీడీఆర్ కళాశాల ప్రిన్సిపల్ హరినాథరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

తాడిపత్రిటౌన్ : స్థానిక రాఘవేంద్రస్వామి మఠంలో నిర్వహిస్తున్న ఆరాధన ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉత్తరారాధన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. స్వామివారికి ఉదయం అష్టోత్తర క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, పాదపూజలు, కనక మహాపూజ, తులసీ అర్చన నిర్వహించారు. అనంతరం రాఘవేంద్ర స్వామివారి రథోత్సవం వైభవంగా సాగింది. భక్తాదులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



ప్రత్యేక అలంకరణలో స్వామివారు, పూజల్లో పాల్గొన్న మహిళలు

రైతుసేవలో రెవెన్యూశాఖ

యాడికి : మండలంలోని నిట్టూరు గ్రామంలో గురువారం రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో నిట్టూరు గ్రామపరిధిలోని భూసమస్యలపై దరఖాస్తులివ్వాలని తహసీల్దార్ రైతులను కోరారు. రైతులు పాసుబుక్కుల్లో తప్పుల సవరణలకు, భూమి సర్వేకు, వెబ్‌ల్యాండ్‌లో మార్పులు, చేర్పుల కోసం 13 మంది వినతిపత్రాలు ఇచ్చారని తహసీల్దార్ తెలిపారు. వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ వాసుదేవరావు, వీఆర్వోలు శాంతకుమారి, పవిత్ర, రమేష్, సుధాకర్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

తాడిపత్రిరూరల్‌లో : మండలంలోని ఇగుడూరు గ్రామంలో గురువారం రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ యల్లమ్మ రైతుల వద్ద నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించారు. అర్జీలను అక్కడే పరిష్కరించామని తహసీల్దార్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ మల్లేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



యాడికిలో మాట్లాడుతున్న తహసీల్దార్, తాడిపత్రిలో అర్జీలు పరిశీలిస్తున్న తహసీల్దార్ యల్లమ్మ

పేకాటరాయుళ్ల అరెస్టు

తాడిపత్రిరూరల్ : మండలంలోని చుక్కలూరు క్రాస్ వద్ద గురువారం పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు సీఐ సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి నిందితులను తీసుకొని వారినుంచి రూ.95,540 స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్టయినవారికి కౌన్సెలింగ్ ఇచ్చి కేసు నమోదు చేశామన్నారు.

చిత్రచేడు గ్రామంలో నాకాబందీ



ఇంట్లో సోదాలు చేస్తున్న పోలీసులు

పెద్దవడుగూరు : మండలంలోని చిత్రచేడు గ్రామంలో గురువారం సీఐ నరేంద్రరెడ్డి, ఎస్ఐ రమణారెడ్డి స్పెషల్‌పార్టీ సిబ్బందితో నాకాబందీ నిర్వహించారు. గ్రామంలో ఉన్న అనుమానితుల ఇళ్లు, గడ్డివాముల్లో సోదాలు చేశారు. ముగ్గురు ఇళ్లలో పిడిబాకులు, వేటకొడవలి లభ్యమవడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. బుధవారం గ్రామంలోని రైతులకు చెందిన గడ్డివాములను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడం, అడపాదడపా సంఘటనలు చోటుచేసుకుంటుండడంతో ముందస్తు చర్యగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సోదాలు చేసినట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

తాడిపత్రిరూరల్‌లో : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎస్ఐ రామక్రిష్ణారెడ్డి స్పెషల్‌పార్టీ సిబ్బందితో కలిసి నాకాబందీ నిర్వహించారు. అనుమానితుల ఇళ్లలో సోదాలు చేశారు. అనంతరం వారిని పిలిచి ఫ్యాక్షన్‌పై అవగాహన కల్పించి హెచ్చరించారు. చిన్న చిన్న గొడవలుంటే పోలీస్‌స్టేషన్ వద్దకు వచ్చి పరిష్కరించుకోవాలన్నారు. అలాకాకుండా ఘర్షణకు దిగితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేటి నుంచి అంతర్జాతీయ యువజనోత్సవాలు

అనంతపురం సప్తగిరిసర్కిల్: స్థానిక రుద్రంపేటలోని పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నుంచి అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సంతోష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శాంతి స్థాపనలో యువత అనే నినాదంతో ఈ నెల 12న అంతర్జాతీయ యువజన దినోత్సవం నిర్వహిస్తామన్నారు. యువతకు 2కే రన్, యూత్ ర్యాలీ, శాంతి నిర్మాణం యువకుల పాత్ర అనే అంశంపై నిష్ణాతుల ఆధర్యంలో చర్చా కార్యక్రమం, అలాగే విద్యార్థుల మధ్య పోస్టిక్ డిజైనింగ్ పోటీలు, శాంతిస్థాపనలో నేటి యువత ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై చర్చ, వక్తృత్వపు పోటీలతో పాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మూట్ కోర్టు నిర్వహణ విద్యార్థులకు ఉపయోగకరం

ఎస్కేయూ: లా విద్యార్థులకు చదువుతో పాటు మూట్ కోర్టు నిర్వహణా కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉంటాయని ఎస్కేయూ రెక్టార్ ఆచార్య లజపతిరాయ్ పేర్కొన్నారు. నగరంలోని విజయనగర్ లా కళాశాల విద్యార్థులకు గురువారం మూట్ కోర్టు నిర్వహణపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్కేయూ రెక్టార్ ఆచార్య లజపతిరాయ్ మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన వివిధ హక్కుల పట్ల పౌరులకు అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల జడ్జిల నియామకంలో వస్తున్న వివిధ మార్పుల వివరాలు వివరించారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి కమలాకర్‌రెడ్డి, కాలేజీ వ్యవస్థాపక కార్యదర్శి రామిరెడ్డి, ప్రిన్సిపాల్ రాజేంద్రచారి, వైస్ ప్రిన్సిపాల్ మహేష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
మీరు ఆంధ్రజ్యోతిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనల ఇవ్వదలచుకుంటే సంప్రదించండి.
గమనిక : ప్రతి ప్రకటనపై GST 5% అదనం
సురేష్ నాయుడు
9985921397

సినిమాగ్రాఫ్
ఉరవకొండ

మల్లేశ్వరి	: జయ జానకి నాయక
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
బాలాజీ	: నేనే రాజు నేనే మంత్రి

బెల్టుషాపులు నిర్వహిస్తే ఆరు నెలలు జైలు

బెళుగుప్ప: గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే లక్ష రూపాయల జరిమానాతో పాటు ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తారని ఎక్సైజ్ ఎస్‌ఐ ఫరూక్ తెలిపారు. మండలంలోని దుద్దేకుంట, గంగవరం, కాలువపల్లి, నరసాపురం, తదితర గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తున్న 11మందిని గురువారం డిప్యూటీ తహసీల్దార్ గోవిందరాజులు, ఆర్‌ఐ జగన్నాథం ఎదుట బైండోవర్ చేశారు. సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, అరుణ, రేష్మిలు పాల్గొన్నారు.

హాస్టల్లో మెరుగైన వసతులు కల్పిస్తాం

కూడేరు బీసీ బాలికల సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ చేసిన అధికారులు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

కూడేరు: స్థానిక బీసీ బాలికల హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తామని అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి మల్లికార్జున తెలిపారు. గురువారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో అధ్వానస్థితిలో సంక్షేమ హాస్టళ్ల అన్న కథనంపై స్పందించిన బీసీ వెల్ఫేర్ అధికారులు హాస్టల్‌ను తనిఖీ చేశారు. వసతి గృహంలో బాలికల హాజరు తగ్గకుండా చూడాలని వార్డెన్ రాధకు సూచించారు. విద్యార్థినులకు వందశాతం సౌకర్యాలు కల్పిస్తామని సీటు అడిగిన వెంటనే మంజూరు చేస్తామన్నారు. అనంతరం మరుగుదొడ్లు, నీటి వసతి, గదులు తదితర వాటిని పరిశీలించారు. తాగడానికి అవసరమైన మినరల్ వాటర్ తెప్పిస్తున్నామని వార్డెన్ రాధ చెప్పారు. ఆగస్టు 15లోపు బాలికలకు దుస్తులు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.

బాలుర హాస్టల్లో...

కూడేరు: స్థానిక ఎస్సీ బాలుర హాస్టల్లో తాగునీరు, పైపులైన్లు తదితర సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపామని హాస్టల్ వార్డెన్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం 'ఆంధ్రజ్యోతి'లో హాస్టల్లో అసౌకర్యాలపై 'అధ్వానస్థితిలో హాస్టళ్లు' అన్న శీర్షిక ప్రచురితమైన వార్తకు ఆయన స్పందించారు. విద్యార్థులకు వసతులు కల్పించి హాజరుశాతాన్ని పెంచుతామని వార్డెన్ తెలిపారు.



ఆంధ్రజ్యోతి పత్రిక చదువుతున్న అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి మల్లికార్జున

సెన్సార్ బోర్డు సభ్యుడికి సన్మానం



శ్రీనివాసులును సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

ఉరవకొండ: సెంట్రల్‌బోర్డు ఆఫ్ ఫిలిం సర్టిఫికెట్ బోర్డు సభ్యుడిగా నియమితులైన సందిరెడ్డి శ్రీనివాసులుని బీజేపీ నాయకులు సన్మానించారు. స్థానిక ఆర్ అండ్‌బీ వసతి గృహంలో సెన్సార్ బోర్డు సభ్యుడ్ని పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఆయనకు బీజేపీ నాయకులు మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటప్ప, లక్ష్మీనారాయణ, గోపాల్, సిద్దప్ప, బీజేవైఎం నాయకులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

వజ్రకరూరు: మండల కేంద్రంలోని ఐదవ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం సీడీపీఓ అరుంధతి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ గర్భవతులు పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. ప్రసవం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం గర్భిణులకు పూలు, పండ్లు, జాకెట్లు, పసుపు, కుంకుమ అందజేసి సీమంతాలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శుభశ్రీ, హెలినారాణి, స్వరూపరాణి, జానకమ్మ, సుశీలమ్మ పాల్గొన్నారు.

వంటసామగ్రి అందజేత



సామగ్రిని అందజేస్తున్న సర్పంచు

వజ్రకరూరు: మండలంలోని వెంకటాంపల్లి పెద్దతండా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సర్పంచు రామక్కబాయి, గ్రామపెద్ద కేశవనాయక్ వంట సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట సామగ్రి కొరత ఉండటంతో పంచాయతీ నిధులు రూ. 10 వేలను వెచ్చించి వంట సామగ్రిని సమకూర్చామన్నారు. బంజార నాయకులు దాసునాయక్, వెంకటేష్‌నాక్, తులసీదాస్ నాయక్, సుబ్రహ్మణ్య నాయక్, అంగన్‌వాడీ కార్యకర్తలు స్వర్ణలత, పార్వతి పాల్గొన్నారు.

పంటను దున్నేశారని ఫిర్యాదు

బెళుగుప్ప : తమ పొలంలో సాగుచేసిన పంటను ట్రాక్టర్‌తో దున్నేశారంటూ బెళుగుప్ప తండాకు చెందిన సాలీబాయి, గంగ్యానాయక్ గురువారం ఎస్‌ఐ నాగస్వామికి ఫిర్యాదు చేశారు. 546/2, 547/2 సర్వే నెంబర్లలో ఎకరా 55సెంట్ల పొలంలో పెసర, ఆముదం సాగుచేయగా, తమ తండాకు చెందిన దేవ్లా నాయక్ దున్నేశాడని ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ తమ సిబ్బందితో కలిసి పంటను పరిశీలించి కేసు నమోదు చేశారు.

విద్యుత్ కోతలపై విన్నపాలు

విడపనకల్లు: స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ఉన్న కాలనీకి, సుంకులమ్మ కాలనీలకు విద్యుత్ సక్రమంగా సరఫరా చేయడం లేదం టూ గురువారం తహసీల్దారు శంకరయ్యకు కాలనీల వాసులు ఫిర్యాదు చేశారు. రోడ్డు విస్తరణ పనుల్లో పాత విద్యుత్ లైన్లను తొలగించి కొత్త విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారన్నారు. వీటిని ఏర్పాటు చేసిన రోజు నుంచి రాత్రి, పగలు గంటల తరబడి విద్యుత్ కోతలు విధిస్తున్నారని తెలిపారు. తహసీల్దారు కార్యాలయం వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు కనెక్షన్లు సరిగా లేకపోవడంతో చిన్న గాలి వీచినా కనెక్షన్లు పని చేయడం లేదన్నా రు. విద్యుత్ కోతలు విధించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ అధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తానని తహసీల్దారు శంకరయ్య వారికి హామీ ఇచ్చారు.

గ్రామాల్లో కొనసాగుతున్న ఎమ్మార్ వ్యాక్సినేషన్



ఎర్రగుడిలో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది



విద్యార్థినికి ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

విడపనకల్లు: మండలంలోని పెంచలపాడు, పొలికి, జనార్దనపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు వైద్య సిబ్బంది గురువారం ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా సీహెచ్ఓ నాగరంగయ్య, సూపర్‌వైజర్ షేక్షావలి మాట్లాడుతూ ఎమ్మార్ వ్యాక్సిన్ పిల్లలకు వేయించడం వల్ల తట్టు, పొంగు వ్యాధులను అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నూర్ మహమ్మద్, పద్మావతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని ఎర్రగుడిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తట్టు, పొంగు వ్యాధుల నివారణకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం ఏఎన్ఎం నారమ్మ 50మంది చిన్నారులకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంతో పాటు అంగన్‌వాడీ కార్యకర్త లీలమ్మ, మహాలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని కమలపాడు, కమలపాడుతండా, గూళ్యపాళ్యం, ఛాయపురం గ్రామాల్లో గురువారం ఆరోగ్య సిబ్బంది ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. ఈ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీఈఓ ఓబు శ్రీరాములు, వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది జ్యోతి, శంకరమ్మ పాల్గొన్నారు.

కూడేరు : మండలంలోని కరుట్లపల్లి, పి. నారాయణపురం, చోళ సముద్రం, ఎంఎం హళ్లి, కడదరకుంట గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్ల లో చిన్నారులకు గురువారం ఎంఆర్ టీకాలు వేశారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు తట్టు, పొంగు రాకుండా, ఎంఆర్ వ్యాక్సిన్ నివారిస్తుందని వైద్యాధికారి తిప్పయ్య తెలిపారు. సీహెచ్ఓ శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు నాగేంద్రప్రసాద్, సరోజమ్మ, శాంతికుమారి,ఏఎన్ఎంలు,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు పే స్కేల్‌ను అమలు చేయాలి

సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

ఉరవకొండ: వీఆర్ఏలకు పే స్కేల్‌ను అమలు చేయాలని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి సుధా కర్ డిమాండ్ చేశారు. ఉరవకొండలో గురువారం విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ తెలంగాణా తరహాలో ఏపీలో కూడా వీఆర్ఏలకు వేతనాలు పెంచి, డీఏ, ఇంక్రిమెంట్లను ఇవ్వాలన్నారు. పదవ పీఆర్సీని అమలు చేయాలన్నారు. వీఆర్ఏల వేతనాల పెంపు కోసం విజయవాడలో చేపడుతున్న రిలే దీక్షల్లో ఈ నెల 26వ తేదీన పాల్గొంటామన్నారు. సమావేశంలో వీఆర్ఏల సంఘం కోశాధికారి అంజనేయులు, స్థానిక వీఆర్ఏ సంఘం నాయకులు పెద్దన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సంఘం మండల కమిటీ ఏర్పాటు

వీఆర్ఏల మండల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఆమిద్యాల పెద్దన్న, ప్రధాన కార్యదర్శిగా ఓబులేశు, కోశాధికారిగా నాగరాజు, రవీంద్రలను ఎ న్నుకున్నారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు

19న పురందేశ్వరి రాక

ఉరవకొండ: బీజేపీ జాతీయ మహిళా మోర్చా ఇన్‌చార్జ్ పురందేశ్వరి ఈ నెల 19వ తేదీన ఉరవకొండలో జరుగనున్న బూత్ కమిటీ సమావేశానికి హాజరు కానున్నారని బీజేపీ మజ్దూర్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రంలోని రోడ్లు భవనాల వసతి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఉరవకొండలో నియోజకవర్గ బూత్ కమిటీల సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 241 బూత్ కమిటీలకుగాను 220 బూత్‌ల కమిటీలను నియమించామన్నారు. దక్షిణ భారత దేశంలో పార్టీ బలోపేతం చేసేలా కేంద్ర నాయకత్వం దృష్టి సారించిందని తెలిపారు.

బొడ్రాయి ప్రతిష్ఠ వాయిదా

బెళుగుప్ప: మండలంలోని తగ్గుపర్తిలో గురువారం నుంచి శనివారం వరకు నిర్వహించాల్సిన బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు గ్రామస్థులు తెలిపారు. దక్షిణాయణంలో నిర్వహిస్తే గ్రామానికి శుభం చేకూరదని, ఉత్తరాయణంలో చేపట్టాలని వేదపండితులు సూచించడంతో వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరిలో కార్యక్రమాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

ఉరవకొండ: వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్‌ఐ నాగేశ్‌బాబు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ప్రధాన కూడళ్లలో విగ్రహాలను ఏర్పాటు చేసుకునే వారు ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా మండపాలు నిర్మించుకోవాలని సూచించారు.

ఎన్‌సీసీ క్యాంపులో శిక్షణ



మాట్లాడుతున్న కల్నల్ రోహిత్

కూడేరు: మండలంలోని ఎన్‌సీసీ నగర్‌లో విద్యార్థులకు ఎన్‌సీసీ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. సిక్కాంధ్రా బాలుర బెటాలియన్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ వరకూ క్యాంపులు నిర్వహిస్తామని కమాండెంట్ కల్నల్ రోహిత్ తెలిపారు. కర్నూలు జిల్లాకు చెందిన 650 మంది ఎన్‌సీసీ విద్యార్థులు క్యాంపులో శిక్షణ పొందుతున్నట్లు ఆయన తెలిపారు. క్యాంపులో ప్రధానంగా ఫైరింగ్, డ్రిల్, శత్రువులను ఎలా ఎదుర్కోవాలనే అంశంపైన, మ్యాప్ రీడింగ్ తదితర వాటి గురించి శిక్షణ ఇస్తామని ఎన్‌సీసీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీవీ రమణానాయుడు, తదితరులు పాల్గొన్నారు.